

# శ్రీమతి పసుమర్తి పద్మజకుమారి రామానుజదాసి

ఆన్లైన్లో ప్రతినిత్యం 500 మందికి నాలాయిర దివ్యప్రబంధ సంత మరియు వ్యాఖ్యాన సహితంగా కాలక్షేపం అనుగ్రహిస్తున్నారు. ఔత్సాహికుల కొరకు వారి ఆన్లైన్ తరగతుల సమాచారం:

**FCC LINK:** https://join.freeconferencecall.com/ppk05052

(ప్రతిరోజు మద్యాహ్నం 3:30 గంటల నుండి 4:30 గంటల వరకు)

**TELEGRAM LINK:** https://t.me/joinchat/LyoBXhelW-PjquDKSmVXfw

**YOUTUBE LINK:** https://www.youtube.com/channel/UCjt5wxMPOBZCmJ2Ww8bh6ng



శ్రీశ్రీశ్రీ త్రిదండి
శ్రీమన్నారాయణ రామానుజ
చిన్నజీయర్ స్వామివారి
మఙ్గళాశాసనాలతో...

**శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి వారి మఙ్గళాశాసనములు**

జై శ్రీమన్నారాయణ

శ్రీమతే రామానుజాయ నమః



భక్తామృతమ్ విశ్వజనానుమోదనం |
సర్వార్థదం శ్రీశఠగోప వాఙ్మయం |
సహస్రశాఖోపనిషత్సమాగమం |
నమామ్యహం ద్రావిడ వేదసాగరం ||

ప్రియ భగవద్బంధువులారా!

సామవేద గానరూపమై అవతరించినటువంటిది, నాలాయిర దివ్యప్రబంధాలలో ప్రధానమైనది అయిన తిరువాయ్మొళ్ళి దివ్యప్రబంధాన్ని వ్యాఖ్యాన సహితంగా శ్రీమతి పసుమర్తి పద్మజ కుమారి గారు ఆన్లైన్ ద్వారా యతిరాజనాథవల్లి గోష్ఠిలోని వేలమంది ప్రపన్నులైన వారికి రోజూ రెండు, మూడు పాశురాలను వాటి వ్యాఖ్యాన విశేషాలను స్మరణ చేస్తూ, చాలా వివరంగా అనుగ్రహిస్తున్నారు. ఈ క్రమంలో తొమ్మిదవ శతకం కూడా పూర్తికావటం ఆనందదాయకం.

ఈ 9వ శతకంలో ఆళ్వార్లు మనకి అద్భుతమైన భగవత్సంబంధాన్ని కలిగించారు. ఈ శతకంలో, మొదటి దశకం "కొణ్ణపెణ్డీర్" లో మంచి ఉపదేశాన్ని

చేసారు. భార్యాపిల్లలు, బంధువులు ఎవరూ మన వెంటవచ్చేవారు కారు. వీరు ఔపాధికమైన బాంధవ్యం కలిగినటువంటివారు. సర్వేశ్వరుడు నిరుపాధికమైన సకలవిధబంధువు. కనుక, ఆయన్నే ఆశ్రయించండి అని మంచి సందేశాన్ని ఆళ్వార్లు అందించారు.

పరమాత్మతో ఉండేటటువంటి బంధుత్వాన్ని తెలుసుకుని ఆ స్వామిని సేవించాలి అని, ఆ స్వామియే "తిరుప్పుళిఙ్గుడి" అనే దివ్యదేశంలో వచ్చి వేంచేసి పవళించి ఉన్నాడు అని, ఆ స్వామితో మాట్లాడాలని ఆళ్వార్ల హృదయం ఆ తిరుప్పుళింగుడి క్షేత్రానికి వెళ్ళింది. "పణ్డైనాళాలే" అనే ఈ దశకంలో "స్వామీ నాతో మాట్లాడవయ్యా, నన్ను అనుగ్రహించయ్యా!" అంటూ తిరుప్పుళిఙ్గుడిలో వేంచేసి ఉన్న స్వామిని పలు విధాలుగా ప్రార్ధన చేసారు. భగవంతుడు అర్చావతారంలో ఉన్నా, తాను మనతో కలిసి ఉండడానికే వచ్చినవాడు అని గుర్తించినవారు ఆళ్వార్లు. మనకిష్టమైన వారితో ఎలా ప్రవర్తిస్తామో, అలాగే ఆళ్వార్లు దివ్యదేశాలలో ఉండేటటువంటి పెరుమాళ్ళతో ప్రవర్తించారు.

నమ్మాళ్వార్లు అలా ప్రార్ధిస్తే, దానికి భగవంతుడు సమాధానం చెప్పాడు, "మీరెందుకండీ ఇంతలా ప్రార్ధిస్తారు? నేనే మీ బాంధవ్యాన్ని కోరుకుంటున్నాను!" అంటూ స్వామి తన యొక్క సౌశీల్యగుణాన్ని "ఒరాయిరమ్" అనే దశకంలో చూపించారు. స్వామే తమ బాంధవ్యాన్ని కోరుకుంటున్నారు అనగానే ఆళ్వార్లకి పరమానందం కలిగి, స్వామి యొక్క సౌశీల్యగుణాన్ని ఈ దశకంలో ప్రార్ధన చేసారు.

ఈ విధంగా శ్రియఃపతి తన గుణాలను చూపించగా, మళ్ళీ నాలుగవ దశకమైన "మైయార్" లో ఆ పరమాత్మ యొక్క కల్యాణగుణాలను అనుభవించారు ఆళ్వార్లు.

ఐతే, ఇది అర్చావతారంగా ఉండే పెరుమాళ్ళతో సాగే ఆనందాహ్వాయమైన అనుభవం. కానీ, ప్రత్యక్షంగా భగవంతుడ్ని సేవించలేక పోతున్నానని ఆళ్వార్లకు బాధ కలిగింది. సర్వేశ్వరునికి స్మారకమైన కొన్ని గుర్తులను చూసి, వాటిని జ్ఞాపకం తెచ్చుకుంటూ స్వామి గుణాలను అనుసంధిస్తూ, ఆర్తులై "ఇన్నుయిర్" అనే దశకంలో ఆర్తితో పరమాత్మను సేవించారు.

ఈ విధంగా భగవంతుడు ప్రత్యక్షంగా కనపడలేదని బాధపడుతూ ఉండగా, సర్వేశ్వరుడు పూర్వం తమతో సంశ్లేషించినటువంటి స్థితిని తలచుకుని, విశ్లేష దుఃఖాన్ని వదలి, ఆనందించిన వారై "ఉరుకుమాల్" అనే దశకంలో

తమ దుఃఖాన్ని మరచిపోయి, పరమాత్మతో తమ సంశ్లేషసుఖాన్ని తలచుకుని ఆనందంగా పదిపాశురాలూ పాడారు.

వెనువెంటనే సర్వేశ్వరుని గుణానుభవం కన్నా, వారి సౌందర్యాన్ని ప్రత్యక్షంగా సేవించాలని ఆళ్వార్లకి ఆశ కలిగింది. కానీ అది సాధ్యం కాదు కనుక "ఎఙ్ఞానల్" అనే దశకంలో తమకెదురుగా ఉన్న పక్షులను దూతలుగా పంపి తమ మనసులోని భావనలను చెప్పి దూతప్రేక్షణ చేసారు.

కానీ, ఆ వెళ్ళినటువంటి పక్షులు ఆళ్వార్ల భావనను స్వామికి తెలియపరచి, ఆ స్వామి ఇచ్చిన బదులు సందేశాన్ని తిరిగి అవి తమ వద్దకు తెచ్చేవరకు ఆగని అభినివేశంతో.. "అఱుక్కుమ్" అనే దశకంలో "తిరునావాయ్" అనే దివ్యదేశంలో ఉన్న శ్రియఃపతికి తాము కైంకర్యం చేయాలని ఆశపడుతూ తమ భావాన్ని వ్యక్తం చేసారు.

సర్వేశ్వరుని పొందాలనే ఆశతో ఉన్న నమ్మాళ్వార్లు తదుపరి దశకమైన "మల్లిగై" లో  భగవత్ప్రాప్తికి సూచకమైన చిహ్నాలను చూసి, ఆనాడు గోకులమందు గోవులను మేపి సాయంకాలమైనా శ్రీకృష్ణుడు ఇంకా తిరిగి రాలేదే అని గోపికలు పడిన బాధను మరియు ఆ స్వామితో సంశ్లేషించినప్పటి తమ స్థితిని తలచుకుని, స్వామి రాలేదని బాధపడుతూ అత్యంత విరహవేదనను అనుభవించారు.

ఇక ఆఖరి దశకమైన "మాలైనణ్ణి" చాలా ప్రధానమైనది. ఆళ్వార్లు భగవద్విశ్లేషాన్ని సహించలేక బాధపడుతూ ఉండగా, సర్వేశ్వరుడు వచ్చి "మీకు శీఘ్రముగా ఈ శరీర అవసానము తరువాత మోక్షాన్ని ప్రసాదిస్తాను, మీరు ఆనందంగా ఉండండి" అని చెప్పేసరికి ఆళ్వార్లు ఒకింత తృప్తులై, స్థిమితపడి, సంసారులకు ఉపదేశం చేసారు. "మీరు తిరుకణ్ణపురంలో వేంచేసి వున్న శ్రియఃపతి విషయమై భక్తి చేసి ఉజ్జీవించండి, అందుకు శక్తి లేకపోతే ప్రపత్తి చేయండి, దానికీ శక్తి లేకపోతే ఈ పది పాశురాలు అనుసంధానం చేయండి" అని ఉపదేశం చేసారు.

ఇలాంటి అద్భుతమైన పది దశకాలతో కూడిన ఈ తొమ్మిదవ శతకం మీరంతా శ్రీమతి పద్మజ కుమారి గారి ద్వారా విన్నారు. దేశ, విదేశాలలో చక్కటి ఈ కాలక్షేపం సాగుతున్నది.

మహానుభావులైన మన ఆచార్యులు శ్రీ చిన్న జీయరు స్వామివారు కూడా శ్రీమతి పద్మజ కుమారి గారు చేసే ఈ ప్రచారానికి ఎంతో సంతోషించి, స్వయంగా వారే మాకు మంగళాశాసనం చేసారు. "మీ శిష్యుల ద్వారా మంచి సంప్రదాయ ప్రచారం సాగుతుంది" అంటూ సంతోషించారు. ఆచార్యులు సంతోషించడం కంటే వేరే ప్రయోజనం మన జీవితానికి

మరొకటి లేదు. మనం ఏ పని చేసినా, అది ఆచార్యులకు ఆనందం కలిగించేది అయి వుండాలి. ఇదే ఈ జీవితానికి లక్ష్యం. ఆచార్యులు ఆనందపడితేనే, ఆ భగవంతునికి కూడా ఆనందం కలిగించేటట్లు ప్రవర్తించే యోగ్యత మనకు ఏర్పడుతుంది.

అకుంఠితమైన దీక్ష తోటి ప్రతి రోజూ మధ్యాహ్నం ఒక గంటన్నర, రెండు గంటల సేపు చక్కగా పాశుర అనుసంధానము, దానిలోని ప్రతి యొక్క పదానికి అర్థమును, దానిలో ఉండే విశేషార్థములను పద్మజ కుమారిగారు మీకు చెప్పుతున్నారు. అంతే కాక, ప్రతి వంద పాశురాలు పూర్తి కాగానే పరీక్ష నిర్వహించడం, మళ్ళీ అవి ఎప్పటికీ ఉండేటట్లుగా వాటిని ప్రశ్నోత్తర రూపంగా పుస్తకరూపంలో తయారు చే◌ేయడం.... ఇలా ఒక క్రమబద్ధంగా జరుపుతూ తొమ్మిదవ శతకానికి మీరు చేరుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఇక పదవ శతకంలో ఫలప్రదం కాబోతుంది.

స్వామి నమ్మాళ్వార్ల అనుగ్రహం తోటి ఆఖరి దశకం కూడా త్వరగా పూర్తయి, మీరు శ్రవణం చేసిన ఈ అద్భుతమైన భగవద్విషయంలోని సంగతులన్నీ మీకందరికీ ఎప్పటికీ జ్ఞాపకముండేలా ఆళ్వార్లు మిమ్మల్ని అనుగ్రహించాలని, ఆచార్య కటాక్షం మీ అందరిపైనా ప్రసరించుగాక! అని యతిరాజనాథవల్లి గోష్ఠి వారందరికీ అనేకానేక మంగళాశాసనాలు చేస్తున్నాం. ఇకపైన ఇలాగే ఈ సంప్రదాయ పరమైన గుణానుభవం కొనసాగుతూ ఉండుగాక!

మంగళం మహత్!!

జై శ్రీమన్నారాయణ

శ్రీమతేరామానుజాయమః



# ముందుమాట

అస్మద్గురుభ్యోనమః

శ్రీమతే రామానుజాయ నమః

యతిరాజనాథవల్లి గోష్ఠి వారందరికీ ఒక ఆనందదాయకమైన శుభవార్త, ఏమిటంటే... మన భగవద్విషయ సమాపనోత్సవం వచ్చే సంవత్సరం అనగా ది.28-03-2024 న జరుపడానికి పెద్దలు నిర్ణయించారు.

ఆళ్వారాచార్యుల మఙ్గళాశాసనములతో, పెరుమాళ్ళు, తాయార్ల యొక్క కృప కారణంగా, అస్మదాచార్యులైనటువంటి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి దివ్య మఙ్గళాశాసనాలతో, అలాగే అడియేన్ కి గ్రంథాలు అనుగ్రహించినటువంటి ఉపకారక ఆచార్యులైన శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామివారి దివ్య ఆజ్ఞతో, మరీ ముఖ్యంగా మీ అందరి సహకారంతో, మనమందరం గత 3 సంవత్సరాల కాలంగా  చక్కగా భగవద్విషయ కాలక్షేపంలో అన్వయించుకుంటూ రావడం జరుగుతున్నది.

ప్రతి పత్తు పూర్తి చేసుకున్న తర్వాత ఆ పత్తులో మనం సేవించుకున్నటువంటి ముఖ్యమైన విశేషాలను "ప్రశ్నలు - జవాబులు"గా కూర్చి, పాశురములను, తాత్పర్యములను ఒక పుస్తక రూపంలో మీకందించడం జరుగుతూ ఉంది. అదే విధంగా పెద్దల మఙ్గళాశాసనాలతో ఈ తొమ్మిదవ పత్తు కూడా మనం పూర్తి చేసుకున్నాము. దీనిలో కూడా పరీక్ష పెట్టుకుందాము. అలాగే 10వ పత్తు ప్రారంభం చేసి, ఫలప్రాప్తి దిశగా అడుగులు వేస్తున్నాము.

గతంలో ఏ విధంగా అయితే "భగవద్విషయ లఘు సమాపనోత్సవము"ను 450 మంది భాగవతులతో  కూడి మనమంతా విజయవాడ లోని పెనుమాక వైష్ణవ మహా దివ్యక్షేత్రంలో అద్భుతంగా చేసుకోగలిగామో, అంతకంటే కూడా గొప్పగా ప్రపన్న జన కూటస్థులైన స్వామి నమ్మాళ్వార్ల కృపతో మనం భగవద్విషయ కాలక్షేపంలో మిగిలిన ఈ ఆఖరి 100 పాశురాలు కూడా ముగించుకుని "పెద్ద శాత్తుముఱై"ని చక్కగా పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకునే పర్వదినం వచ్చేసింది.

నాలాయిర దివ్యప్రబంధాలను సంతపాఠంతో పాటు వ్యాఖ్యాన సహితంగా అర్థానుసంధానం చేయాలనే

సత్సంకల్పంతో ది.26-03-2020న కేవలం 20మందితో ప్రారంభమైన మన యతిరాజనాథవల్లి గోష్ఠి నేడు 20,000 మంది భాగవతులతో పెరియగోష్ఠిగా మారింది.అలాగే ది.23-02-2021న భగవద్విషయ కాలక్షేపం ప్రారంభం చేసుకుని సుమారు మూడు సంవత్సరాల అత్యల్ప కాలంలోనే సంపూర్ణం చేసుకోబోతున్నాము. ఫ్రీ కాన్ఫరెన్స్ కాల్ నేపథ్యంలో  సుమారు 400 మంది భాగవతులు సంతపాఠంలో అన్వయిస్తున్నారు, పత్తు పరీక్షలలో 600 మంది భాగవతులు అన్వయిస్తుండగా, యూట్యూబు నేపథ్యంలో సుమారు 2000 మంది భాగవతులు అన్వయిస్తున్నారు. ఎప్పుడో స్వామి నమ్పిళ్ళై గారి కాలంలో తప్ప మరల ఇంత పెద్ద సంఖ్యలో ఇన్ని వేలమందితో భగవద్విషయ కాలక్షేపం జరిగిన దాఖలాలు లేవని పెద్దలు చెప్తున్నారు.

"అన్ఱునాన్ పిఱన్దిలేన్, పిఱన్దపిన్ మఱన్దిలేన్" అన్నవిధంగా ఈ స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాన్ని మనమందరం ఒక తపస్సుగా తదేక దీక్షతో కొనసాగిస్తూ ఆఖరి మజిలీ అయిన సమాపనోత్సవ దిశగా అడుగులు వేస్తున్నాము. ఏ విధంగా అయితే తిరువిరుత్తం నుండి మొదలుకుని తిరువాయ్మొళి వరకు ఉన్న ఆళ్వార్ల ఎదురుచూపు, నిరీక్షణ "మునియే" అనే ఆఖరి దశకంతో ముగిసిందో... అలాగే మన అందరి కల అయిన భగవద్విషయ సమాపనోత్సవ కార్యక్రమంలో అన్వయించాలి అనే కోరిక కూడా సాకారమవ్వబోతుంది.

మరి ఇంత ప్రతిష్ఠాత్మకమైన ఈ భగవద్విషయ సమాపనోత్సవాన్ని పెద్దల, ఆచార్యుల సమక్షంలో మనం మరువలేని మరుపురాని పర్వదినంగా మలచుకోవాలంటే దానికి మీ అందరి సహకారం, కైంకర్యం ప్రత్యక్షంగాను (కార్యకర్తలుగా), పరోక్షంగాను (ద్రవ్యరూపంలోను) అత్యంత ఆవశ్యకం. కావున మీరందరూ "నేను సైతం..." అన్నవిధంగా మీ సహాయ సహకారాలను అందించి "కూడి ఇరున్దు కుళిర్న్దు" అని గోదమ్మ అనుగ్రహించిన విధంగా మన అందరి పండుగ అయిన ఈ శాత్తుముఱైని కలకాలం నిలచిపోయేలా కలిసి చేసుకుందాము. కావున ఈ బృహత్కార్యక్రమంలో అన్వయించడానికి మీకందరికీ ఇదే హృదయపూర్వక ఆహ్వానము. అందరూ తప్పకుండా వచ్చి ఈ సమాపనోత్సవంలో అన్వయించి, ఆచార్యుల అమూల్యమైన మఙ్గళాశాసనాలను పొందగలరు.

అడియేన్ కి భగవద్విషయ కాలక్షేపాన్ని అనుగ్రహించినటువంటి అస్మదాచార్యులు శ్రీ అష్టాక్షరీ జీయర్ స్వామి వారు ఎంత బిజీ షెడ్యూల్ లో ఉన్నప్పటికినీ, దాసురాలి ప్రార్థనను మన్నించి ఎప్పటికప్పుడు మన గోష్ఠికి వారి దివ్యమైన మఙ్గళాశాసనాలు అనుగ్రహిస్తున్నారు. అదీ కూడా ఈసారి మరీ విశేషించి ఈ పత్తులో ఉన్నటువంటి, ముఖ్యమైన విశేషాల

సమాహారంగా వారి యొక్క అమూల్యమైన మఙ్గళాశాసనాలు మనకు అనుగ్రహించడం, మన గోష్ఠి చేసుకున్న అదృష్టంగా భావిస్తూ వారి యొక్క దివ్య శ్రీచరణారవిందములకు "యతిరాజనాథవల్లి గోష్ఠి" వారందరి తరఫున ధన్యవాద నమస్సుమాంజలులు మనస్పూర్తిగా, సవినయంగా సమర్పించుకుంటూ... ఇదే విధంగా మీ అందరి సహకారము, కుటుంబ సభ్యుల సహకారము, సదా ఉండాలని, పెరుమాళ్ళు తాయార్లు ఆళ్వారాచార్యుల మఙ్గళాశాసనాలు ఎప్పుడూ ఇలాగే ఉంటూ, మనం ఇలాగే భగవద్విషయం పూర్తి చేసుకోవడమే కాక, మరిన్ని సంప్రదాయ విశేషాలు, మన పూర్వాచార్యులు అనుగ్రహించినటువంటి వాఙ్మయాన్ని, పెద్దల శ్రీ సూక్తులను అడియేన్ ఎప్పటిలాగానే ఆచార్య శ్రీహస్త పరికరంగా గుణానుభవరూపేణా పంచుకునేవిధంగా మన "యతిరాజనాథవల్లి గోష్ఠి"ని ఆ యతిరాజుల వారు తమ పరిపూర్ణ అనుగ్రహాన్ని చూపిస్తూ నడిపించాలని మనసారా ప్రార్ధన చేస్తూ....

అడియేన్ కి తోడ్పాటునిచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాద నమస్సుమాంజలులు హృదయ పూర్వకంగా విజ్ఞాపన చేసుకుంటూ...

ఈ "భగవద్విషయము - 9 వ పత్తు" కోశములో ఏమైనా దోషములు ఉన్న యెడల పెద్దలు మన్నించాలని ప్రార్థిస్తూ, ఈ అతృప్తామృత పాశురములను అర్ధసహితంగా గ్రహించి, నిండుమనసుతో, భక్తితో, ఆర్ద్రతతో పెరుమాళ్ళ దివ్య శ్రీచరణ సన్నిధిలో నిత్యము విజ్ఞాపన చేయాలని సవినయంగా ప్రార్థిస్తూ.....

సర్వాపరాధాన్ క్షమామ్ ప్రార్ధయామి

అడియేన్ రామానుజదాసి.

(పసుమర్తి పద్మజ కుమారి)

సర్వం శ్రీ కృష్ణ దివ్య శ్రీ చరణారవిందార్పణమస్తు!



*1. కొండ పెండీర్ మక్కళ్ ఉర్ట్రార్ । శుర్ట్ర త్తవర్ పిరరుం ।
కండదోడు పట్టదల్లాల్ । కాదల్ మర్ట్రు యాదు మిల్లై ॥
ఎణ్ దిశైయుం కీజు* మేలుం । ముర్ట్రవుం ఉండపిరాన్ ।
తొండరోమాయ్ ఉయ్యలల్లాల్ । ఇల్లై కండీర్ తుణైయే ॥ (2) 3781

2. తుణైయుం శార్వు మాగువార్ పోల్ । శుర్ట్ర త్తవర్ పిరరుం ।
అణై అవంద ఆక్క ముండేల్ । అట్టై గళ్ పోల్ శువైప్పర్ ॥
కణై ఒన్రాలే ఏజ్* మరముం ఎయిద । ఎం కార్ముగిలై ।
పుణై ఎన్రు ఉయ్య ప్పోగి లల్లాల్ । ఇల్లై కండీర్ పొరుళే ॥

3. పొరుళ్ కై ఉండాయ్ చెల్ల క్కాణిల్ । పోర్ట్రి ఎన్రేర్ట్రు ఎజ*వర్ ।
ఇరుళ్ కొళ్ తున్బత్తిన్ మై కాణిల్ । ఎన్నే ఎన్బారు మిల్లై ॥
మరుళ్ కొళ్ శెయిగై అశురర్ మంగ । వడ మదురై పిరందార్కు ॥
అరుళ్ కొళ్ ఆళాయ్ ఉయ్య ల్లాల్ । ఇల్లై కండీర్ అరణే ॥

4. అరణ మావర్ అర్ట్ర కాలైక్కు । ఎన్రెన్రు అమైక్క ప్పట్టార్ ।
ఇరణం కొండ తేప్ప రావర్ । ఇని ఇట్టాలుం అహ్ దే ॥
వరుణి త్తెన్నే । వడ మదురై పిరందవన్ వణ్ పుగజే* ।
శరణెన్రు ఉయ్య ప్పోగ లల్లాల్ । ఇల్లై కండీర్ శదిరే ॥

5. శదిర మెన్రు తమ్మై తామే । శమ్మదిత్తు ఇన్ మొజి*యార్ ।
మదుర పోగం తుర్ట్రవరే । వైగి మర్ట్రొన్రు వర్ ॥
అదిర్ కొళ్ శెయ్ గై అశురర్ మంగ । వడ మదురై పిరందార్కు ।
ఎదిర్ కొళ్ ఆళాయ్ ఉయ్య ల్లాల్ । ఇల్లై కండీర్ ఇన్బమే ॥

6. ఇల్లై కండీర్ ఇన్బం అందో । ఉళ్ళదు నినైయాదే ।
తొల్లై యార్ గళ్ ఎత్త నైవర్ । తోన్రి కజిం*దు ఒజిం*దార్ ॥
మల్లై మూతూర్ । వడ మదురై పిరంద వన్ వణ్ పుగజే* ।
శొల్లి ఉయ్య పోద లల్లాల్ । మర్ట్రొన్రు ఇల్లై శురుక్కే ॥

7. మర్ట్రు ఒన్రొన్రు ఇల్లై శురుంగ శొన్నోం । మానిలత్తు ఎవ్వుయిర్కుం ।
శిర్ట్ర వేండా శిందిప్పే అమైయుం । కండీర్ కళందో ॥
కుర్ట్ర మన్రు ఎంగళ్ పెర్ట్ర త్తాయన్ । వడ మదురై పిరందాన్ ।
కుర్ట్రమిల్ శీర్ కర్ట్రు వైగల్ । వాజ్* దల్ కండీర్ గుణమే ॥

8. వాజ్* దల్ కండీర్ కుణమిదు అందో । మాయవన్ అడి పరవి ।
పొజు*దుపోగ ఉళ్ళ కిర్కుం । పున్మై ఇలాద వర్కు ॥
వాజ్* తుణైయా । వడమదురై పిరందవన్ వణ్ పుగజే* ।
వీజ్* తుణైయా పోమి దనిల్ । యాదుమిల్లై మిక్కదే ॥

9. యాదుమిల్లై మిక్కదనిల్ । ఎన్రెన్రు అదు కరుది ।
కాదు శెయ్ వాన్ కూదై శెయిదు । కడైమురై వాజ్* కైయుం పోం ॥
మాదుగిలిన్ కొడిక్కొళ్ మాడ । వడ మదురై పిరంద ।
తాదు శేర్ తోళ్ కణ్ణ నల్లాల్ । ఇల్లై కండీర్ శరణే ॥

10. కణ్ణ నల్లాల్ ఇల్లై కండీర్ । శరణదు నిర్క వందు ।
మణ్ణిన్ పారం నీక్కు దర్కే । వడ మదురై పిరందాన్ ॥
తిణ్ణ మానుం ఉడైమై ఉండేల్ । అవనడి శేర్తు ఉయ్ మినో ।
ఎణ్ణ వేండా నుమ్మ తాదుం । అవనన్రి మర్ట్రిల్లైయే ॥

*11. ఆదుమిల్లై మర్తు9 అవనిల్ । ఎన్రదువే తుణిందు ।
తాదుశేర్ తోళ్ కణ్ణనై । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
తీదిలాద ఒణ్ తమిజ్* గళ్ । ఇవై ఆయిరత్తుళ్ ఇప్పత్తుం ।
ఓదవల్ల పిరాక్కళ్ । నమ్మై ఆళుడై యార్ గళ్ పండే ॥ (2) 3791

# తి.మొ.(9-1) కొణ్డపెణ్డీర్ పాశురాలు

# తి.మొ.(9-1) అవతారిక, తి.మొ.(9-1-1), తి.మొ.(9-1-2)

## ప్రశ్నలు & జవాబులు

**1.** మనలను రక్షించేవారెవరు? తల్లిదండ్రులా? భార్యాబిడ్డలా? తోడ బుట్టినవారా?
**జ.** తల్లిదండ్రులు కాని, భార్యాబిడ్డలు కాని లేక తోడ బుట్టినవారు కాని మనలను రక్షించలేరు. మనలను రక్షించేది కేవలము మనకు నిరుపాధిక సర్వవిధ బంధువైన ఆ శ్రీమన్నారాయణుడు మాత్రమే.

**2.** పరాత్పరుడు మనలను రక్షించాలంటే మనం ఏం చెయ్యాలి?
**జ.** ఆ పరాత్పరుడు మనలను రక్షించాలంటే మనము త్రికరణశుద్ధిగా వానిని ఆశ్రయించాలి.

**3.** సర్వేశ్వరుని రక్షణ పొందాలంటే ఏం చెయ్యకూడదు?
**జ.** సర్వేశ్వరుని రక్షణ పొందాలంటే ఆయన మనలను రక్షించుటకు ఉద్యుక్తుడైన సమయములో, ఆయన ప్రయత్నమునకు అడ్డుపడకూడదు.



# తి.మొ.(9-1) అవతారిక, తి.మొ.(9-1-1), తి.మొ.(9-1-2)

## ప్రశ్నలు & జవాబులు

**4.** "ఎమ్ కార్ముగిల్" అంటూ శ్రీరామచంద్రుని ఎందుకు సంభోదిస్తున్నారు ఆళ్వార్లు?

**జ.** మేఘము ఎప్పుడూ ఒకరికి మేలు చేస్తున్నానే భావనతో కురవదు. కురవడమే ప్రయోజనముగా కురుస్తుంది. అలాగే శ్రీరామచంద్రుడు ఒకరికి మేలు చేస్తున్నాననే భావన లేకుండా, రక్షించడమే ప్రయోజనముగా ఆశ్రితులను రక్షిస్తాడనే విషయాన్ని నొక్కి వక్కాణించడానికే ఆళ్వార్లు "ఎమ్ కార్ముగిల్ = మన నీలమేఘ శ్యాముడు" అని శ్రీరామచంద్రుని సంభోదిస్తున్నారు.

**5.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

**జ.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులు ఇద్దరు. వారు: ౦౧: కూరత్తాళ్వాన్లు; ౦౨: అప్పాన్ తిరువళ్లున్దూర్ అరయర్.

**6.** "అట్టైగళ్" అంటే జలగ. పాశుర పదముతో ఎవరిని పోల్చారు ?

**జ.** "అట్టైగళ్" అంటే "జలగలు" ఈ పాశుర పదముతో ఆళ్వార్లు చేతనుని ఆభాస బంధువులను పోల్చారు.



## తి.మొ.(9-1-3), తి.మొ.(9-1-4)
## ప్రశ్నలు & జవాబులు

**7.** తక్కువ కష్టంతో ఎక్కువ ఫలితం వచ్చే పని ఏమిటి?
**జ.** "నమః" అంటూ శ్రీమన్నారాయణుని శ్రీచరణములను ఆశ్రయించడమనే అతి చిన్న పని చెయ్యడం వలన సర్వోత్కృష్టమైన పరమపదనాథుని కైంకర్యం అనే ఫలితం లభిస్తుంది.

**8.** ఆళ్వార్లు ఈ "కొణ్డపెణ్డీర్" తి.మొ.లో _____ దివ్యదేశానికి మఙ్గళాశాసనం చేసారు.
**జ.** ఆళ్వార్లు ఈ "కొణ్డపెణ్డీర్" తి.మొ.లో "ఉత్తర మధుర" అనే దివ్యదేశానికి మఙ్గళాశాసనము చేసారు.

**9.** శత్రుఘ్నాళ్వాన్ ______ అనే రాక్షసుని ______ దివ్యక్షేత్రంలో సంహరించాడు.
**జ.** శత్రుఘ్నాళ్వాన్ "లవణాసురుడు" అనే రాక్షసుని "మధుర" అనే దివ్యక్షేత్రములో సంహరించాడు.

**10.** నేటి వ్యాఖ్యానంలో స్వార్థపరులైన లోకుల తీరుని స్వామి ______ శ్రీసూక్తి ద్వారా సేవించాము.
**జ.** నేటి వ్యాఖ్యానంలో స్వార్థపరులైన లోకుల తీరుని స్వామి "పిళ్ళై తిరునఱైయూర్ అరయర్" శ్రీసూక్తి ద్వారా సేవించాము.



# తి.మొ.(9-1-5), తి.మొ.(9-1-6)

## ప్రశ్నలు & జవాబులు

**11.** "కృష్ణా !" అంటే ఏమి లభిస్తుంది?
**జ.** "కృష్ణా !" అంటే అద్వితీయ అపరిచ్ఛిన్న అపరిమితానందము లభిస్తుంది.

**12.** జూదము, చదరంగం కంటే గొప్ప వ్యసనం ఏది? ఇది ఎవరు చెప్పారు?
**జ.** జూదము, చదరంగం కంటే కూడా గొప్ప వ్యసనము శ్రీకృష్ణ గుణానుభవం. ఇది స్వామి పరాశరభట్టర్ వారు చెప్పారు.

**13.** సమాశ్రయణాలు అంటే ఏమిటి?
**జ.** త్రికరణశుద్ధిగా "నేను నీ వాడను, నాకు నీవు తప్ప వేరు రక్షకులు లేరు. నాకు నీవే రక్ష" అని చేతనుడు తన భారాన్నంతటిని ఆ పరమాత్మపై నుంచి శరణాగతి చెయ్యడమే సమాశ్రయణము.

**14.** ఆళ్వార్లు మధురను "మల్లైమూదూర్" అని ఎందుకు అన్నారు? అంటే ఏమిటి?
**జ.** "మల్లైమూదూర్" అంటే "భగవద్సంబంధము అనే సంపద కలిగి యున్న అతి ప్రాచీనమైన నగరము" అని అర్ధము. కృతయుగంలో వామనుడు తపమాచరించిన దివ్యక్షేత్రము; త్రేతాయుగంమందు శత్రుఘ్ననాళ్వాన్ మధురను రాజధానిగా చేసుకుని పాలించారు; ద్వాపరయుగమందు శ్రీకృష్ణపరమాత్మ అవతరించిన దివ్యస్థలము. అందువలన ఆళ్వార్లు మధురను "మల్లైమూదూర్" అని అన్నారు.



## తి.మొ.(9-1-7), తి.మొ.(9-1-8)

### ప్రశ్నలు & జవాబులు

**15.** "శిత్తవేణ్డా శిన్దిప్పే అమైయుమ్ " అంటే ఏమిటి?

**జ.** "శిత్తవేణ్డా = సుంతయైనను శ్రమించ నవసరము లేకుండా; శిన్దిప్పే = మనస్సులో; అమైయుమ్ = తలచితే చాలును" అని అర్థము. "భగవంతుడైన శ్రీకృష్ణ పరమాత్మను కేవలం మనసులో తలుచుకుంటే చాలును" అని భావము.

**16.** నిన్నటి, నేటి కృష్ణగుణానుభవాల ద్వారా మనం ఏమి నేర్చుకోవాలి?

**జ.** నిన్నటి కృష్ణ గుణానుభవం ద్వారా..."ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటున్నపుడు మూడవ వ్యక్తి గురించి చాడీలు చెప్పుకోకూడదు, భగవంతుని వైభవం గురించి మాట్లాడుకోవాలి" అని అనుష్ఠాన పర్యంతం మనం నేర్చుకోవాలి. ఉదా: శ్రీరామచంద్రమూర్తితో లక్ష్మణస్వామి కైకమ్మ గురించి కోపంగా చెప్తుండగా..."భరతాళ్వాన్ గురించి చెప్పు. కైకమ్మ విషయం ఎందుకు?" అన్నారట. నేటి గుణానుభవం ద్వారా..."మన మీద పిడుగు పడినా సరే, అపరిమితమైన ఆనందాన్నిచ్చే కృష్ణ నామస్మరణ నిత్యం జరుగుతూనే ఉండాలి మరియు త్రికరణశుద్ధిగా, అనన్యప్రయోజనముగా శ్రీకృష్ణ పరమాత్మను ఆశ్రయించాలి" అనే అనుష్ఠానం అలవర్చుకోవాలి.

**17.** "పున్మై ఇలాదవర్కు" అనడం ద్వారా భాగవతుల యొక్క ఏగుణాన్ని తెలిపారు?

**జ.** "పున్మై ఇలాదవర్కు" అనడం ద్వారా భాగవతుల యొక్క "అనన్య ప్రయోజనత్వ" గుణమును తెలిపారు.



## తి.మొ.(9-1-9), తి.మొ.(9-1-10)

### ప్రశ్నలు & జవాబులు

**18.** "సర్వమ్ శ్రీకృష్ణార్పణమస్తు" అని ఎందుకు అనాలి?

**జ.** చేతనుని వద్ద ఏ సంపద ఉన్నా, అది ఆ శ్రీకృష్ణ పరమాత్మ దివ్యానుగ్రహము వలన లభించినదే కనుక, చేతనుని వద్ద ఉన్న సకల సంపదలను ఆతని దివ్య శ్రీచరణారవిందములకే అర్పించాలి. అందుకే "సర్వమ్ శ్రీకృష్ణార్పణమస్తు" అని అనాలి.

**19.** ఎందుకు కృష్ణయ్యనే ఆశ్రయించాలి?

**జ.** శ్రీమన్నారాయణుడే పరమపదాన్ని విడచి చేతనులను ఉద్ధరించుటకై ఒక సాధారణ గొల్లవానిగా ఈ భూమి మీద అవతరించాడు మరియు "కణ్ణనల్లాల్ ఇల్లై కణ్డీర్ శరణే" శ్రీకృష్ణ పరమాత్మ తప్ప మనకు వేరొక రక్షకులు లేరు అని స్వామి నమ్మాళ్వార్లు చెప్పారు. ఆప్తతములైన ఆళ్వార్లు చెప్పిందే మనకు ప్రాప్యము, ప్రాపకము. కనుక వారు చెప్పిందే మనకు శిరోధార్యం. అలా కాక దేవతాంతరములను, కైవల్యమును కోరితే "కాదుశెయ్ వాన్ కూదై శెయ్ దు" అన్నట్లుగా (చెవి రంధ్రం పెద్దది చేసుకోవడానికి జీలుగు బెండు పెట్టుకుంటే మొత్తం చెవి తెగిపోయి ఇదివరకు ఉన్న యోగ్యత కూడా కోల్పోయినట్లుగా) జరుగుతుంది.



# తి.మొ.(9-1-11)

## ప్రశ్నలు & జవాబులు

**20.** ఈ కొణ్డపెణ్డీర్ పాశురాలు సేవించిన వారికి కలుగు ఫలితమేమిటి?

**జ.** ఈ కొణ్డపెణ్డీర్ పాశురములు సేవించిన వారు తమకు (ఆళ్వార్లకు) మహోపకారులని, అలా సేవించిన వారు తమకు ప్రభువులని ఆళ్వార్లు ఫలశ్రుతిని అనుగ్రహించారు.

**21.** "తాదుశేర్" అనుట ద్వారా కృష్ణయ్య ఏమాలలను ధరించాడని వ్యాఖ్యానిస్తున్నారు? (అర్థం - విశేషార్థం రెండూ వ్రాయండి)

**జ.** "తాదుశేర్" అనుట ద్వారా కృష్ణయ్య మాలలను ధరించాడని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక్కడ మాలలు అంటే తులసిమాలయని, వైజయంతి మాలని చెప్పుకోవచ్చును. ఇలా పూమాలలే కాక ఆళ్వార్లనుగ్రహించిన పామాలలు (పాశుర మాలలు) ధరించాడని కూడా చెప్పవచ్చును.

**తి.మొ.(9-1) కొణ్డపెణ్డీర్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=NBRC0bFVfBY&list=PLaXO6I4dXRblXnkMFP7QWGz3uIxnz6Alw&index=6

**తి.మొ.(9-1) కొణ్డపెణ్డీర్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRblXnkMFP7QWGz3uIxnz6Alw



# తి.మొ.(9-2) పణ్డైనాళాలే పాశురాలు

*1. పండై నాళాలే నిన్ తిరు అరుళుం । పంగయ త్తాళ్ తిరు అరుళుం
కొండు । నిన్ కోయిల్ శీయిత్తు ప్పల్ పడిగాళ్ । కుడి కుడి వజి* వందు ఆట్చెయ్యుం ॥
తొండరోర్కు అరుళి చోదివాయ్ తిరందు । ఉన్ తామరై కణ్ గళాల్ నోక్కాయ్ ।
తెణ్ తిరై ప్పొరునల్ తణ్ పణై శూజం*ద । తిరు ప్పుళిం గుడి కిడందానే ॥ (2) 3792

2. కుడి క్కిడందాక్కం శెయిదు । నిన్ తీర్త అడిమై కుర్ట్రివల్ శెయిదు । ఉన్ పొన్
అడి క్కడవాదే వజి* వరుగిన్ర । అడియరోర్కు అరుళి ॥ నీ ఒరునాళ్
- పడిక్కు అళవాగ నిమిర్త । నిన్ పాద పంగయమే తలై క్కణియాయ్ ।
కొడిక్కొళ్ పొన్ మదిళ్ శూజ్* కుళిర్ వయల్ శోలై । తిరుప్పుళిం గుడి కిడందానే ॥

3. కిడందనాళ్ కిడందాయ్ ఎత్తనై కాలం కిడత్తి । ఉన్ తిరు ఉడంబు అశైయ ।
తొడరందు కుర్ట్రివల్ శెయిదు । తొల్ అడిమై వజి*వరుం తొండరోర్కు అరుళి ॥
తడం కొళ్ తామరై క్కణ్ విజి*త్తు । నీ ఎజుం*దు ఉన్ తామరై మంగైయుం నీయుం ।
ఇడం కొళ్ మూ ఉలగుం తొజ* ఇరుంద అరుళాయ్ । తిరుప్పుళిం గుడి కిడందానే ॥

4. పుళింగుడి క్కిడందు వరగుణ మంగై ఇరుందు । వైగుంద త్తుళ్ నిన్రు ।
తెళింద ఎన్ శిందై యగం కజి*యాదే । ఎన్నై ఆళ్వాయ్ ఎనక్కు అరుళి ॥
నళిరంద శీర్ ఉలగు మూన్రుడన్ వియప్ప । నాంగళ్ కూత్తాడి నిన్రు ఆర్ప ।
ప్పళింగు నీర్ ముగిలిన్ పవళం పోల్ కనివాయ్ శివప్ప । నీకాణ వారాయే ॥

5. పవళం బోల్ కనివాయ్ శివప్ప నీ కాణ వందు । నిన్ పన్ నిలా ముత్తం ।
తవజ్* కదిర్ మురువల్ శెయిదు । నిన్ తిరుక్కణ్ తామరై తయంగ నిన్రు అరుళాయ్ ॥
పవళ నన్ పడర్ కీజ్* శంగురై పొరునల్ । తణ్ తిరు ప్పుళిం గుడి కిడందాయ్ ।
కవళ మా కళిర్ట్రి నిడర్ కెడ । తడత్తు కాయ్ శిన పరవై ఊరుందానే ॥

6. కాయ్ శిన ప్పరవై ఊరుందు । పొన్ మలై యిన్ మీమిశై కార్ ముగిల్ పోల్ ।
మాశిన మాలి మాలి మాన్ ఎన్రు । అంగవర్ పడక్క నన్రు మున్ నిన్ర ॥
కాయ్ శిన వేందే కదిర్ ముడియానే । కలివయల్ తిరు ప్పుళిం గుడి యాయ్ ।
కాయ్ శిన ఆజి* శంగు వాళ్ । విల్ తండు ఏంది ఎం ఇడర్ కడివానే ॥

7. ఎమ్మిడర్ కడిందు ఇంగెన్నై ఆళ్వానే । ఇమైయవర్ తమక్కుం ఆంగు అనైయాయ్ ।
శెమ్మడల్ మలరుం తామరై పజ*న । తణ్ తిరుప్పుళిం గుడి కిడందాయ్ ॥
నమ్ముడై అడియవర్ కవ్వై కండు గందు । నాం కళిత్తు ఉళ నలం కూర ।
ఇమ్మడ ఉలగర్ కాణ నీ ఒరునాళ్ । ఇరుందిడాయ్ ఎంగళ్ కణ్ముగప్పే ॥

8. ఎంగళ్ కణ్ ముగప్పే ఉలగర్ గళెల్లాం । ఇణై అడి తొజు*దు ఎజు*దు ఇరైంజి ।
తంగళ్ అన్బు ఆర త్తమదు శొల్ వలత్తాల్ । తలై త్తలై చిరందు పూశిప్ప ॥
తింగళ్ శేర్ మాడ తిరుప్పుళిం గుడియాయ్ । తిరు వైకుంటత్తు ఉళ్ళాయ్ దేవా ।
ఇంగణ్ మా ఞాలత్తు ఇదనుళు మొరునాళ్ । ఇరంది డాయ్ వీర్ట్రిడం కొండే ॥

9. వీర్ట్రిడం కొండు వియన్ కొళ్ మా ఞాలత్తు । ఇదనుళ్ ఉమిరుంది డాయ్ ।
అడియోం పోర్ట్రి ఓవాదే కణ్ణిణై కుళిర । పుదు మలర్ అగత్తై ప్పరుగ ॥
శేర్ట్రిళ వాళై శెన్నెలూడు గళుం । శెజుం* పణై తిరు ప్పుళిం గుడియాయ్ ।
కూర్ట్రమాయ్ అశురర్ కుల ముదల్ అరింద । కొడువినై ప్పడైగళ్ వల్లానే ॥

10. కొడువినై పడై గళ్ వల్లై ఆయ్ । అమరర్ కిడర్ కెడ అశురర్ గట్కు ఇడర్ శెయ్ ।
కడువినై నంజే ఎన్నుడై అముదే । కలివయల్ తిరుప్పుళిం గుడియాయ్ ॥
వడివిణై ఇల్లా మలర్ మగళ్ । మర్ట్రై నిల మగళ్ పిడిక్కుం మెల్ అడియై।
క్కొడు వినై ఏనుం పిడిక్క నీ ఒరునాళ్ । కూవుదల్ వరుదల్ శెయ్యాయే ॥

*11. కూవుదల్ వరుదల్ శెయ్ దిడా ఎన్రు । కురై కడల్ కడైందవన్ తన్నై ।
మేవి నన్గు అమరంద వియన్ పునల్ పొరునల్ । వజు*ది నాడన్ శడగోపన్ ॥
నావియల్ పాడల్ ఆయిరత్తుళ్ళుం । ఇవైయుం ఓర్ పత్తుం వల్లార్ గళ్ ।
ఓవుద లిన్రి ఉలగం మూన్రు అళందాన్ । అడి ఇణై ఉళ్ళత్తు ఓర్వారే ॥ (2) 3802

## తి.మొ.(9-2) అవతారిక, తి.మొ.(9-2-1), తి.మొ.(9-2-2)

### ప్రశ్నలు & జవాబులు

**22.** స్వామి అనుగ్రహానికి, అమ్మ అనుగ్రహానికి వ్యత్యాసమేమిటి?

**జ.** 1. "అమ్మ అనుగ్రహం": స్వామి తన యొక్క నిరంకుశ స్వాతంత్ర్యంతో మన తప్పులు చూసి, "క్షిపామి నక్షమామి" వీడిని క్షమించను, నరకంలోకి తోసెయ్యండి అంటే....అప్పుడు అమ్మ ఆ స్వాతంత్ర్యాన్ని తగ్గించి, స్వామిలో ఉండే దయను పెంపొందింప చేసి, మనపై స్వామి అనుగ్రహం పడేలా చేస్తుంది. ఇది దయాస్వరూపిణి అయిన "అమ్మ అనుగ్రహం".

2. "స్వామి అనుగ్రహం": ఒకొక్కసారి అమ్మ "మన మీద స్వామి అనుగ్రహం ఉందా? లేదా? లేకపోతే మళ్ళీ స్వామి లో నిరంకుశ స్వాతంత్ర్యం తలెత్తిందా?" అని స్వామిని పరీక్ష చేయడానికి మన గురించి స్వామికి చెడుగా చెప్తుంది. అప్పుడు స్వామి "ఎన్నడియారదు శెయ్యార్ శెయ్ దారేల్ నన్ఱు శెయ్ దారెన్బర్ పోలుం" (పెరియాళ్వార్ తి.మొ. (4-9-2)) అని అంటారు. ఇది "స్వామి అనుగ్రహం".

3. రాక్షస స్త్రీలను హనుమత్ స్వామి శిక్షించకుండా కాపాడిన సీతమ్మ అనుగ్రహం, కాకాసురుడి విషయంలో సీతమ్మ అనుగ్రహం కూడా గమనార్హం.

4. ద్వయమంత్రం లో పూర్వభాగం "అమ్మ పురుషకారంతో స్వామిని ఆశ్రయించాలి" అని చెప్తుంది. కాబట్టి స్వామి నమ్మాళ్వార్లు ఇద్దరి అనుగ్రహం కావాలని కోరుకున్నారు.

**23.** నేటి వ్యాఖ్యానంలో ఆళ్వార్ల స్థితిని ఎవరెవరితో అన్వయం చెప్తున్నారు?

**జ.** నేటి వ్యాఖ్యానంలో ఆళ్వార్ల స్థితిని విష్ణు పురాణములో ప్రహ్లాదాళ్వాన్ తో, శ్రీరామాయణములో సీతమ్మతో, భరతాళ్వాన్ తో, మహాభారతములో సంజయునితో అన్వయం చెప్తున్నారు.



## తి.మొ.(9-2) అవతారిక, తి.మొ.(9-2-1), తి.మొ.(9-2-2)

### ప్రశ్నలు & జవాబులు

**24.** తమ సుకృతంతో భగవదనుగ్రహం లభిస్తే తమ _____ను ఆదరిస్తారు, అమ్మ పురుషకారంతో భగవదనుగ్రహం లభిస్తే _____ కైంకర్యం లభిస్తుంది.
**జ.** తమ సుకృతముతో భగవదనుగ్రహము లభిస్తే తమ "గృహముల యందు పెరుమాళ్లను" ఆరాధిస్తారు. అమ్మ పురుషకారముతో భగవదనుగ్రహము లభిస్తే "దివ్యదేశములలో పెరుమాళ్ల" కైంకర్యము లభిస్తుంది.

**25.** దివ్యదేశాలలో ప్రతిఫలాపేక్ష లేకుండా కైంకర్యం చేయాలని స్వామి _____ ఆచరణ ద్వారా తెలుస్తుంది.
**జ.** దివ్యదేశాలలో ప్రతిఫలాపేక్ష లేకుండా కైంకర్యం చేయాలని స్వామి "తిరుక్కణ్ణమజ్గై యాణ్డాన్" ఆచరణ ద్వారా తెలుస్తుంది.

**26.** మొదటి పాశురంలో " నోక్కాయ్ " అన్నచోట ఎవరిని గురించి వ్యాఖ్యానించారు?
**జ.** మొదటి పాశురంలో "నోక్కాయ్" అన్నచోట పిళ్ళై దేవ పెరుమాళ్ అరయర్ గురించి వ్యాఖ్యానించారు.

**27.** "అడిమై", "కుత్తేవల్" అంటే ఏమిటి?
**జ.** "అడిమై" అంటే కైంకర్యము. "కుత్తేవల్" అంటే ఆంతరంగిక కైంకర్యము.

**28.** ప్రపన్నులు కోరికలు కోరవచ్చా? (ఎటువంటివి ప్రార్థించవచ్చు?)
**జ.** ప్రపన్నులు లౌకికమైనటువంటివి, నశ్వరమైనటువంటివి ఐన కోరికలను కోరకూడదు. కానీ ప్రపన్నులు ఆ పరమాత్మని కైంకర్య భాగ్యమును అనుగ్రహించమని పరమాత్మని ప్రార్థింపవచ్చును.



## తి.మొ.(9-2-3), తి.మొ.(9-2-4)

### ప్రశ్నలు & జవాబులు

**29.** "భోగ్యపాక త్వర" అంటే ఏమిటి?

**జ.** పరమాత్మ చేతనులు తనను ఎంత త్వరగా చేరుకుంటారో యని ఉవ్విళ్ళూరుతూ ఎదురుచూస్తూ ఉంటాడు. పరమాత్మ ఈ గుణమును "భోగ్యపాక త్వర" అంటారు.

**30.** ఆళ్వార్ల కోసం పరమాత్మ త్వరపడి ఏమి చేసాడు?

**జ.** ఆళ్వార్ల కోసం పరమాత్మ త్వరపడి ఒకచోట (శ్రీవైకుంఠము) నిలుచుని (నిన్ర తిరుక్కోలమ్), వేరొకచోట (తిరువరగుణమఙ్గై) కూర్చుని (ఇరున్ద తిరుక్కోలమ్), మరొకచోట (తిరుప్పుళిఙ్గుడి) పడుకుని (కిడన్ద తిరుక్కోలమ్) వేంచేసి ఉన్నాడు.

**31.** తిరునారాయణపురంలో ముష్కరుల దండయాత్రలో శ్రీమన్నారాయణుని తిరుమూర్తిని అగ్ని నుండి కాపాడే ప్రయత్నంలో సకుటుంబ సమేతంగా ప్రాణాలర్పించినవారు స్వామి _____.

**జ.** తిరునారాయణపురంలో ముష్కరుల దండయాత్రలో శ్రీమన్నారాయణుని తిరుమూర్తిని అగ్ని నుండి కాపాడే ప్రయత్నంలో సకుటుంబ సమేతంగా ప్రాణాలర్పించినవారు స్వామి "పిళ్ళై తిరునరైయూర్ అరయర్".

**32.** "వరగుణమఙ్గై" దివ్యక్షేత్రంలో పెరుమాళ్ళ తిరునామమేమిటి?

**జ.** "వరగుణమఙ్గై" దివ్యక్షేత్రంలో పెరుమాళ్ళ తిరునామము "శ్రీవిజయాసనర్" (మూలవరులు), "ఎమ్ ఇడర్ కడివాన్" (ఉత్సవవరులు).



## తి.మొ.(9-2-3), తి.మొ.(9-2-4)

**ప్రశ్నలు & జవాబులు**

**33.** "తొడర్ న్దు" అంటే ఏమిటి?
**జ.** "తొడర్ న్దు" అంటే అనుసరించి అని అర్ధము.

**34.** "తిరుప్పుళిఙ్గుడి" దివ్యక్షేత్రంలో పెరుమాళ్ళ తిరునామమేమిటి?
**జ.** "తిరుప్పుళిఙ్గుడి" దివ్యక్షేత్రంలో పెరుమాళ్ళ తిరునామము "భూమిపాలన్" (మూలబేరము) మరియు "కాయశినవేన్దన్" (ఉత్సవవరులు).

**35.** నమ్పెరుమాళ్ వయ్యారి నడకల ముందు చక్కని నృత్యసాధన చేసేవారి నాట్యం కూడా వెలవెలబోతుంది అని స్వామి _____ ఉవాచ.
**జ.** నమ్పెరుమాళ్ వయ్యారి నడకల ముందు చక్కని నృత్యసాధన చేసేవారి నాట్యం కూడా వెలవెలబోతుంది అని స్వామి "పిళ్ళై అళగియ మణవాళ అరయర్ "ఉవాచ.

**36.** ఈ తి.మొ.లో మొదటి మూడు పాశురాలలో ఆళ్వార్ల _____ స్పష్ట మవుతుంది. (ఆళ్వార్ల స్థితి వ్రాయండి)
**జ.** ఈ తి.మొ.లో మొదటి మూడు పాశురాలలో ఆళ్వార్ల "అనన్యగతిత్వ స్థితి" స్పష్ట మవుతుంది.



## తి.మొ.(9-2-5), తి.మొ.(9-2-6), తి.మొ.(9-2-7)

**ప్రశ్నలు & జవాబులు**

**37.** ఏ క్షేత్రంలో తుదిశ్వాస విడిస్తే, మన సకల పాపాలు పోతాయి?

**జ.** "తిరువరగుణమఙ్గై" (నత్తమ్) క్షేత్రంలో తుదిశ్వాస విడిస్తే, మన సకల పాపాలు పోతాయి.

**38.** "ఎమ్ ఇడర్ కడివాన్" అంటే ఏమిటి ?

**జ.** "ఎమ్ ఇడర్ కడివాన్" అంటే "మా దుఃఖములను పోగొట్టువాడు" అని అర్థము. తిరువరగుణమఙ్గై (నత్తమ్) దివ్య దేశమున వేంచేసి యున్న ఉత్సవ పెరుమాళ్ తిరునామము "ఎమ్ ఇడర్ కడివాన్".

**39.** " కాయశినవేన్దన్ " అంటే ఏమిటి ?

**జ.** "కాయశినవేన్దన్" అంటే "కోపముతో ఎఱ్ఱబారిన వాడు" అని అర్థము. తిరుప్పుళింగుడి దివ్య దేశమున వేంచేసి యున్న ఉత్సవ పెరుమాళ్ తిరునామము "కాయశినవేన్దన్". ఈ స్వామి తన ఆశ్రితుల విరోధులను చూసి కోపముతో ఎఱ్ఱబారిన ముఖముగలవాడు కాబట్టి "కాయశినవేన్దన్" అని కీర్తింపబడుచున్నాడు.

**40.** _____, _____ మొదలైన ప్రబల విరోధులను సంహరించిన పరమాత్మను ఆళ్వార్లు తమ ఆటంకములను కూడా పోగొట్టమని ప్రార్థిస్తున్నారు.

**జ.** మాలి, సుమాలి మొదలైన ప్రబల విరోధులను సంహరించిన పరమాత్మను ఆళ్వార్లు తమ ఆటంకములను కూడా పోగొట్టమని ప్రార్థిస్తున్నారు.



## తి.మొ.(9-2-8), తి.మొ.(9-2-9)

### ప్రశ్నలు & జవాబులు

**41.** "దేవుడు" అంటే అర్థం ఏమిటి?
**జ.** "దేవుడు" అంటే గొప్ప కాంతితో ప్రకాశించు వాడు అని అర్థము.

**42.** అలసిన చంద్రుడు విశ్రాంతి తీసుకునేంత ఎత్తైన భవనాలు ఉన్న దివ్యక్షేత్రం ఏది?
**జ.** అలసిన చంద్రుడు విశ్రాంతి తీసుకునేంత ఎత్తైన భవనాలు ఉన్న దివ్యక్షేత్రం "తిరుప్పుళింగుడి".

**43.** శ్రీవైకుంఠం దివ్యక్షేత్రంలో పెరుమాళ్ళ,తాయార్ల తిరునామాలు వ్రాయండి.
**జ.** శ్రీవైకుంఠం దివ్యక్షేత్రంలో పెరుమాళ్ళ తిరునామము వైకుణ్ఠనాథన్, చోరనాథన్ (కళ్వ ప్పిరాన్) మరియు తాయార్ల తిరునామము వైకుంఠవల్లి, చోరనాథనాయకి.

**44.** పరమాత్మ అనుగ్రహం కోసమని శ్రీవైష్ణవస్వాముల గోష్ఠిలో కాకుండా గొల్లెతల గోష్ఠిలో అన్వయించినవారు స్వామి _____.
**జ.** పరమాత్మ అనుగ్రహం కోసమని శ్రీవైష్ణవస్వాముల గోష్ఠిలో కాకుండా గొల్లెతల గోష్ఠిలో అన్వయించినవారు "స్వామి వఙ్గీపురత్తు నమ్బి".

**45.** _____ క్షేత్రంలో మూడు భంగిమలలోనూ దివ్యమైన సేవ లభిస్తుందని స్వామి _____ ఉవాచ.
**జ.** శ్రీరంగ క్షేత్రంలో మూడు భంగిమలలోనూ దివ్యమైన సేవ లభిస్తుందని "స్వామి పరాశరభట్టర్" ఉవాచ.



## తి.మొ.(9-2-8), తి.మొ.(9-2-9)

## ప్రశ్నలు & జవాబులు

**46.** పైన చెప్పినట్లు "మూడు భంగిమలలో" అంటే ఏవిధంగా (ఎక్కడెక్కడ) సేవ అవుతుందో వ్రాయండి.

**జ.** పైన చెప్పినట్లు "మూడు భంగిమ్మలలో" అంటే శయన అలంకారం (కిడన్త తిరుక్కోలమ్) లో మూలవరుల (శ్రీరంగనాథుడు / పెరియ పెరుమాళ్) సేవ, నిల్చున్న అలంకారం (నిన్ఱతిరుక్కోలమ్) లో ఉత్సవ పెరుమాళ్ (నమ్పెరుమాళ్) సేవ మరియు కూర్చున్న అలంకారం (వీత్తిరున్ద తిరుక్కోలమ్) లో తాయార్ల (శ్రీరంగనాచ్చిమార్ల) సేవ అవుతుంది.

**47.** పరమపదమందు నిత్యముక్తులు _____ వయస్సు కలవారై ఉంటారు.

**జ.** పరమపదమందు నిత్యముక్తులు 25 సంవత్సరముల వయస్సు కలవారై ఉంటారు.

**48.** నమ్పెరుమాళ్ళ ప్రక్కన శ్రీదేవి భూదేవి తాయార్లు _____ అలంకారంలో సేవ సాయిస్తారు.

**జ.** నమ్పెరుమాళ్ళ ప్రక్కన శ్రీదేవి భూదేవి తాయార్లు కూర్చున్న అలంకారం (వీత్తిరున్ద తిరుక్కోలమ్) లో సేవ సాయిస్తారు.



## తి.మొ.(9-2-10), తి.మొ.(9-2-11)

### ప్రశ్నలు & జవాబులు

**49.** నిరంతరం స్వామినే మనసులో తలవాలి అని అంటే ఏమి సేవించాలి?
**జ.** నిరంతరం స్వామినే మనసులో తలవాలి అని అంటే "పణ్డైనాళాలే" పాశురములను సేవించాలి.

**50.** ______ తి.మొ. తర్వాత ఆళ్వార్లు తి.మొ.(9-2-10) వరకు నైచ్యానుసంధానం చెయ్యలేదు.
**జ.** తి.మొ.(8-8) కణ్గళ్ శివన్దు తర్వాత ఆళ్వార్లు తి.మొ. (9-2-10) వరకు నైచ్యానుసంధానం చెయ్యలేదు.

**51.** "కూవుదల్ వరుదల్ శెయ్యాయే" అంటే ఏమిటి?
**జ.** "కూవుదల్ వరుదల్ శెయ్యాయే" అంటే "కూవుదల్" (నీ వున్న చోటుకి నన్ను) పిలుచుకొని వెళ్లు (లేదా) "వరుదల్" = (నేనున్న చోటుకి నీవు) వచ్చి అనుగ్రహించు అని భావము.



## తి.మొ.(9-2-10), తి.మొ.(9-2-11)

### ప్రశ్నలు & జవాబులు

**52.** ముందుగా "వరుదల్" అనకుండా "కూవుదల్" అంటూ ఎందుకు చెప్పారు ఆళ్వార్లు?

**జ.** పరమాత్ముడు పరమ పదమును విడచి తమ వద్దకు వచ్చినట్లైతే వివిధ రూపములను ధరించి అనుక్షణము పరమాత్మ కైంకర్యములను చేయుచు తృప్తులగుచున్న నిత్యసూరులు, పరమాత్మ కైంకర్య భాగ్యమునకు దూరమై దుఃఖిస్తారు. పరమాత్మ కూడా వారిని విడచి రాలేకపోవచ్చును. అందువలన ఆళ్వార్లు ముందు తమనే పరమ పదమునకు పిలువమని స్వామిని కోరారు. అలా తమను పిలవడం కుదరకపోతే పరమాత్మను పరివారముతో సహా తమ వద్దకు రమ్మని ఆళ్వార్లు అర్థిస్తున్నారు. అందువలననే ఆళ్వార్లు ముందుగా "వరుదల్" = (నేనున్న చోటుకి నీవు) వచ్చి అనుగ్రహించు అనకుండా "కూవుదల్" = (నీ వున్న చోటుకి నన్ను) పిలుచుకొని వెళ్లు అన్నారు.

**53.** "నావియల్ పాడల్" అంటే ఏమిటి ?

**జ.** "నావియల్ పాడల్" అంటే "వాక్కులో చేరి పాడించిన" అని అర్థము. ఈ పద ప్రయోగముతో ఆళ్వార్లు, పరమాత్మ తన పలుకులలో చేరి కమ్మనైన పాశురములను పాడించుకున్నాడని చెబుతున్నారు.

**తి.మొ.(9-2) పణ్డైనాళాలే పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=-YluhK18I54&list=PLaXO6I4dXRbmAOw-bx_pHnT54qNAJIWE4&index=7

**తి.మొ.(9-2) పణ్డైనాళాలే పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbmAOw-bx_pHnT54qNAJIWE4



*1. ఓరాయిర మాయ్ । ఉలగేజ్* అళిక్కుం ।
పేరాయిరం కొండదు । ఓర్పీడు ఉడైయన్ ॥
కారాయిన । కాళనన్ మేనియి నన్ ।
నారాయణన్ । నంగళ్ పిరా నవనే ॥ (2) 3803

2. అవనే అగల్ ఇాలం । పడైత్తు ఇడందాన్ ।
అవనే అహ్ దుండు ఉమిజం*దాన్ । అళందాన్ ॥
అవనే అవనుం । అవనుం అవనుం ।
అవనే మర్ట్రెల్లా ముం । అరిందనమే ॥

3. అరిందన వేద । అరుం పొరుల్ నూల్ గళ్ ।
అరిందన కొళ్ గ । అరుం పొరుళా దల్ ॥
అరిందన రెల్లాం । అరియై వణంగి ।
అరిందనర్ । నోయ్ గళ్ అరుక్కుం మరుందే ॥

4. మరుందే । నంగళ్ పోగ మగిజ్* చిక్కెన్రు ।
పెరుందేవర్ కుజాం*గళ్ । పిదర్ట్రుం పిరాన్ ॥
కరుందేవన్ ఎమ్మాన్ కణ్ణన్ । విణ్ణులగం ।
తరుం దేవనై । శోరేల్ కండాయ్ మనమే ॥

5. మనమే ఉన్నై । వల్వినై ఏన్ ఇరందు ।
కనమే శొల్లినేన్ । ఇదు శోరేల్ కండాయ్ ॥
పున మేవియ । పూంతణ్ తుజా*య లంగళ్ ।
ఇనం ఏదు మిలానై । అడై వదుమే ॥

6. అడైవదుం । అణి ఆర్ మలర్ మంగై తోళ్ ।
మిడై వదుం । అశురర్కు వెం పోర్ గళే ॥
కడై వదుం । కడలుళ్ అముదం । ఎన్ మనం
ఉడై వదుం । అవర్కే ఒరుం గాగవే ॥

7. ఆగం శేర్ । నరశింగమ దాగి । ఓర్
ఆగం వళ్ ఉగిరాల్ । పిళందాన్ ఉరై ॥
మాగ వైకుందం । కాణ్బదర్కు । ఎన్ మనం
ఏగ మెణ్ణుం । ఇరాప్పగల్ ఇన్రియే ॥

8. ఇన్రిపోగ । ఇరువినైయుం కెడుత్తు ।
ఒన్రి ఆక్కై పుగామై । ఉయ్య క్కొళ్వాన్ ॥
నిన్ర వేంగడం । నీణిలత్తు ఉళ్ళదు ।
శెన్రు దేవర్ గళ్ । కై తొజు*వార్ గళే ॥

9. తొజు*దు మామలర్ । నీర్ శుడర్ దూపం కొండు ।
ఎజు*దు మెన్ను మిదు । మిగై ఆదలిల్ ॥
పజు*దిల్ తొల్ పుగజ్* । పాంబణై పళ్ళియాయ్ ।
తజు*వు మారరియేన్ । ఉన తాళ్ గళే ॥

10. తాళ తామరై యాన్ । ఉనదు ఉందియాన్ ।
వాళ్ కొళ్ నీళ్ మజు*వాళి । ఉన్ ఆగత్తాన్ ॥
ఆళరాయ్ తొజు*వారుం అమరర్ గళ్ ।
నాళుం ఎన్ పుగజ్* కో । ఉన శీలమే ॥

*11. శీలం ఎల్లై ఇలాన్ । అడిమేల్ । అణి
కోల నీళ్ । కురుగూర్ చడగోపన్ ॥ శొల్
- మాలై ఆయిరత్తుళ్ । ఇవై పత్తినిన్ --
పాలర్ । వైకుందం ఏరుదల్ । పాన్మైయే ॥ (2) 3813

# తి.మొ.(9-3) ఒరాయిరమ్ పాశురాలు

# తి.మొ.(9-3) అవతారిక, తి.మొ.(9-3-1)
## ప్రశ్నలు & జవాబులు

**54.** స్వామి వేలపేర్లు కలవాడు, అయినా ఈ ఒక్క నామమే చాలు సమస్త లోకాలను రక్షిస్తుంది!! ఏమిటా నామం?

**జ.** స్వామి వేలపేర్లు కలవాడు, అయినా ఈ ఒక్క "నారాయణ" నామమే చాలు సమస్త లోకాలను రక్షిస్తుంది.

**55.** సర్వేశ్వరుని వ్యాపకత్వాన్ని తెలియచేసే మూడు ముఖ్యమైన తిరు నామాలేవి?

**జ.** తిరునారాయణ అష్టాక్షరీ మంత్రము, శ్రీవిష్ణు షడక్షరీ మంత్రము మరియు వాసుదేవ ద్వాదశాక్షరీ మంత్రము సర్వేశ్వరుని వ్యాపకత్వాన్ని తెలియ చేసే మూడు ముఖ్యమైన తిరునామములు.

**56.** ఆళ్వార్లు _____ తి.మొ. నుండి ప్రస్తుతం ఓరాయిరమ్ తి.మొ. వరకు కూడా _____ మంత్రార్థాన్ని వివరించారు.

**జ.** ఆళ్వార్లు "కఙ్గళ్ శివన్దు" తి.మొ.(8-8) నుండి ప్రస్తుతం "ఓరాయిరమ్" తి.మొ. వరకు కూడా "తిరునారాయణ అష్టాక్షరీ మంత్రార్థాన్ని" వివరించారు.

**57.** నేటి వ్యాఖ్యాన పరంగా పై విషయాన్ని మనకు తెలిపింది ఎవరు?

**జ.** నేటి వ్యాఖ్యాన పరంగా పై విషయాన్ని మనకు తెలిపింది "స్వామి నడువిల్ తిరువీధి పిళ్ళై".



# [తి.మొ.(9-3) అవతారిక, తి.మొ.(9-3-1)](#)

## ప్రశ్నలు & జవాబులు

**58.** ఈ క్రింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| అ) కరుమాణిక్కమలై | క) నారాయణ (నవవిధసంబంధం) |
| ఆ) కొణ్డపెణ్డీర్ | ఖ) నమః (శబ్దార్ధం) |
| ఇ) ఓరాయిరమ్ | గ) "ఆయ" చతుర్ధి |
| ఈ) కణ్ణళ్ శివన్దు | ఘ) నమః (అర్ధార్ధం) |
| ఉ) పణ్డైనాళాలే | ఛ) నారాయణ (బహుహ్రీహి) |
| ఊ) నెడుమాఱ్కడిమై | చ) ప్రణవం |

**జ.**

| | |
|---|---|
| అ) కరుమాణిక్కమలై | ఖ) నమః (శబ్దార్ధం) |
| ఆ)కొణ్డపెణ్డీర్ | క) నారాయణ (నవవిధసంబంధం) |
| ఇ) ఓరాయిరమ్ | ఛ) నారాయణ (బహుహ్రీహి) |
| ఈ) కణ్ణళ్ శివన్దు | చ) ప్రణవం |
| ఉ) పణ్డైనాళాలే | గ) "ఆయ" చతుర్ధి |
| ఊ) నెడుమాఱ్కడిమై | ఘ) నమః (అర్ధార్ధం) |

**59.** "ఓరాయిరమ్" పాశురాలలో శ్రియఃపతి యొక్క ______ గుణాన్ని ప్రస్తుతించారు ఆళ్వార్లు.

**జ.** "ఓరాయిరమ్" పాశురాలలో శ్రియఃపతి యొక్క సౌశీల్య గుణాన్ని ప్రస్తుతించారు ఆళ్వార్లు.



## తి.మొ.(9-3-2), తి.మొ.(9-3-3), తి.మొ.(9-3-4), తి.మొ.(9-3-5)

### ప్రశ్నలు & జవాబులు

**60.** ఆళ్వార్లు "అవనే" అంటూ అవధారణ (ఏవకారం) తో ఎందుకు సంభోదిస్తున్నారు?


**జ.** శ్రీమన్నారాయణుడే ఈ సకల చరాచర జీవ జగత్తును సృష్టించాడని నొక్కి చెప్పుట కొఱకే, ఆళ్వార్లు "అవనే" అంటూ అవధారణ (ఏవకారం) తో సంభోదిస్తున్నారు.

**61.** 2వ పాశురంలో ఆళ్వార్లు "అవనుమ్" అంటూ ముమ్మార్లు ఎందుకు చెప్తున్నారు?

**జ.** సృష్టి కార్యముల నొనరించు చతుర్ముఖ బ్రహ్మ, సంహార కార్యముల నొనరించు రుద్రుడు మరియు ముల్లోకములను పాలించు మహేంద్రులను ప్రస్తావించుచు, 2వ పాశురంలో ఆళ్వార్లు "అవనుమ్" అంటూ ముమ్మార్లు చెప్తున్నారు.

**62.** సంసారమనే వ్యాధికి మందేది?

**జ.** సంసారమనే వ్యాధికి ఒకేఒక్క మందు "శ్రీమన్నారాయణుడు".



# తి.మొ.(9-3-2), తి.మొ.(9-3-3), తి.మొ.(9-3-4), తి.మొ.(9-3-5)


## ప్రశ్నలు & జవాబులు

**63.** నేటి వ్యాఖ్యానంలో ఆళ్వార్లు తమ మనసును యాచిస్తూ దృఢంగా చెప్తున్నారు అనే సందర్భంలో స్వామి _____ గురించి ఉటంకించారు.

**జ.** నేటి వ్యాఖ్యానంలో ఆళ్వార్లు తమ మనసును యాచిస్తూ దృఢంగా చెప్తున్నారు అనే సందర్భంలో స్వామి "మణక్కాల్ నంబి" (శ్రీరామమిశ్రులు) గురించి ఉటంకించారు.

**64.** నమ్పెరుమాళ్ తిరువీధి ఉత్సవాన్ని తలుచుకుంటూ స్వామి _____ "పునమేవియ...." అంటూ పాశురఖండాన్ని పఠిస్తూ ఉండిపోయేవారని స్వామి _____ తెలిపేవారు.

**జ.** నమ్పెరుమాళ్ తిరువీధి ఉత్సవాన్ని తలుచుకుంటూ స్వామి "నంజీయర్" "పునమేవియ...." అంటూ పాశురఖండాన్ని పఠిస్తూ ఉండిపోయే వారని స్వామి "నంబిళ్ళై" తెలిపేవారు.



# [తి.మొ.(9-3-6), తి.మొ.(9-3-7), తి.మొ.(9-3-8)]

## ప్రశ్నలు & జవాబులు

**65.** మన పుణ్యపాపాలన్నీ పూర్తిగా పోగొట్టే గొప్పప్రదేశం ఎక్కడ ఉంది?
**జ.** మన పుణ్యపాపాలన్నీ పూర్తిగా పోగొట్టే గొప్ప ప్రదేశం "తిరుమల".

**66.** శరీరం పడిపోయాక చేరుకునేది ______; ఈ శరీరంతోనే చేరుకోగలిగే దివ్యక్షేత్రము ______.
**జ.** శరీరం పడిపోయాక చేరుకునేది "పరమపదము"; ఈ శరీరంతోనే చేరుకోగలిగే దివ్యక్షేత్రము "తిరుమల".

**67.** అద్వేషం, ఆభిముఖ్యం, ఫలప్రాప్తి వరకు కష్టపడేది ఎవరు?
**జ.** అద్వేషం, ఆభిముఖ్యం, ఫలప్రాప్తి వరకు కష్టపడేది ఆ "పరమాత్మయే".

**68.** "పాలు - పటికబెల్లం వలె కలిసిపోయినది" అంటూ దేనిని గురించి వర్ణిస్తున్నారు?
**జ.** నరసింహమూర్తి రూప వర్ణన చేస్తున్న ఆళ్వార్లు నరసింహ, మృగ రూపాలు రెండూ "పాలు - పటికబెల్లం వలె కలిసిపోయినవి" అంటూ వర్ణిస్తున్నారు.

**తి.మొ.(9-3) ఓరాయిరమ్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=j4w4bnferIk&list=PLaXO6I4dXRblNkJIiup0p0yY8ujZE9b-6&index=6
**తి.మొ.(9-3) ఓరాయిరమ్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRblNkJIiup0p0yY8ujZE9b-6



## తి.మొ.(9-3-9), తి.మొ.(9-3-10), తి.మొ.(9-3-11)

### ప్రశ్నలు & జవాబులు

**69.** శ్రీమన్నారాయణుని ఎలా పూజించాలి?

**జ.** అనన్యప్రయోజనముగా సువాసనాభరితమైన ధవళ వర్ణ పుష్పములను, విశేషించి కలువపూలను, ధూప దీప నైవేద్యములను సమర్పించుచు శ్రీమన్నారాయణుని అర్చించవలెను. "పత్రం పుష్పం ఫలం తోయం ....." అని గీతాచార్యుడు చెప్పినట్లు ప్రేమతో పత్రమైనను, పుష్పమైనను, ఫలమైనను, దోసెడు నీళ్లైనను ప్రీతిపూర్వకముగా, నిష్ఫలాపేక్షతో సమర్పించి ఆ శ్రీమన్నారాయణ్ణి అర్చించవలెను. విష్ణు పురాణములో వివరించిన విధముగా శ్రీమన్నారాయణునికి ఇష్టమైన అహింస,ఇంద్రియ నిగ్రహము, సర్వభూతదయ, క్షమ, శాంతి, పరమాత్మకై తపించుట, ధ్యానము మరియు సత్య నిరతి అనే ఎనిమిది విధములైన పుష్పములను సమర్పించి అనన్య ప్రయోజనముగా నిరంతరము శ్రీమన్నారాయణుని పూజించాలి.

**70.** "ఓరాయిరమ్" అనే ఈ పాశురాలు సేవిస్తే కలుగు ఫలమేమిటి?

**జ.** "ఓరాయిరమ్" అనే ఈ పాశురములు సేవించిన వారికి పిత్రార్జితం సంక్రమించినంత సులభముగా పరమపదము సంప్రాప్తిస్తుంది.

**71.** ఈ తి.మొ.లో ______, ______ మరియు ______ పాశురాలలో ఆళ్వార్లు తమ నైచ్యానుసంధానం చేస్తున్నారు.

**జ.** ఈ తి.మొ.లో 8, 9 మరియు 10 పాశురాలలో ఆళ్వార్లు తమ నైచ్యానుసంధానం చేస్తున్నారు.

**72.** ఆళ్వార్లు ఈ తి.మొ.లో తమ మనసుకు ఉపదేశం చేస్తున్నట్లు ఏఏ పాశురాలలో



*1. మైయార్ కరుం కణ్ణి । కమల మలర్ మేల్
శెయ్యాళ్ । తిరుమార్విల్ శేర్ । తిరుమాలే ॥
వైయార్ శుడరాజి* । శురి శంగమేందుం
కైయా । ఉన్నై క్కాణ । క్కరుదుమెన్ కణ్ణే ॥ (2) 3814

2. కణ్ణే ఉన్నై । క్కాణ క్కరుది । ఎన్నెంజం
ఎణ్ణే కొండ । శిందై యదాయ్ నిన్ను ఇయంబుం ॥
విణ్ణోర్ మునివర్కు । ఎన్నుం కాణ్బరి యాయై ।
నణ్ణా దొజి*యే నెన్ను । నా నజై*ప్పనే ॥

3. అజై* క్కిన్ర అడి నా ఏన్ । నాయ్ కూజై* వాలాల్ ।
కుజై* క్కిన్రదు పోల । ఎన్నుళ్ళుం కుజై*యుం ॥
మజై* క్కన్ను కున్ర మెడుత్తు । ఆనిరై కాత్తాయ్ ।
పిజై* క్కిన్ర దరు శెన్ను । పే దురువనే ॥

4. ఉరువదిదు ఎన్ను । ఉన క్కాట్ పట్టు । నిన్కణ్
పెరువ దెదు కొలెన్ను । పేదైయే న్నెంజం ॥
మరుకల్ శెయ్యుం । వానవర్ దానవర్కెన్నుం।
అరివ దరియ । అరియాయ అమ్మానే ॥

5. అరియాయ అమ్మానై । అమరర్ పిరానై
ప్పెరియానై । ప్పిరమనై మున్ పడై త్తానై ॥
వరివార్ అర వినణై । పళ్ళి కొళ్ గిన్ర ।
కరియాన్ కజ*ల్ కాణ । క్కరుదుం కరుత్తే ॥

6. కరుత్తే । ఉన్నై క్కాణ క్కరుది । ఎన్నెంజ
తిరుత్తాగ ఇరుత్తినేన్ । తేవర్ గట్ కెల్లాం ॥
విరుత్తా । విళంగుం శుడర్ చోది । ఉయర
తొరుత్తా । ఉన్నై ఉళ్ళుం । ఎన్నుళ్ళం ఉగందే ॥

7. ఉగందే ఉన్నై । ఉళ్ళుం ఎన్నుళ్ళత్తు । అగంబాల్
అగందాన్ అమరందే । ఇడం కొండ అమలా॥
మిగుం దానవన్ మార్వగలం । ఇరుకూరా ।
నగం తాయ్ । నరసింగమ దాగియ ఉరువే ॥

8. ఉరు వాగియ । ఆరు శమయం గట్కెల్లాం ।
పొరు వాగి నిన్రాన్ యవన్ । ఎల్లా పొరుట్కుం ॥
అరు వాగియ ఆదియై । దేవర్ గట్కెల్లాం
కరు వాగియ కణ్ణనై । కండు కొండేనే ॥

9. కండు కొండు । ఎన్ కణ్ణిణై ఆర క్కళిత్తు ।
పండై వినై ఆయిన । పర్రోడు అరుత్తు ॥
తొండర్కు అముదుండ । శొల్ మాలై గళ్ శొన్నేన్ ।
అండత్తు అమరర్ పెరుమాన్ । అడియేనే ॥

10. అడియా నివనెన్ను । ఎనక్కార్ అరుళ్ శెయ్యుం
నెడియానై । నిరై పుగజ్* । అంశిరై ప్పుళ్ళిన్ ॥
కొడియానై । కున్రామల్ । ఉలగ మళంద
అడియానై । అడైందు అడియేన్ । ఉయందవారే ॥

*11. ఆరా మదయానై । అడర్త వన్ తన్నై ।
శేరార్ వయల్ । తెన్ కురుగూర్ చడగోపన్ ॥
నూరే శొన్న । ఓరాయిరత్తుళి ప్పత్తుం ।
ఏరే తరుం । వానవర్ తం ఇన్ను ఇర్కే ॥ (2) 3824

# తి.మొ.(9-4)
# మైయార్ పాశురాలు

# తి.మొ.(9-4) అవతారిక, తి.మొ.(9-4-1), తి.మొ.(9-4-2)
## ప్రశ్నలు & జవాబులు

**73.** మనము ఏమి కోరు కోవాలి?
**జ.** మనము ఆ పరమాత్మను కన్నుల కఱవు తీరా దర్శించుకోవాలని కోరుకోవాలి.

**74.** "తిరుమాలే" అన్న తర్వాత వెంటనే "శంఖచక్రధారి" అని ఎందుకు అన్నారు ఆళ్వార్లు?
**జ.** నిత్యానపాయినియైన శ్రీమహాలక్ష్మిపై గల ప్రేమతో తమ ఆశ్రితుల సంరక్షణార్థము తాను (శ్రీమన్నారాయణుడు) సర్వకాల సర్వావస్థల యందును సిద్ధముగా యుండుట కొఱకై శ్రీమన్నారాయణుడు శంఖ చక్రములను ధరించి ఉంటాడు. కావున "తిరుమాలే" అన్న తర్వాత వెంటనే ఆళ్వార్లు "శంఖచక్రధారి" అని సంబోధించారు.

**75.** గజేంద్రుని, ప్రహ్లాదుని రక్షించుటలో తేడా ఏమిటి?
**జ.** గజేంద్రుణ్ణి రక్షించడములో శ్రీమన్నారాయణుడు కొంత జాప్యము చేసాడు. కానీ ప్రహ్లాదుణ్ణి అత్యంత వేగవంతముగా రక్షించాడు.

**76.** "బ్రహ్మదుల స్వప్రయత్న కారణంగా వారికి ఫలం లభించడంలో ఆలస్యమవుతుంది కానీ శరణాగతి చేసిన తమకు ఎందుకు ఆలస్యం అవ్వాలి?" అనేది ఆళ్వార్ల అభిప్రాయం అని స్వామి _____ వ్యాఖ్యానము.
**జ.** "బ్రహ్మదుల స్వప్రయత్న కారణంగా వారికి ఫలము లభించడంలో ఆలస్యమవుతుంది కానీ శరణాగతి చేసిన తమకు ఎందుకు ఆలస్యం అవ్వాలి?" అనేది ఆళ్వార్ల అభిప్రాయము అని స్వామి "ఆయత్తాన్" వ్యాఖ్యానము.



# తి.మొ.(9-4) అవతారిక, తి.మొ.(9-4-1), తి.మొ.(9-4-2)

## ప్రశ్నలు & జవాబులు

**77.** శ్రీమన్నారాయణునికి సౌశీల్యగుణం ______ వలన వచ్చింది.

**జ.** శ్రీమన్నారాయణుని దేవేరి, నిత్యానపాయని ఐన శ్రీమహాలక్ష్మి శ్రీమన్నారాయణునితో కూడి వుండుట వలన శ్రీమన్నారాయణునికి సౌశీల్యగుణం వచ్చింది.

**78.** పిరాట్టి తిరుమేనికి ఎరుపుదనం, పెరుమాళ్ తిరుమేనికి నల్లదనం ఎలా వచ్చింది?

**జ.** శ్రీమన్నారాయణుడు తన కరుణారుణ నేత్రయుగళితో పిరాట్టిని చూచుట వలన ఆమె తిరుమేనికి ఎరుపుదనము వచ్చింది. అలాగే, కాటుక అలదిన తన నల్లని కన్నులతో శ్రీమన్నారాయణుని తిరుమేనిని పిరాట్టి తదేకముగా చూచుట వలన పెరుమాళ్ తిరుమేనికి నల్లదనము వచ్చింది.

**79.** ఆళ్వార్లకు "పరమాత్మే ఉపాయ - ఉపేయాలు" అన్న విషయం ఏ పాశురఖండాల ద్వారా తెలుస్తుంది?

**జ.** ఆళ్వార్లకు "పరమాత్మే ఉపేయము" అన్న విషయము మొదటి పాశురఖండమైన "ఉన్నై క్కాణక్కరుదుమెన్ కణ్ణే" ద్వారా తెలుస్తుంది. అలాగే "పరమాత్మే ఉపాయము" అన్న విషయమును రెండవ పాశురఖండమైన "నానళైప్పనే" ద్వారా తెలుస్తుంది.



# తి.మొ.(9-4-3), తి.మొ.(9-4-4), తి.మొ.(9-4-5)

## ప్రశ్నలు & జవాబులు

**80.** ఏ కోరికా లేకుండా స్వామిని ఆశ్రయిస్తే ఏమి జరుగుతుంది?
**జ.** ఏ కోరికా లేకుండా స్వామిని ఆశ్రయిస్తే స్వామి పరిపూర్ణముగా మన (చేతి) వాడైపోతాడు.

**81.** అర్జునుడికి ఆళ్వార్లకు వ్యత్యాసం ఏమిటి?
**జ.** అర్జునుని దృష్టిలో దేవతలు అసురులు వేర్వేరు. కానీ ఆళ్వార్ల దృష్టిలో దేవాసురులు ఒక్కటే. అర్జునునికి తాను దేవతల కోవకు చెందుతాడో లేక అసురుల కోవకు చెందుతాడోననే సందేహము కలిగింది. కానీ ఆళ్వార్లకి తాను దేవాసురుల కోవకు చెందుతారో లేక పసిబాలుడైన ప్రహ్లాదుని కోవకు చెందుతారోననే సందేహము కలిగింది.

**82.** అన్నిటి కంటే శ్రేష్ఠమైనది ఏమిటి?
**జ.** సర్వేశ్వరుని కైంకర్యము చేసుకొనుటయే అన్నిటి కంటే శ్రేష్ఠమైనది.

**83.** "పిఴ్లైకిన్దదరుళాన్ను" అనగా "పరమాత్మ కృపకు దూరమయ్యాను" అంటూ ఆళ్వార్లు బాధపడుతున్నారని స్వామి _____ నిర్వాహం.
**జ.** "పిఴ్లైకిన్దదరుళాన్ను" అనగా "పరమాత్మ కృపకు దూరమయ్యాను" అంటూ ఆళ్వార్లు బాధపడుతున్నారని స్వామి "ఎమ్బెరుమానార్ల" నిర్వాహం.



# తి.మొ.(9-4-6), తి.మొ.(9-4-7), తి.మొ.(9-4-8)

## ప్రశ్నలు & జవాబులు

**84.** పరమాత్మ అనుగ్రహం కావాలంటే మన దగ్గర ఉండాల్సింది, చెయ్యాల్సింది ఏమిటి?

**జ.** పరమాత్మ అనుగ్రహం కావాలంటే మన దగ్గర ఉండాల్సింది "రుచి", "పరిశుద్ధమైన ప్రేమ". ఇక మనము చెయ్యవలసింది "శరణాగతి".

**85.** కృష్ణయ్యని చూడడం ఎలా?

**జ.** పరిశుద్ధమైన ప్రేమ నిండిన మనస్సుతో కృష్ణయ్యని చూడవచ్చును.

**86.** ఈనాటి పాశురాలలో పరమాత్మను ఏమని సంభోదిస్తున్నారు ఆళ్వార్లు?

**జ.** ఈనాటి పాశురాలలో ఆళ్వార్లు పరమాత్మను "ఉయరత్తొరుత్తా"! = పరమ పదమున అద్వితీయముగ నున్న వాడా! (ఆరవ పాశురము) "అమలా"! = పరిశుద్ధుడా! (ఏడవ పాశురము), "కరువాగియకణ్ణా"! = కారణభూతుడవైన కృష్ణా! (ఎనిమిదవ పాశురము) అని సంభోదిస్తున్నారు.



# [తి.మొ.(9-4-6), తి.మొ.(9-4-7), తి.మొ.(9-4-8)]()

## ప్రశ్నలు & జవాబులు

**87.** "మిగుమ్ దానవన్" అంటూ హిరణ్యకశిపుని ఎందుకు సంభోదిస్తున్నారు ఆళ్వార్లు?

**జ.** ఆసురీసంపత్తితో వెలుగొందుచున్న హిరణ్యకశిపుడు భగవంతుని హింసించవలెననే తలంపుతో పరమ భాగవతోత్తముడైన ప్రహ్లాదాళ్వాన్ని హింసించాడు. అందువలన ఆళ్వార్లు "మిగుమ్ దానవన్" అంటూ హిరణ్య కశిపుని సంభోదిస్తున్నారు.

**88.** ఆళ్వార్లు ఎందుకు స్వామిని "ఉయరత్తొరుత్తా" (పరమపదంలో ఒంటిరి వాడు) అని సంభోదిస్తున్నారు?

**జ.** పరమాత్మ శరీరి. నిత్య సూరులు పరమాత్మ యొక్క తిరుమేని యందు భాగములు. పరమ పదమున నిత్యసూరులు - తాను (పరమాత్మ) వేర్వేరుగా కాక అద్వితీయముగ వెలుగొందుచున్న పరమాత్మను ఆళ్వార్లు "ఉయరత్తొరుత్తా" (పరమపదమున ఒంటిరి వాడా) అని సంభోదిస్తున్నారు.

**తి.మొ.(9-4) మైయార్ పాశురముల అనుసంధానం -** [https://www.youtube.com/watch?v=sYh02_RhRp4&list=PLaXO6I4dXRbnlYeX1MpB4K0ff-MfSN966&index=6](https://www.youtube.com/watch?v=sYh02_RhRp4&list=PLaXO6I4dXRbnlYeX1MpB4K0ff-MfSN966&index=6)

**తి.మొ.(9-4) మైయార్ పదికం ప్లేలిస్టు -** [https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnlYeX1MpB4K0ff-MfSN966](https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnlYeX1MpB4K0ff-MfSN966)



# తి.మొ.(9-4-9), తి.మొ.(9-4-10), తి.మొ.(9-4-11)

## ప్రశ్నలు & జవాబులు

**89.** భగవంతునికి / ఆచార్యులకు దాసులుగా ఉండడం వలన ప్రయోజన మేమిటి?

**జ.** భగవంతునికి / ఆచార్యులకు దాసులుగా ఉండుట వలన శాశ్వత కైంకర్య భాగ్యము లభిస్తుంది.

**90.** స్వామి ______ ఈ తి.మొ.లోని 10వ పాశురాన్ని సేవిస్తూ, శిష్యుడైన కారణంగా ______ అనే రాజు శ్రీరంగంలోనే ఉండే గొప్ప భాగ్యాన్ని పొందారు అని ______ తో తెలిపారు.

**జ.** స్వామి "పరాశరభట్టర్" ఈ తి.మొ.లోని 10వ పాశురాన్ని సేవిస్తూ, శిష్యుడైన కారణంగా "పిళ్ళై అకళంక బ్రహ్మ రాయర్" అనే రాజు శ్రీరంగంలోనే ఉండే గొప్ప భాగ్యాన్ని పొందారు అని "ఇరుకైమతవారణమ్" తో తెలిపారు.

**91.** ఈ "మైయార్" తి.మొ.ని సేవిస్తే కలుగు ఫలమేమిటి?

**జ.** ఈ "మైయార్" తి.మొ. ని సేవిస్తే నిత్యసూరి నిర్వాహకుడైన ఆ శ్రీమన్నారాయణుని కైంకర్య భాగ్యము లభిస్తుంది.

**92.** భారత, భాగవత, రామాయణ, తిరువాయ్మొళిలను ఎలా విభాగించారు?

**జ.** మహాభారతము పద్దెనిమిది పర్వములుగా, భాగవతము పన్నెండు స్కంధములుగా, శ్రీరామాయణము ఏడు కాండలుగా మరియు తిరువాయ్మొళి పది శతకములుగా మరియు ప్రతి శతకము పది దశకములుగా విభజింప బడినది.



*1. ఇన్నుయిర్ శేవలుం । నీరుం కూ్కవిక్కొండు । ఇంగెత్తనై
ఎన్నుయిర్ నోవ మిజ*ర్ట్రిన్ మిన్ । కుయిల్ పేడైగాళ్ ॥
ఎన్నుయిర్ కణ్ణపిరానై । నీర్ వర కూ్కవుగి లీర్ ।
ఎన్నుయిర్ కూవి కొడుప్పార్కుం । ఇత్తనై వేండుమో ॥ (2) 3825
2. ఇత్తనై వేండువ దన్రు అందో । అన్రిల్ పేడై గాళ్ ।
ఎత్తనై నీరుం నుం శేవలుం । కరైందు ఏంగుదిర్ ॥
విత్తగన్ గోవిందన్ । మెయ్యు నల్లన్ ఒరువర్కుం ।
అత్తనై యాాం ఇని । ఎన్నుయిర్ అవన్ కైయదే ॥
3. అవన్ కైయదే ఎనదారు ఉయిర్ । అన్రిల్ పేడైగాళ్ ।
ఎవం శొల్లి నీర్ కుడైందు ఆడుదిర్ । పుడై శూజ*వే ॥
తవం శెయిదిల్లా । వినై యాట్టియేన్ ఉయిరిం కుండో ।
ఎవం శొల్లినిర్టుం । నుం ఏంగు కూక్కురల్ కేట్టుమే ॥
4. కూక్కురల్ కేట్టుం । నం కణ్ణన్ మాయన్ వెళిప్పడాన్ ।
మేల్ కిళై క్కొళ్ళేన్ మిన్ । నీరుం శేవలుం కోజి*గాళ్ ॥
వాక్కుం మనముం కరుమముం । నమక్కు ఆంగదే ।
ఆక్కైయుం ఆవియుం । అందరం నిన్రు ఉజ*లుమే ॥
5. అందరం నిన్రు ఉజ*ల్ గిన్ర । యానుడై పూవైగాళ్ ।
నుందిరత్తు ఏదు మిడై ఇల్లై । కుజ*రేన్ మినో ॥
ఇందిర జ్ఞాలంగళ్ కాట్టి । ఎవ్వేజు* ఉలగుం కొండ ।
నన్ తిరు మార్పన్ । నమ్మావి ఉండ నన్గు ఎణ్ణి నాన్ ॥
6. నన్గు ఎణ్ణి నాన్ వలర్త । శిరుగిళి పైప్పదలే ।
ఇన్ కురల్ నీ మిజ*ర్టిల్ । ఎన్నారుయిర్ కాకుత్తన్ ॥
నిన్ శెయ్య వాయొక్కుం వాయన్ । కణ్ణన్ కైకాలినన్ ।
నిన్ పశుం శామ నిరత్తనన్ । కూట్టుండు నీంగినాన్ ॥
7. కూట్టుండు నీంగియ । కోల త్తామరై క్కణ్ శెవ్వాయ్ ।
వాట్టుమిలెన్ కరుమాణిక్కం । కణ్ణన్ మాయంబోల్ ॥
కోట్టియ విల్లొడు । మిన్ను మేగ కుజాం*గళ్ కాళ్ ।
కాట్టేల్ మిన్ నుమ్మురు । ఎన్ ఉయిర్కదు కాలనే ॥
8. ఉయిర్కదు కాలనెన్రు । ఉమ్మై యాన్ ఇరందేర్కు । నీర్
కుయిల్ పైదల్ గాళ్ । కణ్ణన్ నామమే కుజ*రి క్కొన్రీర్ ॥
తయిర్ ప్పజం* జోర్ ట్రోడు । పాలడి శిలుం తందు । శొల్
పయిర్ట్రియ నల్ వళ మూట్టినీర్ । పణ్బుడై ఈరే ॥
9. పణ్బుడై వణ్డొడు తుంబికాళ్ । పణ్మిజ*ర్ ట్రేల్ మిన్ ।
పుణ్బురై వేల్ కొడు । కూత్తాలొక్కుం నుమ్మిన్ కురల్ ॥
తణ్బొరు నీర్ తడం తామరై । మలరందా లొక్కుం ।
కణ్బొరుం కణ్ణన్ । నమ్మావి యుండు ఎజ* నణ్ణినాన్ ॥
10. ఎజ* నణ్ణినాముం । నం వాన నాడ నోడొన్రి నోం ।
పజ*న నల్ నారై క్కుజం* గళ్ కాళ్ । పయిన్రు ఎన్నిని ॥
ఇజై* నల్ల ఆక్కై యుం । పైయవే పుయ క్కర్ట్రిదు ।
తజై*నల్ల ఇన్బం తలై ప్పెయిదు । ఎంగుం తజై*క్కవే ॥

*11. ఇన్బం తలై ప్పెయిదు ఎంగుం తழై*త్త । పల్లూழி*క్కు ।
తన్ పుగழే*త్త । తనక్కరుళ్ శెయిద మాయనై ॥
తెన్ కురుగూర్ చడగోపన్। శొల్లాయిరత్తుళ్ ఇవై ।
ఒన్ బదోడు ఒన్రుక్కుం । మూ ఉలగుం ఉరుగుమే ॥ (2) 3835

# తి.మొ.(9-5)
# ఇన్నుయిర్
# పాశురాలు

# తి.మొ.(9-5) అవతారిక, తి.మొ.(9-5-1), తి.మొ.(9-5-2)

## ప్రశ్నలు & జవాబులు

**93.** మొదటి రెండు పాశురములలో పరాఙ్కుశ నాయిక ఏ పక్షులతో పలుకుతున్నారు?

**జ.** మొదటి రెండు పాశురములలో పరాఙ్కుశ నాయిక ఆడ కోకిలలతో, ఆడ క్రౌంచ (బెగ్గురు) పక్షులతో పలుకుతున్నారు.

**94.** పక్షులను సూచించే పాశురపదములు వ్రాయండి.

**జ.** "కుయిల్ పేడైగాళ్" అన్న పాశురపదముతో "ఆడ కోకిలలు" మరియు "అన్రిల్ పేడైగాళ్" అన్న పాశురపదముతో "ఆడ క్రౌంచ పక్షులు" సూచింప బడ్డాయి.

**95.** ఆళ్వారునాయిక ఈ రెండు పాశురాలలో శ్రీకృష్ణపరమాత్మని ఏమని సంభోదిస్తున్నారు?

**జ.** ఆళ్వారునాయిక ఈ రెండు పాశురములలో "ఎన్ ఉయిర్ కణ్ణ పిరాన్ = ప్రాణ సమానుడవైన కన్నయ్యా!" అనియును "విత్తగన్ గోవిందన్ = ఆశ్చర్యకర చేష్టితముల నొనరించు గోవిందా!" అనియును శ్రీకృష్ణపరమాత్మని సంభోదిస్తున్నారు.

**96.** రామకృష్ణావతారాలలో ఆశ్రిత రక్షణలో స్వామి చూపే వ్యత్యాసమేమిటి?

**జ.** శ్రీరామావతారమున ఆశ్రిత రక్షణార్థము స్వామి ఆడిన మాట తప్పకుండా, అన్న మాటకు కట్టుబడి ఉన్నాడు. "రామా ! నేను నీ వాడను (తవాస్మి)" అని శరణాగతి చేసిన వారిని రక్షించడము తన వ్రతమని రూఢిగా చెబుతాడు రామయ్య. శ్రీకృష్ణావతారమున ఆశ్రిత రక్షణార్థము ఆడిన మాట తప్పడానికి కూడా వెనుకంజ వెయ్యలేదు కృష్ణయ్య. ఆశ్రిత రక్షణార్థము ఆయుధమును పట్టనన్న మాటను



## తి.మొ.(9-5-3), తి.మొ.(9-5-4), తి.మొ.(9-5-5)

### ప్రశ్నలు & జవాబులు

**97.** శ్రీమహాలక్ష్మిని శ్రీమన్నారాయణుడు తన వక్షస్థలమందు ఎందుకు నిలిపాడని అంటున్నారు ఆళ్వార్లు?

**జ.** తనను (శ్రీమన్నారాయణుని) ప్రేమించిన వారిని తాను (శ్రీమన్నారాయణుడు) ఎంతగా ప్రేమిస్తాడో లోకానికి చాటి చెప్పేందుకే నిత్యానపాయినియైన శ్రీమహాలక్ష్మిని శ్రీమన్నారాయణుడు తన వక్షఃస్థలము నందు నిలిపాడని ఆళ్వార్లు అంటున్నారు.

**98.** ఈనాటి మూడు పాశురాలలో నాయిక ఎవరితో పలుకుతున్నారు?

**జ.** ఈనాటి మూడు పాశురములలో నాయిక ఆడ క్రౌంచ పక్షులతో, నెమళ్ళతో మరియు చిన్ని చిన్ని గోరువంకలతో క్రమముగా పలుకుతున్నారు.

**99.** పక్షులను సూచించే పాశుర పదములు వ్రాయండి.

**జ.** పక్షులను సూచించే పాశుర పదములు ౦౧: "అన్టిల్ పేడైగాళ్ = ఆడ క్రౌంచ పక్షులు", ౦౨: "కోళ్ళిగాళ్ = నెమళ్ళు", ౦3: "పూవైగాళ్ = చిన్ని గోరువంకలు ".

**100.** నాయిక ఎందుకు తమను తాము పాపాత్మురాలిని అంటున్నారు?

**జ.** తమ మనోవల్లభుడైన కృష్ణ పరమాత్మను ఎడబాసి కూడా ప్రాణాలతో ఉన్నందున పరాఙ్ముకనాయిక తమను తాము పాపాత్మురాలిని అంటున్నారు.

**101.** భగవానుని ఎలా ఆశ్రయించాలి?

అ) ప్రేమ ఆ ) భక్తి ఇ) భయం

**జ.** భగవానుని ప్రేమతో ఆశ్రయించాలి.



## తి.మొ.(9-5-6), తి.మొ.(9-5-7), తి.మొ.(9-5-8)

### ప్రశ్నలు & జవాబులు

**102.** "ఇన్ కురల్" అంటే అర్ధం, అంతరార్ధం ఏమిటి?

**జ.** "ఇన్ కురల్" అంటే ఇంపైన శబ్దములు అని సామాన్యార్థము. కానీ పరాఙ్కుశ నాయిక ఇక్కడ తాను పెంచుకున్న చిన్ని పక్షుల నోట వెలువడు మధుర నామములే తన హృదయమును చీల్చివేస్తున్నట్లు భావన చేసి పక్షుల పలుకులు ఎత్తిపొడుస్తున్నాయనే అంతరార్ధముతో వ్యతిరేకార్ధముగా "ఇన్ కురల్" అనే పద ప్రయోగము చేసారు.

**103.** "కోట్టియవిల్లోడు" అంటే ఏమిటి? దేనితో అన్వయం చెప్తారు?

**జ.** "కోట్టియవిల్లోడు" అంటే వంగిన విల్లు వంటి ఇంద్రధనుస్సు. ఆళ్వార్లు స్వామి వక్షఃస్థలముపై విరాజిల్లు "కౌస్తుభమణి"తో ఇంద్రధనుస్సుకు అన్వయం చెప్తారు.

**104.** "అదు కాలనే" అని నాయిక ఎందుకంటున్నారు?

**జ.** కౌస్తుభమణి వంటి ఇంద్రధనుస్సుతో, నల్లని నారాయణుని తిరుమేనిని తలపించు నల్లని మేఘమును చూసి, ఆ రూపమే తమను బాధిస్తున్నది కనుక వెంటనే తమ తలను ప్రక్కకు తిప్పి మేఘము(దూరంగా ఉన్నట్లు) "అదు కాలనే = ఆ రూపమే తన ప్రాణములకు యముడు వంటిది" అని నాయిక అంటున్నారు.

**105.** పరాఙ్కుశనాయిక కోకిలలకు ఏమి తినిపిస్తున్నారు?

**జ.** పరాఙ్కుశ నాయిక కోకిలలకు పెరుగన్నము, పాలన్నము తినిపిస్తున్నారు.



## తి.మొ.(9-5-9), తి.మొ.(9-5-10), తి.మొ.(9-5-11)

### ప్రశ్నలు & జవాబులు

**106.** ఆళ్వార్లు ఎందుకు "ఒన్బదోడొన్ఱుక్కుమ్" అన్నారు?

**జ.** మొదటి తొమ్మిది పాశురములలో ఆళ్వార్లు తాము పొందుతున్న దుఃఖము నుండి బయటపడాలనీ మరియు సశరీరముగా ఉండాలనే భావమును వ్యక్తపరచారు. కానీ పదవ పాశురములో తాము శరీరమును విడచి పరమపదమునకు చేరుకొనుటకు సిద్ధముగా వున్నానని అతిశయించిన దుఃఖంతో వక్కాణించారు. కాబట్టి ఆళ్వార్లు "ఒన్బదోడొన్ఱుక్కుమ్ = మొదటి తొమ్మిది పాశురములతో కలిపి ఈ పదవ పాశురము" అన్నారు.

**107.** "ఏ పాశుర పదాల ద్వారా" ఉభయవిభూతులు తమను బాధపెట్టాలని చూస్తున్నాయి అని నాయిక అంటున్నారు ? (పాశురపదాలు వ్రాయండి)

**జ.** "వాననాడనోడు" అనుట ద్వారా "నిత్య విభూతి" ని మరియు "నారైక్కుఴుగాఙ్గళ్గాళ్" అనుట ద్వారా "లీలావిభూతి" ని సూచిస్తూ ఉభయ విభూతులు తమను బాధపెట్టాలని చూస్తున్నాయి అని నాయిక అంటున్నారు.



# తి.మొ.(9-5-9), తి.మొ.(9-5-10), తి.మొ.(9-5-11)

## ప్రశ్నలు & జవాబులు

**108.** తుమ్మెదలు నాయికను ఎలా బాధపెడుతున్నాయో పాశురపదముల ద్వారా వ్రాయండి.

**జ.** "పుణ్బ్రడై వేల్కోడు = పుండుపై బల్లెముతో పొడిచినట్లు"... విరహ వేదనతో వున్న పరాఙ్ముఖ నాయిక వద్ద తుమ్మెదలు తమ పిల్లలతో (వణ్డోడు తుమ్బిగాళ్) కలసి ఇంపైన ఝుంకారముతో (నుమ్మిన్ కురల్) బాధ పెడుతున్నాయని ఆళ్వార్లు అంటున్నారు.

**109.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

**జ.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులు స్వామి ఎమ్బెరుమానార్లు మరియు స్వామి పరాశరభట్టర్లు.

**తి.మొ.(9-5) ఇన్నుయిర్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=hjHfzjcEAkQ&list=PLaXO6I4dXRblyi3bPL4AHIA8X7mAF2w0p&index=6

**తి.మొ.(9-5) ఇన్నుయిర్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRblyi3bPL4AHIA8X7mAF2w0p



*1. ఉరుగుమాల్ నెంజం । ఉయిరిన్ పరమన్రి ।
పెరుగుమాల్ వేట్కైయుం । ఎన్ శెయిగేన్ తొండనేన్ ॥
తెరువెల్లాం కావి కమజ్* । తిరుకాట్కరై ।
మరువియ మాయం తన్ । మాయం నినై తొరే ॥ (2) 3836

2. నినైతొరుం శొల్లుం తొరుం । నెంజి ఇడిందుగుం ।
వినైకొళ్ శీర్ పాలిడుం । వేం ఎనదారు ఇర్ ॥
శునై కొళ్ పూం శోలై । తెన్ కాట్కరై ఎన్నప్పా।
నినైకిల్ ఏన్ నాన్ । ఉనక్కు ఆట్ శెయ్యుం నీర్మైయే ॥

3. నీర్మైయాల్ నెంజం । వంజిత్తు ప్పుగుందు । ఎన్నై
ఈర్మై శెయిదు । ఎన్ ఉయిరాయ్ ఎన్ ఉయి రుండాన్ ॥
శీర్ మల్గు శోలై । తెన్ కాట్కరై ఎన్నప్పన్ ।
కార్ ముగిల్ వణ్ణన్ తన్ । కళ్వం అరిగిలేన్ ॥

4. అరిగిలేన్ తన్నుళ్ । అనైత్తు ఉలగం నిర్క ।
నెరిమై యాల్ తానుం । శిరియ ఎన్నారుయిర్ ఉండ । తిరు అరుళే ॥
వెరి కమజ్* శోలై । తెన్ కాట్కరై ఎన్నప్పన్ ।
శిరియ ఎన్నారు ఉయిరుండ । తిరు అరుళే ॥

5. తిరు అరుళ్ శెయ్ బవన్ పోల । ఎన్నుళ్ పుగుందు ।
ఉరువముం ఆరుయిరుం । ఉడనే ఉండాన్ ॥
తిరు అళర్ శోలై । తెన్ కాట్కరై ఎన్నప్పన్ ।
కరు వళర్ మేని । నన్ కణ్ణన్ కళ్వంగళే ॥

6. ఎన్ కణ్ణన్ కళ్వం । ఎనక్కు శెమ్మాయ్ నిర్కుం ।
అం కణ్ణ మణ్ణ । ఎన్నారుయిర్ కోదిదు ॥
పున్ కణ్మై ఎయిది । పులంబి ఇరాప్పగల్ ।
ఎన్ కణ్ణనెన్రు । అవన్ కాట్కరై ఏత్తుమే ॥

7. కాట్కరై ఏత్తుం । అదనుళ్ కణ్ణా ఎన్నుం ।
వేట్కై నోయ్ కూర । నినైందు కరైందుగుం ॥
ఆట్ కొళ్ వానొత్తు । ఎన్ ఉయిరుండ మాయనాల్ ।
కోట్ కురై పట్టదు । ఎన్నారుయిర్ కోళుండే ॥

8. కోళ్ ఉండాన్ అన్రి వందు । ఎన్నుయిర్ తానుండాన్ ।
నాళు నాళ్ వందు । ఎన్నై ముర్ఱ ఉన్ తాన్ ఉండాన్ ॥
కాళ నీర్మేగ । తెన్ కాట్కరై ఎన్నప్పర్కు।
ఆళన్రే పట్టదు । ఎన్నారుయిర్ పట్టదే ॥

9. ఆరుయిర్ పట్టదు । ఎన దుయిర్ పట్టదు ।
పేరితజ్* త్తామరై క్కణ్ । కనివాయ దోర్ ॥
కారెజి*ల్ మేగ । తెన్ కాట్కరై కోయిల్ కొళ్ ।
శీరెజి*ల్ నాల్ తడం తోళ్ । దైవ వారిక్కే ॥

10. వారిక్కొండు । ఉన్నై విజుం*గు వన్ కాణిలెన్రు ।
ఆర్ ఉర్ఱ ఎన్నై ఒజి*య । ఎన్నిల్ మున్నం --
పారిత్తు ॥ తానెన్నై । ముర్ఱ ప్పరుగి నాన్ ।
కారొక్కుం । కాట్కరై అప్పన్ కడియనే ॥

*11. కడియ నాయ్ । కంజనై క్కొన్ర పిరాన్ తన్నై ।
కొడి మదిళ్ తెన్ కురుగూర్ । చడగోపన్ శొల్ ॥
వడివమై ఆయిరత్తు । ఇప్పత్తి నాల్ శన్మం
ముడి వెయిది । నాశం కండీర్ గళ్ । ఎం కానలే ॥ (2) 3846

# తి.మొ.(9-6)
# ఉరుకుమాల్
# పాశురాలు

# తి.మొ.(9-6) అవతారిక, తి.మొ.(9-6-1)

## ప్రశ్నలు & జవాబులు

**110.** ఒకరి వల్ల మనకి తట్టుకోలేనంత దుఃఖము వచ్చినప్పుడు మనం ఏమి చెయ్యాలి?

**జ.** ఒకరి వల్ల మనకి తట్టుకోలేనంత దుఃఖము వచ్చినప్పుడు గతంలో వారు చేసిన ఉపకారమును గుర్తు చేసుకుంటే వారు చేసిన అపకారమును మరచిపోగలుగుతాము. అలా చెయ్యగలిగితే వారితో మన సంబంధ బాంధవ్యాలు తెగిపోకుండా ఉంటాయి.

**111.** ఆళ్వార్లు _____ తి.మొ.లోని సంశ్లేషానందాన్ని గుర్తు చేసుకుని తృప్తులయ్యారు.

**జ.** ఆళ్వార్లు ఎనిమిదవ శతకము (పత్తు) లో ఏడవ దశకమైన "ఇరుత్తమ్" తి.మొ.లోని సంశ్లేషానందాన్ని గుర్తు చేసుకుని తృప్తులయ్యారు.

**112.** ఈ తి.మొ.లో _____ దివ్యదేశంలోని స్వామి సౌశీల్యం అనుసంధించి ఆళ్వార్లు శైథిల్యం చెందుతున్నారు.

**జ.** ఈ తి.మొ.లో తిరుక్కాట్కరై దివ్యదేశంలోని స్వామి "సౌశీల్యం" అనుసంధించి ఆళ్వార్లు శైథిల్యం చెందుతున్నారు.

**113.** "మాయమ్" అనుట ద్వారా పరమాత్మ యొక్క ఏ మాయచేష్టితములను గురించి చెప్తున్నారు ఆళ్వార్లు?

**జ.** "మాయమ్" అనుట ద్వారా అవాప్తసమస్తకాముడైన సర్వేశ్వరుడు తనకేదో కొరత ఉన్నట్లు, దానిని పోగొట్టుకోవాలని తమ వెంట ఉండి అలరిస్తున్నాడు అని ఆళ్వార్లు శ్రియఃపతి యొక్క ఆశ్చర్యచేష్టితములను చెప్తున్నారు.



## తి.మొ.(9-6) అవతారిక, తి.మొ.(9-6-1)

### ప్రశ్నలు & జవాబులు

**114.** యతిరాజనాథవల్లి గోష్ఠికి దక్కిన భాగ్యమేమిటి?

**జ.** యతిరాజనాథవల్లి గోష్ఠి వారు తిరుక్కాట్కరై దివ్యదేశమున పెరుమాళ్ల పురప్పాడు ఉత్సవములో పాల్గొన్నారు. అక్కడ పెరుమాళ్లకు చేతితో వడ్లు ఒలిచి తయారు చేసిన బియ్యముతో సాదము తయారుచేసి నివేదిస్తారు. ఆ సాదము నిత్యపడి ప్రసాదముగా యతిరాజనాథవల్లి గోష్ఠి వారందరికీ లభించింది. ఇదే యతిరాజనాథవల్లి గోష్ఠికి దక్కిన మహద్భాగ్యము.

**115.** ఎవరి అదృష్టం కారణంగా ఆళ్వార్లు స్థిమితపడ్డారు?

**జ.** ముచ్చటగా ముగ్గురి అదృష్టము కారణంగా ఆళ్వార్లు స్థిమిత పడ్డారు. వారు - ౦౧ : ఆళ్వార్లు (ఆళ్వార్లకు భగవద్విషయము చెప్పే అదృష్టముంది), ౦౨ : పరాత్పరుడు (పరాత్పరునికి తన పరంగా ఆళ్వార్లు చెప్పిన భగద్విషయము చెప్పించుకునే అదృష్టముంది) మరియు ౦౩ : భాగవతులు (భాగవతులకు భగద్విషయము అనుభవించే అదృష్టముంది).

**116.** ఆళ్వార్ల స్థితిని స్వామి ఆళవందార్లు "అప్రీతి గర్భగుణానుసంధానం" అనడం ద్వారా ఏమి తెలుపుతున్నారు?

**జ.** ఆళ్వార్ల స్థితిని స్వామి ఆళవందార్లు "అప్రీతి గర్భగుణానుసంధానం" అనడం ద్వారా ఆళ్వార్ల స్థితిని "(స్వామి తమకు ప్రత్యక్ష దర్శనం అనుగ్రహించలేదనే)దుఃఖముతో కూడి యున్న గుణానుసంధానం" అని తెలుపుతున్నారు.

**117.** తిరుక్కాట్కరై అప్పన్ ని _____ ప్రతిష్ఠ చేసారని ప్రతీతి.



# తి.మొ.(9-6) అవతారిక, తి.మొ.(9-6-1)

## ప్రశ్నలు & జవాబులు

**118.** ఈ క్షేత్రానికి సుమారు 5 కి.మీ. దూరంలో _____ సొరంగ మార్గం నుండి అరణ్యవాస సమయంలో లక్కయిల్లు అగ్నికి ఆహుతి అయినప్పుడు పాండవులు తప్పించుకున్నారని ప్రతీతి.

**జ.** ఈ క్షేత్రానికి సుమారు 5 కి.మీ. దూరంలో "ముదికుజ" సొరంగ మార్గం నుండి అరణ్యవాస సమయంలో లక్కయిల్లు అగ్నికి ఆహుతి అయినప్పుడు పాండవులు తప్పించుకున్నారని ప్రతీతి.

**119.** ఈ క్షేత్రానికి ఉన్న మరొక తిరునామమేమిటి?

**జ.** ఈ క్షేత్రానికి ఉన్న మరొక తిరునామము త్రిక్కాకర, వామనక్షేత్రము.

**120.** ఈ క్షేత్రంలో ఒక యోగి స్మృత్యర్థముగా _____ కి కూడా సన్నిధి ఉంది.

**జ.** ఈ క్షేత్రంలో ఒక యోగి స్మృత్యర్థముగా "బ్రహ్మరాక్షసి"కి కూడా సన్నిధి ఉంది.



# తి.మొ.(9-6-2), తి.మొ.(9-6-3)

## ప్రశ్నలు & జవాబులు

**121.** ఆళ్వార్లు "నినైకిలేన్" అనడంలో అంతరార్థం ఏమని స్వామి నమ్బిళ్ళైగారు చెప్తున్నారు ?

**జ.** పరమాత్మ సౌశీల్యగుణమును ఆళ్వార్లు "నినైకిలేన్ = చెప్పలేక పోతున్నాను అంటున్నారు. పరమాత్మ కైంకర్యము చేయించుకుంటే అందులో సౌశీల్యమేముంది ? ఆళ్వార్ల మీద ప్రేమతో పరమాత్మయే ఆళ్వార్ల కైంకర్యము చేసి ఉంటాడు. ఆ విషయాన్ని చెప్పలేని ఆళ్వార్లు పరమాత్మ సౌశీల్యగుణమును చెప్పలేకపోతున్నానని అంటున్నారని స్వామి నమ్బిళ్ళైగారు చెప్తున్నారు.

**122.** తాము నేరుగా కైంకర్యం చేయకపోయినా మాటలోనైనా ( మాటవరుసకైనా ) చేయవద్దా అని ఆళ్వార్లు "ఉనక్కే ఆట్చెయ్యుమ్ నీర్మై" అన్నారు అని స్వామి _____ నిర్వాహం.

**జ.** తాము నేరుగా కైంకర్యం చేయకపోయినా మాటలోనైనా ( మాటవరుసకైనా ) చేయవద్దా ? అని ఆళ్వార్లు "ఉనక్కే ఆట్చెయ్యుమ్ నీర్మై" అన్నారని స్వామి "ఎమ్బార్ల" నిర్వాహం.

**123.** ఆళ్వార్లను పరమాత్మ ఏవిధంగా మోసం చేసాడంటున్నారు ?

**జ.** పరమాత్మ శేష శేషి సంబంధమును ప్రస్తావించి తాను ప్రభువునని చెప్పి ఆళ్వార్ల చేత కైంకర్యము చేయించుకొనుటకనే నెపముతో ఆళ్వార్లు హృదయమున ప్రవేశించి తానే ఆళ్వార్ల కైంకర్యము చేసి ఆళ్వార్లను మోసం చేసాడంటున్నారు.



## తి.మొ.(9-6-4), తి.మొ.(9-6-5)

**ప్రశ్నలు & జవాబులు**

**124.** ఆళ్వార్లు తమను తాము క్షుద్రుడుగా భావిస్తుంటే శ్రియఃపతి _____గా భావిస్తున్నారు.

**జ.** ఆళ్వార్లు తమను తాము క్షుద్రుడుగా భావిస్తుంటే శ్రియఃపతి ఆళ్వార్లను "నిత్యసూరుల కన్నను గొప్ప"గా భావిస్తున్నారు.

**125.** ఆళ్వార్లను అనుభవించిన ఆనందం తిరుక్కాట్కరై అప్పన్ లో ఏ విధంగా కనిపిస్తుంది ?

**జ.** ఆళ్వార్లను అనుభవించిన ఆనందము తిరుక్కాట్కరై అప్పన్లో అనుక్షణము అధికమౌతూ కనిపిస్తుంది. పరమాత్మ యొక్క నల్లని తిరుమేని మరింత నల్లగా, తేజోవంతముగా వృద్ధి చెందుతూ కనిపిస్తుంది. తదనుగుణంగా ఆ క్షేత్రం కూడా మరింత సమృద్ధి చెందుతూ పూదోటలతో అందంగా ఉంది.



# తి.మొ.(9-6-6), తి.మొ.(9-6-7), తి.మొ.(9-6-8)

## ప్రశ్నలు & జవాబులు

**126.** "ఆళ్వార్లు మరల తమ ఆత్మను పొందారు" అని స్వామి ____ చెప్పగా సందేహించిన స్వామి ____ కు.. "కాస్త నిలదొక్కుకోవడం చేత ఆళ్వార్ల ఆత్మ వికసించింది" అని స్వామి _____ వివరించారు.

**జ.** "ఆళ్వార్లు మరల తమ ఆత్మను పొందారు" అని స్వామి పరాశరభట్టరు చెప్పగా సందేహించిన స్వామి నంజీయర్ కు.. "కాస్త నిలదొక్కుకోవడం చేత ఆళ్వార్ల ఆత్మ వికసించింది" అని స్వామి నంబిళ్ళై వివరించారు.

**127.** ఆళ్వార్లకు ఏమి వ్యాధి వచ్చింది ? పాశురపదం ద్వారా వ్రాయండి.

**జ.** ఆళ్వార్లకు "కృష్ణ ప్రేమ" అనే వ్యాధి వచ్చింది. ఈ విషయాన్ని ఆళ్వార్లు "వేట్కై నోయ్" అనే పాశురపదము ద్వారా చెబుతున్నారు.

**128.** ఆళ్వార్ల ఆత్మను పరమాత్మ _______ ను పొందినట్లుగా భావిస్తున్నాడు.

**జ.** ఆళ్వార్ల ఆత్మను పరమాత్మ "అలభ్యలాభము"ను పొందినట్లుగా భావిస్తున్నాడు.

**129.** ఆళ్వార్లు పరమాత్మను ఏ విధంగా పొందారు ? ( రెండు రకాల స్వీకారాలలో ఏది?)

**జ.** ఆళ్వార్లు పరమాత్మను "పరగత స్వీకారము" (మార్జాల కిశోర న్యాయము)గా పొందారు.

**130.** నేటి వ్యాఖ్యానం నుండి మనం ఆచరణపరంగా ఏమి నేర్చుకోవాలి ?

**జ.** నేటి వ్యాఖ్యానం నుండి మనం ఆచరణపరముగా నేర్చుకొనవలసినదేమనగా సర్వకాల సర్వావస్థలలోను భగవద్విషయైక సంభాషణల్లో తప్ప తదితర విషయములను గురించి ఆలోచించకూడదు.



# తి.మొ.(9-6-9), తి.మొ.(9-6-10), తి.మొ.(9-6-11)

## ప్రశ్నలు & జవాబులు

**131.** ఈ "ఉరుకుమాల్" తి.మొ. సేవించిన వారికి కలుగు ఫలితమేమిటి ?
**జ.** ఈ "ఉరుకుమాల్" తి.మొ. సేవించిన వారికి జన్మ నశిస్తుంది. ఎండమావులవంటి సంసార బంధము పూర్తిగా తొలగి శాశ్వతానందప్రదమైన పరమ పదము లభిస్తుంది.

**132.** "తెయ్వ్వారిక్కే" అంటే ఏమిటి ?
**జ.** "తెయ్వ్వారిక్క" అంటే "దేవతాసాగరము" అని అర్థము. శ్రీమన్నారాయణుడు దేవత లందరికీ జన్మస్థానమైనవాడు కాబట్టి ఆళ్వార్లు శ్రీమన్నారాయణుని " తెయ్వ్వారిక్కే" అంటే "దేవతాసాగరము" అని అంటున్నారు.

**133.** ఆళ్వార్లు ఈ సంసారం ఎటువంటిది అన్నారో పాశురపదంతో వ్రాయండి.
**జ.** ఈ సంసారము "కానల్" = ఎండమావి ( మృగతృష్ణిక ) వంటిదని ఆళ్వార్లు అంటున్నారు.

**134.** పరమాత్మ ఆళ్వార్లను ఆరగించాడు ( అనుభవించాడు ), పానము చేస్తున్నాడు అని తెలిపే పాశురపదములేవి ?
**జ.** పరమాత్మ ఆళ్వార్లను ఆరగించాడు ( అనుభవించాడు ) అని తెలిపే పాశురపదము - "ఎన్నై ముఱ్ఱవున్తానుణ్డాన్"(8వ పాశురం), తాను నన్ను పరిపూర్ణముగా పానము చేస్తున్నాడు అని తెలిపే పాశురపదము - "తానెన్నై ముఱ్ఱప్పరుగినాన్" (10వ పాశురం).

**135.** ఆళ్వార్లు "వారిక్కొణ్డు" అనుట ద్వారా ఏమేమి ప్రోగు చేసుకుంటున్నారు ?
**జ.** "వారిక్కొణ్డు" అనుట ద్వారా ఆళ్వారు పరమాత్మకు తాము చేయ దలచుకున్న



# తి.మొ.(9-6-6), తి.మొ.(9-6-7), తి.మొ.(9-6-8)

## ప్రశ్నలు & జవాబులు

**135.** ఆళ్వార్లు "వారిక్కొణ్డు" అనుట ద్వారా ఏమేమి ప్రోగు చేసుకుంటున్నారు ?

**జ.** "వారిక్కొణ్డు" అనుట ద్వారా ఆళ్వార్లు పరమాత్మకు తాము చేయ దలచుకున్న సకలవిధ కైంకర్యములను ప్రోగు చేసుకుంటున్నారని చెప్పుకొన వచ్చును. "వారిక్కొణ్డు" అనుట ద్వారా ఆళ్వార్లు పరమాత్మ యొక్క సకల కల్యాణ గుణములను అనుభవించుటకై ప్రోగు చేసుకుంటున్నారని కూడా చెప్పుకొనవచ్చును.




**తి.మొ.(9-6) ఉరుకుమాల్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=nxwEK3AcL0U&list=PLaXO6I4dXRbkRRQK3yT2qg5OanFqc7RCs&index=6

**తి.మొ.(9-6) ఉరుకుమాల్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbkRRQK3yT2qg5OanFqc7RCs

*1. ఎం కానల్ అగం కజి*వాయ్ । ఇఱై తేరుందు ఇంగి ఇనిద మరుం ।
శెం కానల్ మడనారాయ్ । తిరుమూజి* క్కళత్తు ఱైయుం ॥
కొంగార్ పూం తుజా*య్ ముడి । ఎన్ కుడ కూత్తర్కెన్ తూదాయ్ ।
నుం కాల్ గళ్ ఎన్ తలైమేల్ । కెజు*మీరో నుమరోడే ॥ (2) 3847
2. నుమరోడుం పిరియాదే । నీరుం నుం శేవలుమాయ్ ।
అమర్ కాదల్ కురుకి నంగాళ్ । అణి మూజి* క్కళత్తు ఱైయుం ॥
ఎమరాలుం పజి* ప్పుండు । ఇంగెన్ తమ్మాల్ ఇజి* ప్పుండు ।
తమరోడు అంగు ఉఱైవార్కు । తక్కిలమే కేళీరే ॥
3. తక్కిలమే కేళీర్ గళ్ । తడం పునర్ వాయ్ ఇఱై తేరుం ।
కొక్కి నంగాళ్ కురుకి నంగాళ్ । కుళిర్ మూజి* క్కళత్తు ఱైయుం ॥
శెం కమలత్తు అలర్ పోలుం । కణ్ గై కాల్ శెంగనివాయ్ ।
అ క్కమలత్తు ఇలై పోలుం । తిరుమేని అడి గళుక్కే ॥
4. తిరుమేని అడి గళుక్కు । తీవినై ఏన్ విడుతూదాయ్ ।
తిరుమూజి* క్కళమెన్రుం । శెజు*నగర్ వాయ్ అణి ముగిల్ గాళ్ ॥
తిరుమేని అవర్కు అరుళీర్ । ఎన్రక్కాల్ ఉమ్మైత్తన్ ।
తిరుమేని ఒళి అగర్త్తి । తెళి విశుంబు కడియుమే ॥
5. తెళి విశుంబు కడిదోడి । తీ వళైత్తు మిన్నిలగుం ।
ఒళి ముగిల్ కాళ్ । తిరుమూజి* క్కళత్తు ఱైయుం ఒణ్ శుడర్కు ॥
తెళి విశుంబు తిరునాడా । తీవినై ఏన్ మనత్తు ఱైయుం ।
తుళి వార్గళ్ కుజ*లార్కు । ఎన్ తూదురైత్తల్ శెప్పుమినే ॥
6. తూదురైత్తల్ శెప్పుమిన్ గళ్ । తూ మొజి*వాయ్ వండి నంగాళ్ ।
పోదిరైత్తు మదు నుగరుం । పొజి*ల్ మూజి* క్కళత్తు ఱైయుం ॥
మాదరై తం మార్వగత్తే వైత్తార్కు । ఎన్ వాయ్ మార్ర్తం ।
తూదురైత్తల్ శెప్పదిరేల్ । శుడర్ వళైయుం కలైయుమే ॥
7. శుడర్ వళైయుం కలైయుం కొండు । అరువినై యేన్ తోళ్ తురంద ।
పడర్ పుగజా*న్ । తిరుమూజి* క్కళత్తు ఱైయుం పంగయ క్కణ్ ॥
శుడర్ పవళ వాయనై కండు । ఒరునాళ్ ఓర్ తూయ్ మార్ర్తం ।
పడర్ పొజి*ల్ వాయ్ క్కురుగి నంగాళ్ । ఎనక్కొన్రు పణి ఈరే ॥
8. ఎనక్కొన్రు పణి ఈర్ గళ్ । ఇరుం పొజి*ల్ వాయ్ ఇఱైతేరుందు।
మనక్కు ఇన్బం పడ మేవుం । వండి నంగాళ్ తుంబి గాళ్ ॥
కనక్కొళ్ తిణ్మదిళ్ పుడై శూజ్* । తిరుమూజి* క్కళత్తు ఱైయుం ।
పునక్కొళ్ కాయామేని । పూంతుజా*య్ ముడియార్కే ॥
9. పూంతుజా*య్ ముడియార్కు । పొన్నాజి* కైయార్కు ।
ఏందు నీర్ ఇళం కురుగే । తిరుమూజి* క్కళత్తార్కు ॥
ఏందు పూణ్ ములై పయందు । ఎన్ ఇణై మలర్ కణ్ నీర్ తదుంబ ।
తాం తమ్మై కొండు అగల్ తల్ । తగవన్ ఎన్రెన్రు ఉఱై ఈరే ॥
10. తగవన్ ఎన్రెన్రు ఉఱై ఈర్ గళ్ । తడం పునల్ వాయ్ ఇఱై తేరుందు ।
మిగ ఇన్బం పడమేవుం । మెన్నడైయ అన్నంగాళ్ ॥
మిగ మేని మెలి వెయిది । మేగలైయుం ఈ డజిం*దు । ఎన్
అగమేని ఒజి*యామే । తిరుమూజి* క్కళత్తార్కే ॥

*11. ఒజి*విన్రి తిరుమూజి* క్కళత్తు రైయుం । ఒణ్ శుడరై ।
ఒజి*విల్లా అణి మజ*లై । క్కిళి మొజి*యాళ్ అలర్ట్రియ శొల్ ।
వజు*విల్లా వణ్ కురుగూర్ । చడగోపన్ వాయుందురైత్త ।
అజి*విల్లా ఆయిరత్తి ప్పత్తుం । నోయ్ అరుక్కుమే ॥ (2) 3857

# తి.మొ.(9-7) ఎజ్ఞానల్ పాశురాలు

# తి.మొ.(9-7) అవతారిక, తి.మొ.(9-7-1)

## ప్రశ్నలు & జవాబులు

**136.** ఈ ఒక్క దివ్యదేశం సేవిస్తే ముఖ్యమైన ఆ నాలుగు దివ్యక్షేత్రాలు సేవించినట్లే! ఏ ఏ దివ్యదేశాలు ?

**జ.** పొన్నానాయ్ ( బంగారపుఏనుగు ) గా కీర్తింపబడుచున్న శ్రీసూక్తి నాథన్ వెలసి నట్టి తిరుమూళిక్కళమ్ అనే దివ్యదేశ మొక్కటి సేవిస్తే ముఖ్యమైన
౦౧ : సున్దరబాహు ప్పెరుమాళ్ వెలసి నట్టి దక్షిణ దిక్కున గల తిరుమాలిరుంశోలై,
౦౨ : తిరువేంగడముడైయాన్ వెలసి నట్టి ఉత్తర దిక్కున గల తిరుమల
౦౩ : పెరియప్పెరుమాళ్ ( శ్రీరంగ నాథుడు ) వెలసి నట్టి పడమర దిక్కున గల శ్రీరంగ క్షేత్రము మరియు
౦౪ : శౌరిరాజప్పెరుమాళ్ వెలసి నట్టి తూర్పు దిక్కున గల తిరుక్కణ్ణపురము అనే నాలుగు దివ్యక్షేత్రములు సేవించినట్లేనని స్వామి తిరుమఙ్గైయాళ్వార్ తిరునెడున్దాణ్డకమ్ దివ్య ప్రబంధంలో "తెన్నానాయ్ వడవానాయ్ కుడపాలానాయ్ కుడపాలమతయానాయ్"... అనే పాశురంలో అనుగ్రహించారు.



## తి.మొ.(9-7) అవతారిక, తి.మొ.(9-7-1)

## ప్రశ్నలు & జవాబులు

**137.** ఆళ్వార్లు దూతప్రేషణ చేసిన తి.మొ.లు ఎన్ని ? అవి ఏవి ? ఏ గుణాలు, ఎక్కడెక్కడ ఇత్యాది వివరాలు కూడా వ్రాయండి

**జ.** ఆళ్వార్లు దూతప్రేషణ చేసిన తి.మొ.లు నాలుగు.

తి.మొ.(1-4) అఞ్జిఱైయ లో 'వ్యూహమూర్తి'యొక్క అపరాధ సహత్వ గుణము ను,
తి.మొ.(6-1) వైకల్ లో 67వ దివ్యదేశమైన తిరువణ్వణ్డూర్ నందు వేంచేసి యున్న పామ్బణై అప్పన్ కు మఙ్గళాశాసనం చేస్తూనే 'విభవావతార'మైన రామచంద్రమూర్తి యొక్క ఆర్త రక్షకత్వ గుణమును గుర్తు చేస్తూ
తి.మొ.(6-8) పొన్నులగమ్ లో గత తి.మొ.(6-7) ఉణ్ణుమ్ శోఱుమ్ లో 58 వ దివ్యదేశమైన తిరుక్కోళూర్ నందు వేంచేసి యున్న వైత్తమానిధి స్వామిని చేరాలని ఆశపడి వెళ్ళలేని నిస్సహాయ స్థితిలో ఉన్న పరాఙ్కుశ నాయిక 'పొన్నులగు'లో 'పరవాసుదేవుని'కి మరియు 'అంతర్యామి'కి వారి ఐక్యరస్య గుణమును గుర్తు చేస్తూ
తి.మొ.(9-7) ఎఙ్గానల్ లో 62 వ దివ్యదేశమైన తిరుమూழிక్కళమ్ లో "అర్చామూర్తి'గా వేంచేసి యున్న శ్రీసూక్తినాథన్ యొక్క సౌందర్య - మార్దవ గుణములను గుర్తు చేస్తూ మొత్తంగా పరమాత్మ వేంచేసి ఉన్న పర-వ్యూహ-విభవ-అంతర్యామి-అర్చావతారాలు అన్నింటికీ తమ వ్యథను తెలియచేయమని పక్షులతో దూతప్రేషణ చేసారు ఆళ్వారునాయిక.

**138.** ఈ "ఎఙ్గానల్" తి.మొ.లో మొదటి పాశురంలో ఏ పక్షులతో దూతప్రేషణ చేసారు ?

**జ.** ఈ "ఎఙ్గానల్ " తి.మొ.లో మొదటి పాశురములో ఆళ్వార్లు పరమ పద నాథునికి శెఙ్కాల మడనారాయ్ = ఎఱ్ఱని పాదములుగల భవ్యమైన నార ( సారస ) పక్షులతో దూతప్రేషణ చేసారు.



# <u>తి.మొ.(9-7) అవతారిక, తి.మొ.(9-7-1)</u>

**ప్రశ్నలు & జవాబులు**

**139.** నేటి వ్యాఖ్యానాన్ని అనుసరించి మనం ఆచరణ పర్యంతం అవలంబించ వలసినది ఏమిటి ?

**జ.** నేటి వ్యాఖ్యానము ననుసరించి మనము ఆచరణ పర్యంతము రెండు విషయముల నవలంబించవలెను. అవి :
౦౧ : ఏ ఇద్దరి మధ్య స్పర్ధలు తలెత్తినను ఇరువర్గములు పంతములను - పట్టింపులను ఒక ప్రక్కకు నెట్టి ఒకచోట కూర్చుని మాట్లాడుకుంటే సంబంధ బాంధవ్యాలు తెగిపోకుండా నిలబడతాయన్న విషయాన్ని గ్రహించి ఆచరణ పర్యంతము మనము అవలంబించవలెను.
౦౨ : స్నానాదుల నాచరించి పూలను తలలో ధరించినట్లు ఆచార్య దివ్య తిరువడిని మరియు వారి పరివార తిరువడులను సదా తలపై ధరించ వలెను.

**140.** ఈ తి.మొ.లో ఏ దివ్యదేశానికి మఙ్గళాశాసనం చేస్తున్నారు ? ఆ క్షేత్రానికి ఇతర తిరునామాలు, పెరుమాళ్ళ తిరునామాలు ఏమిటి ?

**జ.** ఈ తి.మొ.లో తిరుమూழிక్కళమ్ అనే దివ్యదేశానికి మఙ్గళాశాసనం చేస్తున్నారు. ఈ క్షేత్రాన్ని లక్ష్మణపురి అని కూడా అంటారు. పెరుమాళ్ళ తిరు నామములు -
౦౧ : శ్రీసూక్తినాథన్ మరియు ౦౨ : అప్పన్



## తి.మొ.(9-7-2), తి.మొ.(9-7-3)

**ప్రశ్నలు & జవాబులు**

**141.** తిరుమూళిక్కళనాథన్ యొక్క తిరుమేని మరియు అవయవాలను ఎలా పోలుస్తున్నారు ?

**జ.** తిరుమూళిక్కళనాథన్ యొక్క తిరుమేనిని కమల పత్రములతో మరియు అవయవాలను ఎఱ్ఱ కలువలతో పోలుస్తున్నారు.

**142.** నేటి పాశురాలలో నాయిక వేటితో దూతప్రేషణ చేస్తున్నారు ?

**జ.** నేటి పాశురములలో రెండవ పాశురమైన "నుమరోడుమ్ పిరియాదే ...." లో నాయిక కుర్రుక పక్షుల ( నీటికోళ్లు ) తో, మూడవ పాశురమైన "తక్కిలమే కేళీర్గళ్..."లో కొక్కిరాయి ( కొంగ )లతో, నాల్గవ పాశురమైన "తిరుమేని యడి గళుక్కు...." లో మేఘములతో దూతప్రేషణ చేస్తున్నారు.

**143.** పరాఙ్కుశ నాయిక ఏ వరుసలో పరమాత్మ అవయవాలను వర్ణించారు ?

**జ.** పరాఙ్కుశ నాయిక తాము ముందుగా ఈడుపడిన పరమాత్మ యొక్క తిరునేత్రములను, తరువాత ఆ స్వామి తమను స్వీకరించగా... స్వామి శ్రీహస్తములను మరియు తదనంతరము తాము ఆశ్రయించిన స్వామి శ్రీపాదములను వర్ణించారు.

**144.** ఎందుకు నాయిక తమను తాము "తీవినైయేన్" అంటున్నారు ?

**జ.** మానసిక దర్శన భాగ్యము ననుగ్రహించిన పరమాత్మ ప్రత్యక్ష దర్శన భాగ్యము ననుగ్రహించకపోవడము వలన, అందరికీ అందుబాటులో ఉండే స్వామి తమకు మాత్రము అందక పోయేసరికి నాయిక తమను తాము "తీవినైయేన్" ( క్రూరమైన పాపాత్ములాలను ) అని అంటున్నారు.



# తి.మొ.(9-7-4), తి.మొ.(9-7-5)

## ప్రశ్నలు & జవాబులు

**141.** తిరుమూఝిక్కళనాథన్ యొక్క తిరుమేని మరియు అవయవాలను ఎలా పోలుస్తున్నారు ?

**జ.** తిరుమూఝిక్కళనాథన్ యొక్క తిరుమేనిని కమల పత్రములతో మరియు అవయవాలను ఎఱ్ఱ కలువలతో పోలుస్తున్నారు.

**142.** నేటి పాశురాలలో నాయిక వేటితో దూతప్రేషణ చేస్తున్నారు ?

**జ.** నేటి పాశురములలో రెండవ పాశురమైన "నుమరోడుమ్ పిరియాదే ...." లో నాయిక కురుక పక్షుల ( నీటికోళ్లు ) తో, మూడవ పాశురమైన "తక్కిలమే కేళీర్గళ్..."లో కొక్కిరాయి ( కొంగ )లతో, నాల్గవ పాశురమైన "తిరుమేని యడి గళుక్కు...." లో మేఘములతో దూతప్రేషణ చేస్తున్నారు.

**143.** పరాఙ్కుశ నాయిక ఏ వరుసలో పరమాత్మ అవయవాలను వర్ణించారు ?

**జ.** పరాఙ్కుశ నాయిక తాము ముందుగా ఈడుపడిన పరమాత్మ యొక్క తిరునేత్రములను, తరువాత ఆ స్వామి తమను స్వీకరించగా... స్వామి శ్రీహస్తములను మరియు తదనంతరము తాము ఆశ్రయించిన స్వామి శ్రీపాదములను వర్ణించారు.

**144.** ఎందుకు నాయిక తమను తాము "తీవినైయేన్" అంటున్నారు ?

**జ.** మానసిక దర్శన భాగ్యము నను[గ్రహించిన పరమాత్మ ప్రత్యక్ష దర్శన భాగ్యము నను[గ్రహించకపోవడము వలన, అందరికీ అందుబాటులో ఉండే స్వామి తమకు మాత్రము అందక పోయేసరికి నాయిక తమను తాము "తీవినైయేన్" ( క్రూరమైన పాపాత్ములాలను ) అని అంటున్నారు.



# తి.మొ.(9-7-6), తి.మొ.(9-7-7), తి.మొ.(9-7-8)

## ప్రశ్నలు & జవాబులు

**145.** ఆచార్యులతో మాట్లాడేటప్పుడు ఎలా మాట్లాడాలి ?

**జ.** ఆచార్యులతో మాట్లాడేటప్పుడు మనము వంగి వినయముగా నోటికి చేతిని అడ్డుపెట్టుకుని మర్యాద పూర్వకముగా మాట్లాడాలి.

**146.** ఆరవ పాశురంలో ఎవరిని దూతలుగా పంపుతున్నారు? ఎందుకు?

**జ.** ఆళ్వార్లు ఆరవ పాశురములో తుమ్మెదలను దూతలుగా పంపుతున్నారు. వాటి మధురమైన ఝుంకారము విని, వాటికి వశపడిన ఆ పరమాత్మ తన ననుగ్రహించవచ్చునని ఆళ్వార్ల నమ్మకము.

**147.** తిరుమూళ్లిక్కళనాథన్ తమ నుండి ఏమి అపహరించుకుపోయారని చెప్తున్నారు నాయిక? ఎవరితో చెప్తున్నారు?

**జ.** తిరుమూళ్లిక్కళనాథన్ తమ నుండి ప్రకాశవంతమైన తమ కంకణములను, వస్త్రములను అపహరించుకు పోయారని నాయిక నీటికోళ్లతో చెప్తున్నారు.

**148.** నాయికకు ఏమి బెంగలున్నాయి ? ఏ బెంగ తీరిందని, ఎవరితో చెప్తున్నారు ?

**జ.** నాయికకు రెండే రెండు బెంగలున్నాయి. అవి -
౦౧ : తాము పరమాత్మను కలుస్తానో లేదోననియును,
౦౨ : స్వామికి ఎవరు ఏ అవద్యము తలపెడతారోననే రెండు బెంగలున్నాయి.
ఎత్తైన ప్రాకార పరివేష్టితంబైన నగర సౌందర్యమును చూచి స్వామి రక్షణకు తమకున్న బెంగ తీరిపోందని నాయిక తుమ్మెదలతో చెప్తున్నారు.



# తి.మొ.(9-7-6), తి.మొ.(9-7-7), తి.మొ.(9-7-8)

## ప్రశ్నలు & జవాబులు

**149.** ఈ "ఎఙ్గానల్" తి.మొ.లో లక్ష్మీదేవిని గురించి ప్రస్తావించిన పాశురమేది? పాశుర పదం కూడా వ్రాయండి.

**జ.** ఈ "ఎఙ్గానల్" తి.మొ.లో ఆళ్వార్లు లక్ష్మీదేవిని గురించి ఆరవ పాశురమైన తూదురైత్తల్ శెప్పుమిన్గళ్ లో "మాదరై తమ్ మార్బగత్తే" అనే పాశురపదముతో ప్రస్తావించారు.

**150.** నేటి వ్యాఖ్యానపరంగా మనం అనుష్ఠాన పర్యంతం అవలంబించవలసినది ఏమిటి ?

**జ.** నేటి వ్యాఖ్యానపరముగా మనము అనుష్ఠాన పర్యంతము అవలంబించ వలసినవి రెండు. అవి-

౦౧ : పరమాత్మకు మనలను దగ్గర చేసేవారు మనకన్నను చిన్న వారైనను, పెద్దవారైనను గౌరవించ వలెను.

౦౨ : ఆచార్యుల వద్ద శ్రీసూక్తులు వినేటప్పుడు మోచేతులు మోకాళ్ళకు తగిలే విధముగా వంగి వినాలి.



## తి.మొ.(9-7-9), తి.మొ.(9-7-10), తి.మొ.(9-7-11)

### ప్రశ్నలు & జవాబులు

**151.** పరమాత్మ నుండి ఎన్నటికీ ఎడబాయకుండా ఉండాలంటే ఏమి చెయ్యాలి ?

**జ.** పరమాత్మ నుండి ఎన్నటికీ ఎడబాయకుండా ఉండాలంటే పరాఙ్కుశ నాయిక అనుగ్రహించిన ఎఙ్గానల్ పాశురములను అనుసంధించాలి.

**152.** పరాఙ్కుశనాయిక ఎందుకు తమ తిరునేత్రములను పుష్పద్వయంతో పోలుస్తూ ప్రశంసిస్తున్నారు ?

**జ.** పరమాత్మ పరాఙ్కుశనాయికతో సంశ్లేషించిన సమయమున నాయిక తిరునేత్రములను జంట పుష్పములతో పోల్చి ప్రశంసించిన విషయము జ్ఞప్తికి వచ్చి నాయిక తమ తిరునేత్రములను పుష్పద్వయముతో పోలుస్తూ ప్రశంసిస్తున్నారు.

**153.** నాయిక ఈ తి.మొ.లో ఏ ఏ పాశురాలలో కురుకపక్షులతో దూతప్రేషణ చేసారు ?

**జ.** నాయిక ఎఙ్గానల్ తి.మొ.లో ( 2 - 3 - 7 - 9 ) పాశురములలో కురుక పక్షులతో దూతప్రేషణ చేసారు.

**154.** 10వ పాశురంలో _____ తో రాయబారం పంపించారు.

**జ.** 10వ పాశురంలో హంసలతో రాయబారం పంపించారు.

**తి.మొ.(9-7) ఎఙ్గానల్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=1xsExG8Auh0&list=PLaXO6I4dXRbnf_jkVHVCPTDMM73HvWXfn&index=6

**తి.మొ.(9-7) ఎఙ్గానల్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnf_jkVHVCPTDMM73HvWXfn



# తి.మొ.(9-8) అఱుక్కుమ్ పాశురాలు

*1. అరుక్కుం వినై ఆయిన । ఆగత్తు అవనై ।
నిరుత్తు మనత్తు ఒన్రియ । శింద్దై ఇనార్కు ॥
వెరి త్తణ్ మలర్ చ్చోలై గళ్ శూజ్* । తిరునావాయ్ ।
కురుక్కుం వగై ఉండు కొలో । కొడియేర్కే ॥ (2) 3858

2. కొడి ఏరిడై । క్కోగన్ అగత్తవళ్ కేళ్వన్ ।
వడి వేల్ తగడం కణ్ । మడప్పు ఇన్నై మణాలన్ ॥
నెడియాన్ ఉఱై శోలై గళ్ శూజ్* । తిరు నావాయ్ ।
అడియేన్ అణుగ ప్పెరునాళ్ । యవైకొలో ॥

3. ఎవై కొళ్ అణుగ ప్పెరునాళ్ । ఎన్రు ఎప్పోదుం ।
కవైయిల్ మనం ఇన్రి । కణ్ణీర్ గళ్ కల్ ఉజు*వన్ ॥
నవైయిల్ తిరునారణన్ శేర్ । తిరునావాయ్ ।
అవై యుళ్ పుగలావదు । ఓర్ నాళ్ అరియేనే ॥

4. నాళేల్ అరియేన్ । ఎనక్కు ఉళ్ళన । నానుం
మీళా అడిమై । ప్పణి శెయ్య ప్పుగుందేన్ ॥
నీళాల్ మరల్ శోలై గళ్ శూజ్* । తిరు నావాయ్ ।
వాళేయ్ తడం కణ్ । మడ ప్పిన్నై మణాలా ॥

5. మణాళన్ మలర్ మంగైక్కుం । మణ్ మడందైక్కుం ।
కణ్ణాళన్ । ఉలగత్తు ఉయిర్ దేవర్ గట్కెల్లాం ॥
విణ్ణాళన్ విరుంబి ఉఱైయుం । తిరు నావాయ్ ।
కణ్ణార కళిక్కు ఇన్రదు । ఇంగెన్రు కొల్ కండే ॥

6. కణ్డే కళిక్కిన్రదు । ఇంగెన్రు కొల్ కణ్ గళ్ ।
తొండే ఉనక్కాయ్ ఒజిం*దేన్ । తురి శిన్రి ॥
వండార్ మలర్ శోలై గళ్ శూజ్* । తిరు నావాయ్ ।
కొండే ఉఱైగిన్ర । ఎం కోవలర్ కోవే ॥

7. కోవాగియ । మావలియై నిలం కొండాయ్ ।
దేవాశురం శెర్ర్రవనే । తిరుమాలే ॥
నావా యుఱై గిన్ర । ఎన్ నారణ నంబీ ।
ఆవా అడియాన్ । ఇవన్ ఎన్రు అరుళాయే ॥

8. అరుళా దొజి*వాయ్ । అరుళ్ శెయిదు । అడియేనై
పొరుళాక్కి । ఉన్ పొన్ అడిక్కీజ్* పుగవై ప్పాయ్ ॥
మరుళే ఇన్రి । ఉన్నై ఎన్నెంజ తిరుత్తుం ।
తెరుళేతరు । తెన్ తిరునావా ఎన్ తేవే ॥

9. దేవర్ మునివర్కు । ఎన్రుం కాండర్కు అరియన్ ।
మూవర్ ముదల్ వన్ । ఒరు మూ ఉలగాళి ॥
దేవన్ విరుంబి ఉఱైయుం । తిరు నావాయ్ ।
యావర్ అణుగ ప్పెరువార్ । ఇని అందో ॥

10. అందో అణుగ ప్పెరునాళ్ । ఎన్రు ఎప్పోదుం ।
శింద్దై కలంగి । తిరుమాలెన్ర్ అజై*ప్పన్ ॥
కొందార్ మలర్ చోలైగళ్ శూజ్* । తిరునావాయ్ ।
వందే ఉఱై గిన్ర । ఎమ్మా మణి వణ్ణా॥

*11. వణ్ణం మణిమాడ । నన్నావా ఉళ్ళానై ।
తిణ్ణం మదిళ్ । తెన్ కురుగూర్ చడగోపన్ ॥
పణ్ణార్ తమిజ్* । ఆయిరత్తి ప్పత్తుం వల్లార్ ।
మణ్ణాండు । మణం కమజ్* వర్ మల్లిక్తైయే ॥ (2) 3868

# తి.మొ.(9-8) అవతారిక, తి.మొ.(9-8-1), తి.మొ.(9-8-2)

## ప్రశ్నలు & జవాబులు

**155.** లక్ష్మణుని సేవ కంటే ఆళ్వార్ల కైంకర్యమే గొప్పా ? ఎందుకు ?

**జ.** లక్ష్మణ స్వామి సీతారాముల కైంకర్యము చెయ్యాలని అనుకుంటే ఆళ్వార్లు శ్రీ భూ నీళా సమేతుడైన శ్రీమన్నారాయణుని కైంకర్యము చెయ్యాలని అనుకున్నారు గనుక లక్ష్మణుని సేవ కంటే ఆళ్వార్ల కైంకర్యమే గొప్ప.

**156.** ఒక్కొక్క పాపానికి ఒక్కొక్క ప్రాయశ్చిత్తం చేయవలసిన అవసరం లేకుండా అన్ని పాపాలను ఒకేసారి పోగొట్టేది ఎవరు ?

**జ.** ఒక్కొక్క పాపానికి ఒక్కొక్క ప్రాయశ్చిత్తం చేయవలసిన అవసరం లేకుండా అన్ని పాపాలను ఒకేసారి పోగొట్టేది తిరునావాయ్ దివ్య దేశమున వెలసియున్న "తిరునావాయ్ ముకుందన్".

**157.** ఈ తి.మొ.కి ఉన్న ఇంకో పేరు ఏమిటి? ఎందుకు ?

**జ.** ఈ తి.మొ.కి ఉన్న ఇంకొక పేరు "పెరియ ముదలియార్ తిరువాయ్మొழி" లేక "ఆళవందార్ల తిరువాయ్మొழி". స్వామి ఆళవందార్లు ప్రాప్య త్వర కలిగి యుండి నిత్యము అఱుక్కుమ్వినై పాశురముల అనుసంధానము చేయు చుండుట వలన ఈ తి.మొ.ని ఈ పేర్లతో కూడా పిలుస్తారు.



# తి.మొ.(9-8) అవతారిక, తి.మొ.(9-8-1), తి.మొ.(9-8-2)

## ప్రశ్నలు & జవాబులు

**158.** నేటి వ్యాఖ్యానాన్ని అనుసరించి యెమ్బెరుమానార్లు ఎందుకు ఆశ్చర్య పోయారు ?

**జ.** నేటి వ్యాఖ్యానాన్ని అనుసరించి తిరునావాయ్ దివ్య దేశములో కుఱుక్కుమ్ (=దగ్గర) అన్న పద ప్రయోగము (ప్రాంతీయ వాడుక భాష)ను విని యెమ్బెరుమానార్లు ఈ కుఱుక్కుమ్ అన్న పద ప్రయోగము నమ్మాళ్వార్లు విరచించిన అఱుక్కుమ్వినై పాశురములలో ఉందని ఆశ్చర్య పోయారు.

**159.** తిరునావాయ్ దివ్యక్షేత్రంలోని పెరుమాళ్ళ తాయార్ల తిరునామాలు వ్రాయండి.

**జ.** తిరునావాయ్ దివ్యక్షేత్రంలోని పెరుమాళ్ళ పేరు నారాయణన్ ( మూల మూర్తి ), ఉత్సవ ప్పెరుమాళ్ పేరు తిరునావాయ్ ముకుందన్ మరియు తాయార్ల తిరునామము మలర్మంగైనాచ్చియార్.



## తి.మొ.(9-8-3), తి.మొ.(9-8-4)

**ప్రశ్నలు & జవాబులు**

**160.** ఆరవ పాశురంలో పరమాత్మను ఏమని సంభోదిస్తున్నారు ?

**జ.** ఆరవ పాశురములో ఆళ్వార్లు పరమాత్మను "ఎం కోవలర్కోవే = నాకును - గోపిలకులకును నాయకుడవైనవాడా!" అని సంభోదిస్తున్నారు.

**161.** 3,4,5 పాశురాలలో ఏఏ తాయార్లను గురించి ప్రస్తావించారు?

**జ.** ఆళ్వార్లు 3,4,5 పాశురములలో శ్రీదేవి, నీళాదేవి మరియు భూదేవి తాయార్లను గురించి క్రమముగా ప్రస్తావించారు.

**162.** "తురిశిన్ఱి" అంటే ఏమిటి?

**జ.** "తురిశిన్ఱి" అంటే "విషయాంతర సంబంధము లేకుండా" అని అర్థము. ఆళ్వార్లు విషయాంతర సంబంధము లేకుండా పరమాత్మ శ్రీచరణాబ్జ యుగళి యందే మనస్సును లగ్నము చేస్తున్నానని చెబుతున్న సందర్భములో "తురిశిన్ఱి" అను పద ప్రయోగము చేసారు.



## తి.మొ.(9-8-5), తి.మొ.(9-8-6)

## ప్రశ్నలు & జవాబులు

**163.** "కవైయిల్ మనమిన్టి" అంటే ఏమిటి?

**జ.** "కవైయిల్ మనమిన్టి" అంటే "ఏకాగ్రచిత్తముతో పరమాత్మను సదా స్మరించుట" అని అర్థము.

**164.** "నవైయిల్ " అనుట ద్వారా పరమాత్మకు _____ అనే దోషం లేదంటున్నారు ఆళ్వార్లు.

**జ.** "నవైయిల్" అనుట ద్వారా పరమాత్మకు దుర్లభత్వము అనే దోషం లేదంటున్నారు ఆళ్వార్లు.



## తి.మొ.(9-8-7), తి.మొ.(9-8-8), తి.మొ.(9-8-9)

### ప్రశ్నలు & జవాబులు

**165.** "అడియేన్" అని ఎందుకు అనాలి ?

**జ.** పరమాత్మకు - చేతనునకు మధ్యగల శేషశేషి సంబంధమును పరమాత్మకు గుర్తు చేయుటకును, చేతనుడు విస్మరించకుండా యుండుటకును "అడియేన్" అని పదే పదే అనుకుంటూ ఉండాలి.

**166.** "పొరుళ్" అంటే ఏమిటి ?

**జ.** "పొరుళ్" అంటే "అర్థము(money)", "అర్ధము(meaning)" లేక "వస్తువు" అని అర్థములు. ఆళ్వార్లు తమను ఒక అచేతన వస్తువుగానైనను చేసుకొని పరమాత్మ పాదముల చెంత చేర్చుకొనమని ప్రార్థిస్తున్న సందర్భములో "పొరుళ్" అనే పద ప్రయోగం చేసారు.

**167.** దానం చేసేటప్పుడు ఎలా చెయ్యాలి ?

**జ.** నాది అనే భావాన్ని విడచి పెట్టి, సంపదలను ప్రసాదించిన పరమాత్మయే తన చేత సద్వినియోగము చేయిస్తున్నాడనే భావము గలిగి దానము చెయ్యాలి.

**168.** ఏడవ పాశురంలో ఆళ్వార్లు తమను స్వామి ఎలా తలచి అనుగ్రహించాలంటున్నారు ?

**జ.** ఏడవ పాశురములో ఆళ్వార్లు తమను స్వామి దాసునిగా తలచి అనుగ్రహించాలంటున్నారు.



# [తి.మొ.(9-8-10), తి.మొ.(9-8-11)]

## ప్రశ్నలు & జవాబులు

**169.** మనం క్రింద పడితే అమ్మా ! అంటాము, మరి ఆళ్వార్లు ఏమంటారు ?

**జ.** మనం క్రింద పడితే "అమ్మా !" అంటాము. కానీ ఆళ్వార్లు "తిరుమాలే" అంటూ పరమాత్మనే పిలుస్తారు.

**170.** ఇంతకూ ఆ పరమాత్మను పొందే ఆ భాగ్యవంతులు ఎవరై ఉంటారు ? (ఫలశ్రుతి)

**జ.** చేతనులు నమ్మాళ్వార్లు అనుగ్రహించిన "అఱుక్కుమ్వినై" అనే తి. మొ. అనుసంధానము చేసినట్లైతే వారు ఈ లీలావిభూతిలో శ్రీవైష్ణవ సంపదను అనుభవించడమే కాక సమస్త గంధములను అనగా ఇహలోక సౌఖ్యములను మరియు సర్వగంధుడైన సర్వేశ్వరుని అనుభవించెదరు.

**171.** నిత్యసూరులు కంటే గొప్పవారు ఎవరు ?

**జ.** నిత్యవిభూతిలో అనవరతము కైంకర్యము చేసుకునే నిత్యసూరులు కంటే త్రిగుణాత్మకమైన లీలావిభూతిలో భగవదనుభూతి కలిగినవారే గొప్పవారని చెప్ప వచ్చును.



## [తి.మొ.(9-8-10), తి.మొ.(9-8-11)]

## ప్రశ్నలు & జవాబులు

**172.** తిరునావాయ్ కి ప్రాకారాలు ఎందుకు లేవు ? తిరునగరికి ఎందుకున్నాయి ?

**జ.** ఆళ్వార్ల చూపులే రక్షణగా ఉండడము వలన తిరునావాయ్ కి ప్రాకారములు లేవు. పరమాత్మ సొత్తైన ఆళ్వార్లుండుట వలన వారికి రక్షణగా తిరునగరికి ప్రాకారములున్నాయి.

**173.** నేటి వ్యాఖ్యానపరంగా మనం ఆచరణ పర్యంతం ఏమి అవలంభించాలి ?

**జ.** మనకు ఎటువంటి కష్ట మొచ్చినను పరమాత్మను నిందించకూడదు. ఆ పరమాత్మ సన్నిధిలోనే మన బాధను విన్నవించుకొనవలెనను విషయమును నేటి వ్యాఖ్యానపరముగా మనము ఆచరణ పర్యంతము అవలంబించాలి.

**తి.మొ.(9-8) అఱుక్కుమ్ వినైపాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=QC4IMXdyG1M&list=PLaXO6I4dXRbkXDGIaYSseeG7swSiM72HS&index=6

**తి.మొ.(9-8) అఱుక్కుమ్ వినై పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbkXDGIaYSseeG7swSiM72HS



*1. మల్లికై  కమజ్* తెన్రల్ ఈరుమాలో । వణ్ కురింజి ఇశై తవరు మాలో ।
శెల్ కదిర్ మాలైయుం మయక్కు మాలో । శెక్కర్ నల్ మేగంగళ్  శిదైక్కు మాలో ॥
అల్లియం తామరై కణ్ణ నెమ్మాన్ । ఆయర్ గళ్ ఏర్ అరియేరు ఎమ్మాయోన్ ।
పుల్లియ ములైగళుం తోళుం కొండు । పుగలిడం అరి గిలం తమియ మాలో ॥ (2) 3869

2. పుగలిడం అరి గిలం తమియ మాలో । పులంబురు మణి తెన్రల్ అంబలాలో ।
పగలడు మాలై వణ్ శాందమాలో । పంజమం ముల్లై తణ్ వాడై యాలో ॥
అగలిడం పడైత్తిడందు ఉండు ఉమిజం*ద అళందు । ఎంగు మళిక్కిన్ర ఆయన్ మాయోన్।
ఇగలిడత్త అశురర్ గళ్ కూర్త్తం వారాన్ । ఇనిఇరుందు ఎన్నుయిర్ కాక్కు మారెన్ ॥

3. ఇని ఇరుందు ఎన్ ఉయిర్ కాక్కు మారెన్ । ఇణై ములై నముగ నుణ్ ఇడై నుడంగ ।
తుని ఇరుం కలవి శెయిదాగం తోయిందు । తురందు ఎమ్మై ఇట్టగల్ కణ్ణన్ కళ్వన్ ॥
తని ఇళం శింగం ఎమ్మాయన్ వారాన్ । తామరై క్కణ్ణుం శెవ్వాయుం । నీల
ప్పనిఇరుం కుజ*ల్ గళుం నాంగు తోళుం । పావియేన్ మనత్తేన్ ఇన్ తీరుమాలో ॥ 3871

4. పావియేన్ మనత్తేన్ ఇన్ తీరుమాలో । వాడై తణ్ వాడై ఎవ్వాడై ఆలో ।
మేవు తణ్ మదియం వెం మదియ మాలో । మెన్మలర్ పళ్ళి వెం పళ్ళి ఆలో ॥
తూవి అం పుళ్ళుడై దెయివ వండు । తుదెంద ఎం పెణ్మై అం పూవిదాలో ।
ఆవి ఇన్ వరమల్ల వగై గళాలో । యాముడై నెంజముం తుణై అన్రాలో ॥ 3872

5. యాముడై నెంజముం తుణై అన్రాలో । ఆ పుగు మాలైయుం  ఆగిన్రాలో ।
యాముడై ఆయన్రన్ మనం కల్లాలో । అవనుడై తీంగుజ*ల్ ఈరుమాలో ॥
యాముడై తుణై ఎన్నుం తోజి* మారుం । ఎమ్మిల్ మున్ అవనుక్కుం ఆయ్ వరాలో ।
యాముడై ఆరుయిర్ కాక్కుమారెన్ । అవనుడై అరుళ్ పెరుం బోదు అరిదే ॥ 3873

6. అవనుడై అరుళ్ పెరుం బోదు అరిదాల్ । అవ్వరుళ్ అల్లన అరుళు మల్ల ।
అవన్ అరుళ్ పెరుమళ వావి నిల్లాదు । అడు పగల్ మాలైయుం నెంజుం కాణేన్ ॥
శివ నొడు పిరమన్ వణ్ తిరు మడంద్దై । శేర్ తిరు ఆగం ఎమ్మావి ఈరుం ।
ఎవం ఇని ప్పుగుం ఇడ మెవం శెయిగేనో । ఆరుక్కెన్ శొల్లుగేన్ అన్నై మీర్ గాళ్ ॥ 3874

7. ఆరుక్కెన్ శొల్లుగేన్ అన్నై మీర్ గాళ్ । ఆళ్ ఉయిర్ అళవన్రు ఇక్కూర్ తణ్ వాడై ।
కారొక్కు మేని నం కణ్ణన్ కళ్వం । కవరంద అత్తని నెంజం అవంగణ అహ్ దే ॥
శీరుర్త్త అగిర్ పుగై యాజ్* నరంబు । పంజమం తణ్ పశుం శాంద అణైందు ।
పోరుర్త్త వాడై తణ్ మల్లిగై ప్పూ । ప్పుదు మణ ముగందు కొండు ఎరియుమాలో ॥ 3875

8. పుదు మణ ముగందు కొండు ఎరియు మాలో । పొంగిళ వాడై పున్ శెక్కరాలో ।
అదు మణందు అగన్రనం కణ్ణన్ కళ్వం । కణ్ణనిర్ కొడిదిని అదనిల్ ఉంబర్ ॥
మదుమణ మల్లిగై మందక్కోవై । వణ్ పశుం శాందినిల్ పంజమం వైత్తు ।
అదు మణంది ఇన్నరుళాయ్ చియర్కై । ఊదుమత్తు ఈంగుజ*ర్కై ఉయ్యేన్ నాన్ ॥ 3876

9. ఊదుమత్తు ఈంగుజ*ర్కై ఉయ్యేన్ నాన్ । అదు మొజిం* దిడై ఇడై తన్ శెయికోల ।
తూదు శెయ్ కణ్ గళ్ కొండు ఒన్రు పేశి । యూ మొజి* ఇశై గళ్ కొండొన్రు నోక్కి ॥
పేదురు ముగం శెయిదు నొందు నొందు । పేదై నెంజ అరవర ప్పాడుం పాట్టై ।
యాదు మెన్రు అరిగిలం అమ్మ వమ్మ । మాలై యుం వందదు మాయన్ వారాన్ ॥ 3877

10. మాలై యుం వందదు మాయన్ వారాన్ । మామణి పులంబ వల్లేర్ అణైంద ।
కోల నల్ నాగుగళ్ ఉగళు మాలో । కొడి ఎన కుజ*ల్ గళుం కుజ*రు మాలో ॥
వాళొళి వళర్ ముల్లై క్కరు ముగై గళ్ । మల్లిగై అలంబి వండాలు మాలో ।
వేలై యుం విశుంబిల్ విణ్ అలరు మాలో । ఎన్ శొల్లి ఉయివన్ ఇంగవనై విట్టే ॥  3878

*11. అవనై విట్టగన్రు ఉయి రార్త్త గిల్లా । అణి ఇజై* ఆయిచ్చియర్ మాలై ప్పూశల్ ।
అవనై విట్టగల్వ దర్కై ఇరంగి । అణి కురుగూర్ శడగోపన్ మారన్ ॥
అవని ఉండు ఉమిజం* ద  వన్ మేల్ ఉరైత్త । ఆయిరత్తుళ్ ఇవై పత్తుం కొండు ।
అవని ఉళ్ అలర్త్త నిన్రు ఉయిమిన్ తొండీర్ । అచ్చొన్న మాలై నణ్ణి త్తొజు*దే ॥ (2)  3879

# తి.మొ.(9-9) మల్లికై పాశురాలు

# తి.మొ.(9-9) అవతారిక, తి.మొ.(9-9-1), తి.మొ.(9-9-2)

## ప్రశ్నలు & జవాబులు

**174.** "మల్లికై" తి.మొ.కి ఉన్న మరొక పేరేమిటి ?

**జ.** "మల్లికై" తి.మొ.కి ఉన్న మరొక పేరు "మాలైపూశల్" (సంధ్యాకాలపు పోరాటం)

**175.** ఆ పేరుకు అర్ధం ఏమిటి ? ఎవరు ఎవరితో అన్నారు? యెమ్బెరుమానార్లు ఏమన్నారు ?

**జ.** " మల్లికై " అంటే " సంధ్యా సమయములో కలిగే విరహవేదన " అని అర్ధము. ఈ మాట "పెత్తి" అనే నంజీయర్ గారి శిష్యులు "నంబి తిరువరంగ నారాయణ దాసన్" అనే నంబిళ్ళై గారి శిష్యులతో అన్నారు. దానికి "గతమంతా కష్టాన్ని అనుభవించిన పరాఙ్కుశనాయికకు రాత్రంతా బాధపడగలిగే స్థితి లేనందున ఒక్క సంధ్యా సమయమున గోపికలు పడ్డ విరహ వేదన నంతటిని పరాఙ్కుశ నాయిక ఒక్కరే అనుభవించారు" అని యెమ్బెరుమానార్లు అన్నారు.

**176.** అంతమంది పడ్డ బాధను, ఆళ్వారునాయిక ఒక్కరే పడుతున్నారు ! ఏమి బాధ ? ఎవరందరూ ?

**జ.** అయోధ్యను వదలి పదునాలుగేండ్లు వనవాసమున కేగిన రామచంద్రునికి దూరమైన అయోధ్యాపురవాసులందరు ఎంత బాధ పడ్డారో, వ్రేపల్లెలో గోధూళి వేళ గోపికలు కృష్ణ పరమాత్మ కొఱకు ఎంత విరహ వేదన ననుభవించారో, అంత బాధను ఆళ్వారునాయిక ఒక్కరే పడుతున్నారు.



# తి.మొ.(9-9) అవతారిక, తి.మొ.(9-9-1), తి.మొ.(9-9-2)

## ప్రశ్నలు & జవాబులు

**177.** ఈ తి.మొ.లో మొదటి పాశురంలో నాయికను ఏమేమి బాధిస్తున్నాయి ?

**జ.** ఈ తి.మొ.లో మొదటి పాశురములో నాయికను మల్లెపూల పరిమళమును మోసుకొని వస్తున్న మలయమారుతము, కుఱింజి రాగము, సంధ్యాసమయము, ఎఱ్ఱని మేఘమాలిక బాధిస్తున్నాయి.

**178.** రెండవ పాశురంలో ఏమి బాధిస్తున్నాయి ?

**జ.** రెండవ పాశురములో గోధూళి వేళ పచ్చిక మేసి వెనుతిరిగి వస్తున్న ఎద్దుల మెడలలో కట్టబడిన గంటల గణగణలు, దూరము నుండి వస్తున్న శ్రీకృష్ణుని వేణు నాదము, శ్రీకృష్ణుని తిరుమేనికి అలదుకున్న చందన పరిమళమును, మొల్లపూల పరిమళమును మోసుకొని వస్తున్న గాలులు, పంచమస్వరములు పరాఙ్కుశనాయికను బాధిస్తున్నాయి.



## తి.మొ.(9-9-3), తి.మొ.(9-9-4), తి.మొ.(9-9-5)

### ప్రశ్నలు & జవాబులు

**179.** నాయిక ఎందుకు కృష్ణయ్యని "ఇళమ్ శింగమ్" అంటున్నారు ?

**జ.** పరాఙ్ముఖ నాయికతో కలయిక తనకే లాభమన్నట్లు శ్రీకృష్ణపరమాత్మ నాయికను కలసి నప్పుడు లేత సింహపు పిల్లవలె మెఱిసిపోతూ ఠీవిగా కనిపిస్తాడని నాయిక కృష్ణయ్యని "ఇళమ్ శింగమ్" అంటున్నారు.

**180.** ఎందుకు నాయిక తమను తాము "పావియేన్" పాపాత్మురాలిని అంటున్నారు ?

**జ.** మనోవల్లభుడైన కృష్ణ పరమాత్మ కలయికలో మాధుర్యమును, ఆతడు దూరమైన సమయములో మరువ లేక అదే తన పాపముగా భావించిన నాయిక తమను తాము "పావియేన్" పాపాత్మురాలిని అంటున్నారు.

**181.** నాలుగవ పాశురంలో నాయిక తమను ఏమేమి బాధిస్తున్నాయంటున్నారు ?

**జ.** నాలుగవ పాశురములో నాయిక తమను చల్లని ఉత్తరపు గాలులు వేడిగా సోకుతూ, చల్లని వెన్నెలలు కురిపించే చంద్రుడు మంటలు రేపుతూ, మెత్తని పూలపాన్పు ముండ్ల పాన్పుగా మారుతూ బాధిస్తున్నాయంటున్నారు.

**182.** ఏమి జరిగితే తమ ప్రాణాలతో పాటు చెలులను కూడా కాపాడవచ్చు అంటున్నారు నాయిక ?

**జ.** ఒక్కసారి పరమాత్మ దర్శన మిచ్చి అనుగ్రహించినట్లైతే తమ ప్రాణములతో పాటు తమకన్నా ముందే తమ బాధను చూసి మూర్ఛిల్లిన చెలులను కూడా కాపాడవచ్చునని పరాఙ్ముఖ నాయిక అంటున్నారు.



## తి.మొ.(9-9-6), తి.మొ.(9-9-7), తి.మొ.(9-9-8)

### ప్రశ్నలు & జవాబులు

**183.** పరమాత్మను విడచి నాయిక పడుతున్న వేదనకు తోడు ... మిగిలినవన్నీ ఒక ఎత్తు ! అది ఒక్కటే ఒక ఎత్తు వలె బాధిస్తుంది !! ఏమిటది ?

**జ.** పరమాత్మను విడచి నాయిక పడుతున్న వేదనకు తోడు ... మిగిలినవన్నీ ఒక ఎత్తు ! "వేణుగాన మొక్కటే" ఒక ఎత్తు వలె బాధిస్తుంది.

**184.** ఆరవ పాశురంలో శ్రియఃపతి యొక్క ఏ గుణమును ప్రస్తుతించారు ?

**జ.** ఆరవ పాశురంలో శ్రియఃపతి యొక్క "సౌశీల్య గుణము"ను ప్రస్తుతించారు.

**185.** "అన్నైమీర్ గాళ్" అంటే ఏమిటి ? అంతరార్ధమేమిటి ?

**జ.** "అన్నైమీర్ గాళ్" అంటే తల్లులారా ! అని సామాన్యార్ధము. "ఉపాయ అధ్యవసాయము కలిగి యున్న స్థితి" అని అంతరార్ధము.

**186.** ఏడవ పాశురంలో నాయిక తమను ఏమేమి బాధిస్తున్నాయంటున్నారు ?

**జ.** ఏడవ పాశురంలో నాయిక క్రూరమైన చల్లని ఉత్తరపు గాలులు, వీణానాదము, కురవడానికి సిద్ధంగా ఉన్న కృష్ణ మేఘములు, పరిమళ భరితమైన అగరువత్తుల ధూపము, చల్లని చందనపు పరిమళమును మోసుకొని వస్తున్న గాలులు తమను బాధిస్తున్నాయంటున్నారు.



## [తి.మొ.(9-9-9), తి.మొ.(9-9-10), తి.మొ.(9-9-11)]

## ప్రశ్నలు & జవాబులు

**187.** మురళీకృష్ణుడు వేణుగానం చేస్తూ మధ్యలో ఏమి చేస్తున్నాడు ?

**జ.** మురళీకృష్ణుడు వేణుగానం చేస్తూ మధ్య మధ్యలో రసవత్తర సరస సల్లాపములాడుతూ, చిలిపి చేష్టితములు, మాయ చేష్టితములు, అమాయకపు చేష్టితములు చేస్తూ, కనులతోనే హావ భావ ప్రకటన చేస్తున్నాడు.

**188.** వేణుగానం ఎందుకు చేస్తున్నాడు ?

**జ.** వనసీమలో మేతకై వెళ్ళిన పసువులను వెనుకకు రప్పించేందుకు, తనను చేరుకునేందుకు ఎదురు చూస్తున్న గోపికలకు సంకేతముగా, వనసీమ నుండి వెనుదిరిగి యింటికి వస్తున్నట్లు గోకులములో అందరికీ తెలియ వచ్చేటట్లు శ్రీకృష్ణుడు వేణుగానము చేస్తున్నాడు.

**189.** ఈ తి.మొ.కి ఫలశ్రుతి ఏమిటి ?

**జ.** పరాంకుశనాయిక అనుగ్రహించిన ఈ తి.మొ. నిత్యము గోష్ఠిగా అనుసంధానము చేసెడి ప్రపన్నులు "పరమాత్మను పొందుటకు ఆళ్వార్లుకు కలిగిన అవాంతరము లేవియును కలుగక, ఈ భూమి మీదనే ఉజ్జీవించి పరమాత్మను పొందుతార"ని ఫలశ్రుతిని అనుగ్రహించారు.



# తి.మొ.(9-9-9), తి.మొ.(9-9-10), తి.మొ.(9-9-11)

## ప్రశ్నలు & జవాబులు

**190.** "మోరుళ్ళతనైయుమ్ శోరేయో" అంటూ ఎవరు అన్నారు ? ఎందుకు అన్నారు ?

**జ.** "మోరుళ్ళతనైయుమ్ శోరేయో" = "మజ్జిగ ఉన్నంతవరకు అన్నం పెట్టమందువా?" అని ఎంబార్లు అన్నారు. శ్రీకృష్ణుడు విసిరిన సరసోక్తులను తమ నోటితో చెప్పలేక పరాంకుశనాయికయే "అదు"  అని ఆపివేస్తే, సర్వ సంగపరిత్యాగులమైన మేమెట్లు చెప్పగలం? అనే భావం స్ఫురించే విధంగా "మోరుళ్ళతనైయుమ్ శోరేయో" అని స్వామి ఎంబార్లు తమ శిష్యులతో అన్నారు.

**తి.మొ.(9-9) మల్లికై విన్నై పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=LYM2nbffqbI&list=PLaXO6I4dXRbk2PugU_5pJSrUkRO05OLi4&index=6

**తి.మొ.(9-9) మల్లికై విన్నై పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbk2PugU_5pJSrUkRO05OLi4



*1. మాలై నణ్ణి । తొాజు* దెజు*మినో వినైకెడ ।
కాలై మాలై । కమల మలరిట్టు నీర్ ॥
వేలై మోదుం మదిళ్ శూజ్* । తిరుక్కణ్ణ పురత్తు ।
ఆలిన్ మేలాల్ అమరందాన్ । అడి ఇణై గళే ॥ (2) 3880

2. కళ్ళ విజుం* మలరిట్టు । నీర్ ఇరైంజు మిన్ ।
నళ్ళి శేరుం వయల్ శూజ్* । కిడంగిన్ పుడై ॥
వెళ్ళి ఏయంద మదిళ్ శూజ్* । తిరుక్కణ్ణ పురం ।
ఉళ్ళి నాళుం తొాజు* దెజు*మినో । తొండరే ॥

3. తొండర్ నుందం । తుయర్ పోగ నీరేగ మాయ్ ।
విండువాడా మలరిట్టు । నీరి రైంజుమిన్ ॥
వండు పాడుం పొాజి*ల్ శూజ్* । తిరు క్కణ్ణపురత్తు--
అండ వాణన్ । అమరర్ । పెరుమానైయే ॥

4. మానైనోక్కి । మడ ప్పిన్నై తన్ కేళ్వనై ।
తేనై వాడా మలరిట్టు । నీరి రైంజుమిన్ ॥
వానై ఉందు మదిళ్ శూజ్* । తిరు క్కణ్ణపురం ।
తాన్ నయంద పెరుమాన్ । శరణాగుమే ॥

*5. శరణ మాగుం । తన తాళ్ అడైందార్కెల్లాం ।
మరణ మానాల్ । వైకుందం కొడుక్కుం పిరాన్ ॥
అరణ మైంద మదిళ్ శూజ్** । తిరుక్కణ్ణ పుర --
తరణి యాళన్ । తన దన్బర్కు । అన్బాగుమే ॥ (2)

6. అన్బ నాగుం । తన తాళ్ అడైం దార్కెల్లాం ।
శెం పొన్ నాగత్తు । అవుణ నుడల్ కీండవన్ ॥
నన్ పొనేయింద మదిళ్ శూజ్* । తిరు క్కణ్ణపురత్తు --
అన్బన్ । నాళుం తన మెయ్యర్కు । మెయ్యనే ॥

7. మెయ్య నాగుం । విరుంబి తొాజు*వార్కెల్లాం ।
పొయ్య నాగుం । పురమే తొాజు*వార్కెల్లాం ॥
శెయ్యిల్ వాళై ఉగళుం । తిరుక్కణ్ణ పురత్తు --
ఐయ్యన్ । ఆగత్తణై పార్ గట్కు । అణియనే ॥

8. అణియనాగుం । తన తాళ్ అడైందార్కెల్లాం ।
పిణియుం శారా । ప్పిరవి కెడు త్తాళుం ॥
మణి పొన్ ఏయింద మదిల్ శూజ్* । తిరు క్కణ్ణ పురం --
పణిమిన్ । నాళుం పరమేట్టి తన్ పాదమే ॥

9. పాదం నాళుం । పణియ త్తణియుం పిణి ।
ఏదం శారా । ఎనక్కేలిని ఎన్ కురై ॥
వేద నావర్ విరుంబుం । తిరు క్కణ్ణపురత్తు --
ఆదియానై । అడైందార్కు । అల్ల లిల్లైయే ॥

10. ఇల్లై అల్లల్ । ఎనక్కేలిని ఎన్ కురై ।
అల్లి మాదర్ । అమరుం తిరుమార్బినన్ ॥
కల్లిలే యింద మదిల్ శూజ్* । తిరు క్కణ్ణపురం --
శొల్ల । నాళుం తుయర్ । పాడు శారావే ॥

*11. పాడు శారా । వినై పర్ర్త వేండు వీర్ ।
మాడనీడు । కురుగూర్ చడ గోపన్ ॥ శొల్
-- పాడలాన తమిజ్* । ఆయిరత్తు ళిప్పత్తుం ।
పాడి ఆడి । ప్పణిమి నవన్ తాళ్ గళే ॥ (2) 3890

# తి.మొ.(9-10) మాలైనణ్ణి పాశురాలు

# తి.మొ.(9-10) అవతారిక

## ప్రశ్నలు & జవాబులు

**191.** అర్జునుడికి ఉన్న మరొక పేరేమిటి ?


**జ.** అర్జునుడికి ఉన్న మరొక పేరు "జితేంద్రియల్ తలైవర్".

**192.** ఆదివ్యాధులు అంటే ఏమిటి ?

**జ.** ఆది అంటే మానసిక రుగ్మత. వ్యాధి అంటే శారీరిక రుగ్మత. కాబట్టి ఆదివ్యాధులు అంటే "మానసిక - శారీరిక రుగ్మతలు" అని అర్ధము.

**193.** ఆళ్వార్లు ఈ "మాలైనణ్ణి" పాశురాలలో ఏమని ఉపదేశిస్తున్నారు ?

**జ.** ఈ "మాలైనణ్ణి" పాశురములలో ఆళ్వార్లు సంసారి చేతనులను తిరుక్కణ్ణపురము నందు వేంచేసి యున్న "శౌరిరాజప్పెరుమాళ్" ను భక్తితో ఆరాధించమనియు, అది చెయ్యలేని యెడల ఆ స్వామికి ప్రపత్తి చెయ్యమనియు, అది కూడా చెయ్యలేని యెడల తమచే నుడువ బడిన "మాలైనణ్ణి" పది పాశురములను అనునిత్యము అనుసంధించమని ఉపదేశిస్తున్నారు.



# తి.మొ.(9-10) అవతారిక

## ప్రశ్నలు & జవాబులు

**194.** ఆళ్వార్లు శరణాగతి చేసినా ఎందుకు పరమాత్మ వారికి మోక్షం ఇవ్వడం ఆలస్యం చేస్తున్నాడు ?


**జ.** ఆళ్వార్లు శరణాగతి చేసినా పరమాత్మ వారికి మోక్షం ఇవ్వడములో ఆలస్యం చేస్తున్నాడు. దానికి ముఖ్యముగా మూడు కారణములు చెప్ప వచ్చును.
౦౧ : పరమాత్మకు ఆళ్వార్లు యెడల మక్కువ ఎక్కువ. ఆళ్వార్లు భరన్యాసము చేయుట వలన, వారికి మరల పంచభూతాత్మక శరీరమును ధరించ వలసిన అవసరము లేదు. వారికి అదే చరమ తిరుమేని.
౦౨ : ఆళ్వార్లకు మోక్షము ననుగ్రహిస్తే, సంసారి చేతనులకు ప్రపత్తి గొప్పతనమును చెప్పి వారిని ఉజ్జీవింప జేయు వారు మరి ఉండరు.
03 : భక్తామృతము వంటి ఉత్కృష్ట ప్రబంధము ప్రపన్న కులమునకు అందించ వలసిన బాధ్యత ఆళ్వార్లకున్నది.

**195.** శ్రీమన్నారాయణుని యొక్క ఆశ్రయణ సౌకర్య ఆపాదిక గుణాలు, ఆశ్రిత కార్య ఆపాదిక గుణాలు ఏవి ?

**జ.** శ్రీమన్నారాయణుని యొక్క ఆశ్రయణ సౌకర్య ఆపాదిక గుణములు
౦౧ : స్వామిత్వము ; ౦౨ : సౌశీల్యము ; 03 : సౌలభ్యము ; ౦౪ : వాత్సల్యము మరియు ఆశ్రిత కార్య ఆపాదిక గుణములు ౦౧ : జ్ఞానము ; ౦౨ : శక్తి.

**196.** నేటి వ్యాఖ్యానాన్ని అనుసరించి వరాహ చరమశ్లోకానికి మరొక పేరేమిటి ?

**జ.** నేటి వ్యాఖ్యానాన్ని అనుసరించి వరాహ చరమశ్లోకానికి పేరు "ఎమ్బెరుమాన్ యొక్క సర్వస్వమ్" అని కూడా పేరు.



# తి.మొ.(9-10) అవతారిక


## ప్రశ్నలు & జవాబులు

**197.** వరాహచరమశ్లోకం _____ యొక్క పూర్వోత్తర భాగాల యొక్క అర్థాన్ని తెలుపుతుంది.

**జ.** వరాహచరమశ్లోకము (శ్రీకృష్ణ) చరమశ్లోకము ( సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ । అహం త్వా సర్వ పాపేభ్యో మోక్ష యిష్యామి మాశుచః ॥ ) యొక్క పూర్వోత్తర భాగాల అర్థాన్ని తెలుపుతుంది.

**198.** "కళ్వన్ కొల్లిల్ పిరాట్టి" అంటే ఎవరు ?

**జ.** "కళ్వన్ కొల్లిల్ పిరాట్టి" అంటే "వంచకుడైన శ్రీకృష్ణ పరమాత్మచే అపహరింప బడిన నాయిక" అని అర్థము. "స్వామి పెరియాళ్వార్లు" మరియు "పరకాల నాయిక"గా ప్రసిద్ధి గాంచిన "తిరుమంగైయాళ్వార్ల" ను కూడా "కళ్వన్ కొల్లిల్ పిరాట్టి" అని అంటారు.



## తి.మొ.(9-10-1), తి.మొ.(9-10-2), తి.మొ.(9-10-3)

### ప్రశ్నలు & జవాబులు

**199.** స్వామికి ఎటువంటి పుష్పాలు సమర్పించాలి అని మాలైనణ్ణి పాశురాలలో తెలిపారు ఆళ్వార్లు ?

**జ.** స్వామికి వాడనివి, అప్పుడే వికసించినవి, తెల్లనైనవి, తేనెలూరే పరిమళభరితమైన పుష్పములు సమర్పించాలి. మాలైనణ్ణి పాశురములలో ఆళ్వార్లు కలువ పూలను స్వామికి సమర్పించమని తెలిపారు.

**200.** దుఃఖాలు ఎన్ని రకాలు ? అవి ఏవి ?

**జ.** దుఃఖాలు రెండు రకములు. అవి : ౦౧ : సాంసారిక విషయ వాసనలు నెరవేర్చుకొనలేక కలుగు దుఃఖము ; ౦౨ పరమాత్మకు దూర మగుట వలన కలుగు దుఃఖము.

**201.** లీలావిభూతిలోని వారే కాక, నిత్యసూరులు కూడా ఆశ్రయించ తగినవాడు శౌరిరాజ పెరుమాళ్ అని స్వామి ______ ఉపమాన సహితంగా చెప్పారు.

**జ.** లీలావిభూతిలోని వారే కాక, నిత్యసూరులు కూడా ఆశ్రయించ తగినవాడు "శౌరిరాజ పెరుమాళ్" అని స్వామి యామునాచార్యుల వారు ఉపమాన సహితంగా చెప్పారు.



## తి.మొ.(9-10-1), తి.మొ.(9-10-2), తి.మొ.(9-10-3)

### ప్రశ్నలు & జవాబులు

**202.** "నళ్ళి శేరుమ్ వయల్ " అంటే ఏమిటి ? అంతరార్థమేమిటి ?

**జ.** "నళ్ళి శేరుమ్ వయల్" అంటే "ఎండ్రకాయలు మెండుగా నిండి యున్న పొలములు" అని సామాన్యార్థము. ఆళ్వార్లు తిరుక్కణ్ణపురము అనే దివ్యదేశము.. జల సమృద్ధి కలిగి, సస్యశ్యామలముగ ఉన్నదని తెలియజేస్తున్నారు. ఇదే "నళ్ళి శేరుమ్ వయల్" అనుటలో అంతరార్థము.

**203.** తిరుక్కణ్ణపురం దివ్యదేశంలోని విశేషమైన ప్రసాదమేమిటి ?

**జ.** తిరుక్కణ్ణపురం దివ్యదేశంలోని విశేషమైన ప్రసాదము "మునియోదరపొంగలి".



## తి.మొ.(9-10-4), తి.మొ.(9-10-5)

### ప్రశ్నలు & జవాబులు

**204.** ఇనుమును బంగారంగా చేయవచ్చా ?

**జ.** "స్వర్ణవేది" అనే విద్య ద్వారా ఇనుమును బంగారంగా చేయవచ్చును.

**205.** కైశిక మహాత్మ్యం ఏమి చెప్తుంది ?

**జ.** పరమాత్మను ఆశ్రయించినవారు, వారిని (స్వామి భక్తులను) ఆశ్రయించినవారు కూడా... దోషములు తొలగి ఉజ్జీవింపబడతారని కైశిక మహాత్మ్యం చెప్తుంది. "నమ్పాడువాన్" వంటి ప్రపన్నుల విషయంలో జాతి-మత-కుల-లింగ ఇత్యాది బేధములు చూడకూడదని కూడా తెలియచేస్తుంది.

**206.** పరమాత్మ అనన్యప్రయోజనులకు ____ *గాను, ప్రయోజనాంతరపరులకు* ____ గాను ఉంటాడు.

**జ.** పరమాత్మ అనన్యప్రయోజనులకు సౌలభ్యుడుగాను, ప్రయోజనాంతరపరులకు దుర్లభుడుగాను ఉంటాడు.



## తి.మొ.(9-10-6), తి.మొ.(9-10-7)

**ప్రశ్నలు & జవాబులు**

**207.** _____ *దివ్యదేశంలో కార్తీక శుద్ధ ఏకాదశి నాడు _____ అనే భాగవతోత్తములు _____ స్వామికి కైశిక రాగంలో భగవద్వైభవాన్ని పాడారు.*

**జ.** "తిరుక్కురుంగుడి" దివ్యదేశంలో కార్తీక శుద్ధ ఏకాదశి నాడు "నమ్పాడువాన్" అనే భాగవతోత్తములు "వైష్ణవ నమ్బి" స్వామికి కైశిక రాగంలో భగవద్వైభవాన్ని పాడారు.

**208.** ప్రపన్నుల విషయంలో శ్రియఃపతి ______ వలె ఉంటాడు.

**జ.** ప్రపన్నుల విషయంలో శ్రియఃపతి చేతిమనిషి వలె ఉంటాడు.

**209.** "మాలైనణ్ణి" *పాశురాలలో ____ పురుషకారంతో పరమాత్మను ఆశ్రయించమని ____ పాశురంలో ఉపదేశించారు ఆళ్వార్లు.*

**జ.** "మాలైనణ్ణి" పాశురములలో "అమ్మ" పురుషకారంతో పరమాత్మను ఆశ్రయించమని "మానైనోక్కి" పాశురములో ఉపదేశించారు ఆళ్వార్లు.



## తి.మొ.(9-10-8), తి.మొ.(9-10-9), తి.మొ.(9-10-10), తి.మొ.(9-10-11)

### ప్రశ్నలు & జవాబులు

**209.** ఇక్కడ ఉంటే "అమ్మఒడి"లో ఉన్నట్లే! అంత సురక్షితమ్! ఎక్కడ?
**జ.** తిరుక్కణ్ణపురము నందుంటే "అమ్మఒడి" లో ఉన్నంత సురక్షితంగా ఉంటుంది.

**210.** ఈ పేరు చెప్తే చాలు, సమస్త దుఃఖాలు పోతాయి! ఏ పేరు?
**జ.** తిరుక్కణ్ణపురమనే పేరు చెప్తే చాలు, సమస్త దుఃఖములు పోతాయి.

**211.** మనం ఉన్నా లేకపోయినా ఇది మాత్రం ఉండిపోతుంది! ఏమిటది?
**జ.** మన మున్నా, లేకున్నా మంచి మాట (శ్రీసూక్తి) మాత్రము శాశ్వతముగా ఉండిపోతుంది.



# తి.మొ.(9-10-8), తి.మొ.(9-10-9), తి.మొ.(9-10-10), తి.మొ.(9-10-11)


## ప్రశ్నలు & జవాబులు

**212.** స్వామి _____ కు తిరుమంత్రోపదేశం _____ చేసారు.
**జ.** స్వామి "తిరుమంగైయాళ్వార్ల"కు తిరుమంత్రోపదేశము తిరుక్కణ్ణ పురాధీశుడైన "శౌరిరాజ పెరుమాళ్" చేసారు.

**213.** "వేదనావర్" అంటే ఏమిటి? ఈ పదంతోఎవరిని సూచించారు?
**జ.** "వేదనావర్" అంటే వేదములను నిరంతరము అధ్యనము చేయు వారని అర్ధము. ఈ పదముతో "తిరుమంగైయాళ్వార్ల"ను సూచించారు.

**214.** "మాలైనణ్ణి" తి.మొ. సేవిస్తే కలుగు ఫలమేమిటి?
**జ.** "మాలైనణ్ణి " తి.మొ. సేవిస్తే సంచిత పాపములు మరియు ఆగామి పాపములు నశించిపోతాయి. దుఃఖభూయిష్టమైన ఈ సంసార బంధము సమూలముగా, శాశ్వతముగా తొలగిపోతుంది.

**తి.మొ.(9-10) మాలైనణ్ణి పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=VAtDUjyRLoE&list=PLaXO6I4dXRbnWipMw_5BOTCUhbjQfdbe9&index=6
**తి.మొ.(9-10) మాలైనణ్ణి పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnWipMw_5BOTCUhbjQfdbe9



# తి.మొ. తొమ్మిదవ పత్తు సింహావలోకనం

## ప్రశ్నలు & జవాబులు

**1.** ఈ శతకంలో ఆళ్వార్లు పరాఙ్కుశ నాయికగా అనుగ్రహించిన తి.మొ.లు ఏవి?

**జ.** ఈ శతకములో ఆళ్వార్లు పరాఙ్కుశ నాయికగా అనుగ్రహించిన తి.మొ.లు మొత్తము మూడు. అవి: ౦౧: "ఇన్నుయిర్" (9వ శతకము - 5వ దశకము), ౦౨: "ఎఙ్గానల్" (9వ శతకము - 7వ దశకము), ౦3: "మల్లిగై" (9వ శతకము - 9వ దశకము).

**2.** దూతప్రేషణ ఏ తి.మొ.లో చేసారు? ఎవరికి?

**జ.** ఆళ్వార్లు 7వ తి.మొ. ఐన "ఎఙ్గానల్"లో అర్చామూర్తియైన తిరుమూழிక్కళమ్ లో వేంచేసి యున్న శ్రీసూక్తినాథన్ కి దూతప్రేషణ చేసారు.

**3.** ఈ పత్తులో ఏఏ దివ్యదేశాలకు ఆళ్వార్లు మఙ్గళాశాసనం చేసారు?

**జ.** ఈ పత్తులో "కొణ్డపెణ్డీర్" అనే 1వ దశకములో ముక్తిపద క్షేత్రముగా ప్రసిద్ధి గాంచిన 105వ దివ్య దేశమైన వడమదుర; "పణ్డైనాళాలే" అనే 2వ దశకములో 52వ దివ్య దేశముగా పేరు గాంచిన తిరుప్పుళింగుడి, 55వ దివ్య దేశముగా పేరు గాంచిన తిరువరగుణమఙ్గై (నత్తమ్), 54వ దివ్య దేశముగా పేరు గాంచిన శ్రీవైకుంఠము; "ఉరుకుమాల్" అనే 6వ దశకములో 61వ దివ్య దేశముగా పేరు గాంచిన తిరుక్కాట్కరై; "ఎఙ్గానల్" అనే 7వ దశకములో 62వ దివ్య దేశముగా పేరు గాంచిన తిరుమూழிక్కళమ్, "అఱుక్కుమ్వినై" అనే 8వ దశకములో 65వ దివ్యదేశముగా పేరు గాంచిన తిరునావాయ్, "మాలైనణ్ణి" అనే 10వ దశకములో 18వ దివ్య దేశముగా పేరు గాంచిన తిరుక్కణ్ణపురము అనే ఎనిమిది దివ్యదేశములకు ఆళ్వార్లు మఙ్గళాశాసనము చేసారు.

**4.** తిరునారాయణ అష్టాక్షరీ మహామంత్రాన్ని వివరించే తి.మొ.లు ఏవి?
**జ.** తిరునారాయణ అష్టాక్షరీ మహామంత్రాన్ని వివరించే తి.మొ.లు మూడు. ౦౧: కొణ్డపెణ్డీర్ (9వ శతకము - 1వ దశకము), ౦౨: పణ్డైనాళాలే (9వ శతకము - 2వ దశకము), ౦౩: ఓరాయిరమ్ (9వ శతకము- 3వ దశకము).

**5.** భగవద్భక్తికి చరమావధి _____ అయితే భాగవతభక్తికి చరమావధి _____.
**జ.** భగవద్భక్తికి చరమావధి "భాగవతభక్తి" అయితే భాగవతభక్తికి చరమావధి "భగవద్భక్తి" .

**6.** ఈ శతకములో ఆళ్వార్లు పరోపదేశము చేసిన తి.మొ.లు ఏవి?
**జ.** ఈ శతకములో ఆళ్వార్లు పరోపదేశము చేసిన తి.మొ.లు రెండు. అవి: ౦౧: కొణ్డపెణ్డీర్ (9వ శతకము - 1వ తి.మొ.), ౦౨: మాలైనణ్ణి (9వ శతకము - 10వ తి.మొ.)

**7.** ఏ తి.మొ.లో పరమాత్మ యొక్క భోగ్యపాకత్వరను ప్రస్తుతించారు?
**జ.** పణ్డైనాళాలే.. అనే 2వ తి.మొ. లో 4వ పాశురమైన "పుళిజ్గుడి క్కిడన్దు...." లో పరమాత్మ యొక్క భోగ్యపాకత్వరను ప్రస్తుతించారు.

**8.** దేవతాంతర నిరసన చేస్తూ పరోపదేశం చేసిన పాశురమేది?
**జ.** 1వ తి.మొ. ఐన కొణ్డపెణ్డీర్ లో "యాదుమిల్లై మిక్కదనిల్..." అనే 9వ పాశురములో దేవతాంతర నిరసన చేస్తూ ఆళ్వార్లు పరోపదేశం చేసారు.

**9.** "తొణ్డర్క్కముదుణ్ణ శొన్మాలైకళ్ శొన్నేన్" అంటే ఏమిటి? ఏ తి.మొ.లోది?
**జ.** "తొణ్డర్క్కముదుణ్ణ శొన్మాలైకళ్ శొన్నేన్" అంటే "భక్తులకు అమృతతుల్యమై నటువంటి భక్తామృతము (తిరువాయ్మొళ్ళి) నా చేత పాడించితివి" అని అర్ధము. 9వ శతకము - 4వ దశకమైన మైయార్ తి.మొ.లోది.

భాగవతుల సంతోషం కోసం మాకు తోచిన ఈ కైంకర్యాన్ని మీకు సమర్పిస్తున్నాము. ఏమైన తప్పులు ఉంటే మావిగా భావించి, ఒప్పులు ఉంటే పద్మజ అమ్మగారివిగా భావించి, మీ యొక్క సహకారాన్ని మాకు అందించి, మమ్మల్ని ఆశీర్వదించండి.

*- Bhavana Lakshmi Chunduru & Vamsidhar Chunduru*